Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 13 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, గురువారం 09-01-2025 పేజీలు : 12 వెల : 2/-

- విశాఖలో కూటమి సభ
- ఏపీ ఇక అభివృద్ధిలో దూసుకుపోతుందన్న ప్రధాని మోదీ
- ఏపీ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని వెల్లడి
- ఏపీకి, చంద్రబాబుకు కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టీకరణ

# ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది: విశాఖ సభలో ప్రధాని మోదీ



విశాఖపట్నం : విశాఖ సభలో ప్రధాని నరేంద్ర మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. ఇక్కడి సింహాచల వరాహ నరసింహస్వామికి ప్రణామాలు ఆచరిస్తున్నానని తెలిపారు. ఏపీ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు వెల్లడించారు. తాను మూడోసారి ప్రధానిగా ఎన్నికవడంలో ఏపీ ప్రజలు చూపించి ప్రేమాభిమానాలు మరువలేనని అన్నారు. చంద్రబాబు ప్రసంగంలోని ప్రతి మాట వెనుక ఉన్న భావం అర్థమైందని... ఏపీకి సంబంధించి ప్రజలు, ముఖ్యమంత్రి ఏ విధంగా అయితే విశ్వాసం చూపిస్తున్నారో, ఆ విశ్వాసానికి ఎక్కడా భంగం కలగకుండా మీ లక్ష్యాలన్నింటినీ సాకారం చేసేందుకు కృషి చేస్తానని మోదీ స్పష్టం చేశారు. "ఇవాళ ఆంధ్ర ప్రజల స్వాగతం, ఆశీర్వాదాలు చూశాను. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తాను. ఏపీ అభివృద్ధితో దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. 2047 నాటికి ఏపీ 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యానికి తోడ్పాటు అందిస్తాం. చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని చేరుకోవడానికి కేంద్ర ప్రభుత్వం భుజం భుజం కలిపి నడుస్తుంది. అందుకే లక్షల కోట్ల విలువైన పథకాలతో ఏపీపై కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారించింది.

నేడు రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేర్చుతాయి. ఏపీ ప్రజల సృజనాత్మకత వల్ల రాష్ట్రం ఐటీ, టెక్నాలజీకి ఒక పెద్ద కేంద్రంగా మారింది. ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది. సరికొత్త టెక్నాలజీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్రబిందువుగా మారాలి.

అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు ఏపీ సారథ్యం వహించాలి. ఏపీలో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ హైడ్రోజన్ కూడా అలాంటి అభివృద్ధి చెందే ప్రాజెక్టే. దేశంలో 2023లో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ప్రారంభించాం. 2030 నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ను మనదేశంలో ఉత్పత్తి చేయాలి అనేది మా లక్ష్యం. అందుకోసం ప్రారంభ దశలోనే రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్ లను తీసుకువస్తున్నాం. అందులో ఒకటి మన విశాఖ ప్రాంతంలో వస్తోంది. భవిష్యత్తులో విశాఖ నగరం ప్రపంచంలోనే అత్యధికంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసే నగరంగా నిలుస్తుంది. ఈ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా అనేక ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ఏపీలో మాన్యుఫ్యాక్చరింగ్ వ్యవస్థ కూడా అభివృద్ధి జరుగుతుంది. ఇక, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేసే అదృష్టం నాకు దక్కింది. ఏపీలో పట్టణీకరణ కొత్త పుంతలు తొక్కనుంది. కృష్ణపట్నంలో క్రిస్ సిటీ ప్రాజెక్టు వల్ల లక్ష మందికి ఉద్యోగ ఉపాధి కలుగుతుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు పునాదిరాయి వేశాం. ఏపీ అభివృద్ధిలో ఈ రైల్వే జోన్ కూడా కీలకం కానుంది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ఆంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వే స్టేషన్లను ఆధునీకకరిస్తున్నాం. విశాఖ తీరం వందల ఏళ్లుగా ఎగుమతులు, దిగుమతుల్లో ప్రధాన పాత్ర పోషిస్తోంది. సాగర సంబంధింత అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవడం ద్వారా అభివృద్ధికి బాటలు వేసుకోవచ్చు. వికసిత్ ఆంధ్రకు కేంద్రం సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని ప్రధాని మోదీ విశాఖ సభ ద్వారా భరోసా ఇచ్చారు.

**రాసి పెట్టుకోండి... ఢిల్లీ ఎన్నికల్లో గెలిచేది ఎన్డీయే: చంద్రబాబు**

ఇవాళ విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న రోడ్ షో అదిరిపోయిందని, బ్రహ్మాండంగా జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ రోజు మన రాష్ట్రానికి చరిత్రలో మిగిలిపోయే రోజు అని అభివర్ణించారు. ప్రధాని చేతుల మీదుగా రూ.2,08,548 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఇవాళ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశాం అని వెల్లడించారు. ఇలాంటి శుభదినం నా జీవితంలో,

మిగతా 2లో

## కాంగ్రెస్ మరో స్కీమ్..రూ. 25 లక్షల ఆరోగ్యబీమా



న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ను ఈసీ ప్రకటించడంతో ప్రధాన పార్టీలన్నీ హామీలతో దూసుకు వెళ్తున్నాయి. ప్రధానంగా మహిళలకు ఆర్థిక సహాయం, వృద్ధులకు ఉచిత ఆరోగ్యం స్కీమ్లతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ జీవన్ రక్షా యోజన స్కీమ్ను బుధవారం నాడు ప్రారంభించింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపిస్తే ఈ పథకం కింద రూ. 25 లక్షల ఆరోగ్యబీమా సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేసింది. కాంగ్రెస్పార్టీ ఢిల్లీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ఇది. జనవరి 6న ప్యారీదీదీ యోజనను ఆ పార్టీ ప్రారంభించింది. ఈ

మిగతా 2లో

## సింగరేణికి స్పెషల్ క్యాంపెన్ పురస్కారం

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా బలరామ్ స్వీకరణ



హైదరాబాద్: పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను పరిశుభ్రం చేసినందుకు సింగరేణి కాలరీస్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్పెషల్ క్యాంపెన్ 4లో ఎక్కువ ప్రాంతాలను పరిశుభ్ర పరిచిన (మ్యాగ్జిమమ్ నెంబర్ ఆఫ్ సైట్స్ క్లీన్డ్ ) విభాగంలో అవార్డు వరించింది. ఢిల్లీలో బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చింతన్ శివిర్ లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ఈ అవార్డును స్వీకరించారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ

మిగతా 2లో



## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స

**- నితిన్ గడ్కరీ**

రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు ప్రత్యేక పథకాన్ని అమలు చేయనున్నట్టు కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులో గరిష్ఠంగా రూ.1.50 లక్షలు ఈ పథకం ద్వారా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అయితే ఇది మొదటి ఏడు రోజుల చికిత్సకు అయ్యే బిల్లుకు మాత్రమే వర్తిస్తుందని చెప్పారు. ప్రమాద సంఘటన జరిగిన 24 గంటల్లోగా పోలీసులకు సమాచారం అందిస్తేనే ఈ పథకం ద్వారా చికిత్స పొందవచ్చని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్టు కింద పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్టు చెప్పారు. 2025 మార్చి నాటికి దేశ వ్యాప్తంగా ప్రారంభించనున్నట్టు తెలిపారు. అదే విధంగా హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షల వంతున ఎక్స్గ్రేషియో అందిస్తామని పేర్కొన్నారు. పలు రాష్ట్రాల రవాణాశాఖ మంత్రులతో గడ్కరీ సమావేశ మయ్యారు.


## రూ.2600 కోట్లతో గ్రామీణ రహదారులు నిర్మాణం : మంత్రి సీతక్క



హైదరాబాద్: రాష్ట్రంలో రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారుల నిర్మాణం చేపడుతున్నామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఆవాసం నుంచి గ్రామపంచాయతీ, అక్కడ నుంచి మండలానికి, జిల్లా కేంద్రానికి రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. సరైన రహదారి సౌకర్యాలు లేక పోవడమే పల్లెల వెనకబాటుకి కారణమని ప్రభుత్వం పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణాన్ని చేపడుతోందని అన్నారు. ఎర్రమంజిలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో రూరల్ ఇంజనీర్లతో మంత్రి సీతక్క బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ కనక రత్నం, చీఫ్ ఇంజనీర్లు, సీఈలు, ఈఈలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రోడ్ల నిర్వహణ కోసం రూ.1600 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఇందుకు అనుగుణంగా రూరల్ ఇంజనీర్లు కార్యాచరణ సిద్ధం చేయాలని, కొత్త రహదారుల నిర్మాణ అంచనాలు పక్కాగా ఉండాలని

మిగతా 2లో

## తక్కువ తెలివి ఉంటే మహిళకు తల్లయ్యే హక్కు లేదా : బాంబే హైకోర్టు



2లో

## నిందితుడు మా మద్దతుదారుడే : సీఎం స్టాలిన్



2లో



## విద్యార్థినులకు గొడ్డు కారంతో భోజనం:కేటీఆర్

హైదరాబాద్: గొడ్డుకారం అన్నం పెట్టడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ స్కూల్ పిల్లలకు పౌష్టికాహారం కింద ఉప్పు, కారం, బియ్యం.. ఈ అమానవీయ పరిస్థితిపై స్పందించగల జాతీయ లేదా ప్రాంతీయ మీడియాకు ఈ శీర్షికను సూచిస్తున్నామని తెలిపారు. హాస్టల్ విద్యార్థినులకు గొడ్డు కారంతో భోజనం పెట్టడంపై కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీపైనా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ప్రియాంక గాంధీ 2019లో ఆమె చేసిన ప్రకటనను గుర్తు చేసుకుని తెలంగాణ విద్యార్థులకు లబ్ధి చేకూర్చాలని సూచించారు. లేదా యుపిలో జరిగినప్పుడే దీన్ని జాతీయ సమస్యగా పరిగణిస్తారా..? వేరే రాష్ట్రంలో జరిగిన అలాగే చూస్తారా..? అని నిలదీశారు. ఇది తెలంగాణ కాబట్టి ఉప్పు మాత్రమే కాకుండా.. ఉప్పుతో పాటు కారం కూడా ఉండటంతో వార్తకు తీవ్రత తగ్గిందా..? లేదా సమస్య తీవ్రత తగ్గిందని భావిస్తున్నారా..? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఒక ప్లేట్ భోజనం ఖర్చు రూ.32,000 మాత్రమే..చదువుకునే పేద విద్యార్థులకు గొడ్డు కారం వారెవ్వా ప్రజాపాలన..శభాష్ ఇందిరమ్మ రాజ్యం అంటూ మరో ట్వీట్ చేశారు.

# ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది : విశాఖ సభలో ప్రధాని మోదీ

ఆంధ్రరాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా జరిగిందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో అండగా ఉన్న ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. "చిరకాల వాంఛ అయిన విశాఖ రైల్వే జోన్ కు గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధానమంత్రి ఆశీస్సులతో విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అయ్యాయి. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్ కోసం రూ.1877 కోట్ల పెట్టుబడి పెడుతున్నాం. కృష్ణపట్నం వద్ద క్రిష్ సిటీ కోసం రూ.2,300 కోట్ల పెట్టుబడులు పెడుతున్నాం. రూ.6,177 కోట్లతో ఏడు రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాం. మూడు రైల్వే ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నాం. ఏడు జాతీయ రహదారులకు ప్రారంభోత్సవం చేస్తున్నాం. మా ప్రభుత్వం వచ్చి ఏడు నెలలే అయింది. ఎన్నికలయ్యాక మోదీ మొదటిసారిగా రాష్ట్రానికి వచ్చారు. రావడంతోనే రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారంటే... ఆంధ్ర రాష్ట్రమంతా వినిపించేలా గట్టిగా చప్పట్లు కొట్టి ఆయనను అభినందించాలి.

అనునిత్యం అండగా నిలుస్తూ, అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్న వ్యక్తి నరేంద్ర మోదీ. మోదీ అభిమానం ఉత్తరాదికే పరిమితం అని కొందరు మాట్లాడుతున్నారు... కానీ దేశం, ప్రపంచం మొత్తం మెచ్చే నాయకుడు ప్రధాని మోదీ. మొన్నటి ఎన్నికల్లో మోదీ, మిత్రుడు పవన్ కల్యాణ్, నేను కలిశాం. నేను నాలుగున్నర దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నాను. కానీ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ కూడా ఇంత భారీ స్థాయిలో గెలవలేదు. 93 శాతం స్ట్రయిక్ రేట్, 57 శాతం ఓట్లేశారు, 175కి 164 సీట్లు గెలిచాం. 25కి 21 పార్లమెంటు సీట్లు గెలిచాం. భవిష్యత్తులో ఎప్పుడూ కూడా ఏపీలో ఈ కాంబినేషన్ ఉంటుంది... దేశ రాజకీయాల్లో మోదీనే ప్రధానిగా ఉంటారు.

ఇటీవల హర్యానాలో, మహారాష్ట్రలో ఎన్నికలు జరిగాయి... ఈ రెండు చోట్ల ఎన్డీయే కూటమి తిరుగులేని విజయం సాధించింది. రేపు ఢిల్లీ ఎన్నికలు వస్తున్నాయి.... రాసిపెట్టుకోండి.... ఢిల్లీలో గెలవబోయేది ఎన్డీయే. దానికి కారణం నరేంద్ర మోదీ. దేశం కోసం పనిచేస్తే ప్రజలందరూ వెంట నిలుస్తారు. ఇందుకు ఇవాల్టి సభలో మోదీ మోదీ నినాదాలే అందుకు నిదర్శనం. సంస్కరణలు, సుపరిపాలనతో దేశాన్ని మోదీ ముందుకు తీసుకువెళుతున్నారు. పీఎం కిసాన్ కింద రైతులకు ఏడాది రూ.6 వేలు ఇస్తున్నారు. కొవిడ్ సమయంలో ప్రారంభించిన రూ.5 కేజీల బియ్యం పథకాన్ని ఇవాళ కూడా కొనసాగిస్తున్నారు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చడానికి మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, గతి శక్తి వంటి విప్లవాత్మక కార్యక్రమాలతో దేశాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. ఇళ్లు లేని కోట్లాది పేదలకు ఇళ్లు కట్టించారు.

నవరి 1న ప్రత్యేకంగా క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి నేను రైతులతోనే ఉంటాను అని చెప్పిన వ్యక్తి నరేంద్ర మోదీ. నాలుగు కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా పీఎం ఫసల్ బీమా పథకం అమలు చేస్తున్నారు. రూ.3,850 కోట్లతో ఎరువుల సబ్సిడీ కొనసాగించాలని క్యాబినెట్ లో నిర్ణయించారు.

పేదల కోసం పీఎం సూర్యఘర్, కుసుమ్ వంటి పథకాలు తీసుకువచ్చారు. ఎవరి ఇంటిపై వారే సౌర శక్తిని ఉపయోగించుకుని కరెంటు తయారుచేసుకునే పథకాలు ఇవి. భవిష్యత్తులో కరెంటు చార్జీల భారం లేకుండా పేదలకు అండగా నిలిచే పథకాలు తీసుకువచ్చారు. ఇవన్నీ ఏడు నెలల్లో చేయగలిగారు. వారి విధానం... సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్... ఇదే నినాదంతో ముందుకు వెళుతున్నారు.

2014లో భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో ఉంటే, ఇప్పుడు ఐదో స్థానంలో ఉంది. 2029కి మూడో స్థానంలోకి వచ్చే భారతదేశం... 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థికవ్యవస్థగా ఎదుగుతుంది. ఇది వేరేవాళ్లకు సాధ్యం కాదు... ఒక్క నరేంద్ర మోదీకే సాధ్యం. మన రాష్ట్రానికి వస్తే... విభజన జరిగినప్పుడు న్యాయం జరగలేదని చెప్పి, న్యాయం చేయాలని చర్యలు తీసుకున్న వ్యక్తి మోదీ. పోలవరం పూర్తి కావాలంటే తెలంగాణలోని ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్ కు ఇవ్వాలని చెప్పి, ఆ ఏడు మండలాలు ఇచ్చిన తర్వాతే పార్లమెంటు సమావేశాలు పెట్టిన వ్యక్తి మోదీ.

2014-19లో ఐఐటీ, ఐఐఎం, నిట్, ఎయిమ్స్, ట్రైబల్ వర్సిటీ, సెంట్రల్ వర్సిటీ... ఇవన్నీ నరేంద్ర మోదీ నాయకత్వంలోనే వచ్చాయి. ఏపీలో అనేక పథకాలు తీసుకువచ్చాం. త్వరలోనే మెగా డీఎస్సీ ఇంటర్వ్యూలకు పిలుస్తాం. ఇవన్నీ కాకుండా సూపర్ సిక్స్ హామీలన్నీ పూర్తి చేసే బాధ్యత ఎన్డీయే సర్కారు తీసుకుంటుంది. సమస్యలు ఉన్నాయి, కష్టాలు ఉన్నాయి... అన్నింటినీ అధిగమిస్తాం. అభివృద్ధిని,రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. అటు కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ మన బ్రాండ్ ఇమేజి పెంచుకుంటున్నాం. దేశానికి ముంబయి ఎలా ఆర్థిక రాజధానిగా ఉందో, విశాఖ మన రాష్ట్రానికి ఆర్థిక రాజధాని. ఇవాళ అరకు కాఫీ వరల్డ్ ఫేమస్ అయిందంటే మన ప్రధాని చూపించిన చొరవే కారణం. మోదీ సర్... మీరే నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తి. నాడు అమరావతికి మీరు శంకుస్థాపన చేశారు. ఆనాడు ఎక్కడ అమరావతి ఆగిపోయిందో అక్కడ్నుంచే ముందుకు తీసుకెళుతున్నాం. కలను నిజం చేస్తాం" అని చంద్రబాబు వివరించారు.

విశాఖ సభలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. ప్రధాని మోదీ ప్రపంచం మెచ్చిన నాయకుడు అని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలన మోదీ నినాదాలు అని వెల్లడించారు. ఒకేరోజున రూ.2,08,548 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఒక రికార్డ్ అని చంద్రబాబు పేర్కొన్నారు. తామిద్దరి ఆలోచనా తీరు ఒకటేనని వ్యాఖ్యానించారు.

"మోదీజీ...మీరు అభివృద్ధికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. మేము మిమ్మల్ని ఎప్పుడూ స్ఫూర్తిగా తీసుకుంటాం. అమరావతి రాజధానికి మీరే శంకుస్థాపన చేశారు. మీ ఆశీస్సులతోనే రాజధానిని పూర్తి చేసుకుంటాం. దాన్ని మీరే ప్రారంభిస్తారు. మీరు ఒకసారి అమరావతి రావాలని కోరుతున్నాం. నదుల అనుసంధానికి కూడా మీరు ప్రాధాన్యం ఇస్తారు. పోలవరం ప్రాజెక్టును మీ నాయకత్వంలో పూర్తి చేస్తాం. మీ ఆశీస్సులతో నదుల అనుసంధానం ప్రారంభిస్తున్నాం... మీ ఆశీస్సులతోనే పూర్తి చేస్తాం. అత్యంత వెనకబడిన ప్రాంతమైన రామాయపట్నంలో బీపీసీఎల్ ప్రాజెక్టు వచ్చింది. రాష్ట్ర ప్రజల మీకు ధన్యవాదాలు చెబుతున్నారు. గూగుల్ కూడా ఏఐలో పెట్టుబడులు పెట్టేందుకు విశాఖపట్నం వస్తోంది. గూగుల్ ప్రతినిధులు నాతో సమావేశమైనప్పుడు భవిష్యత్తులో పన్నులు పెంచే అవకాశం ఉందా? అని ప్రస్తావించారు. ఇటీవల ప్రధానితో సమావేశమైనప్పుడు ఈ అంశం ప్రస్తావించాను. ప్రభుత్వం తెచ్చిన పాలసీల్లో మార్పులు ఉండవు... మీరు ధైర్యంగా ముందుకెళ్లండని చెప్పారు.

ఇంతకంటే విశాఖ ప్రజలకు ఏం కావాలి? మోదీజీ... మీ స్కూల్, నా స్కూల్ ఒక్కటే. రేపు చేయాల్సిన పని, నిన్ననే చేసి ఉంటే బాగుండేదని ఆలోచించే ప్రధాని ఉండటం మన రాష్ట్ర ప్రజల అదృష్టం. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి ఎన్డీయే విధానం. కొప్పర్తి, ఓర్వకల్లుకు ఇండస్ట్రియల్ పార్కులు వచ్చాయి. ఎన్నికల ముందు చెప్పిన విధంగానే యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. వికసిత్ భారత్ నరేంద్ర మోదీ కల. స్వర్ణాంధ్ర ప్రదేశ్ మన కల. ప్రధాని దేశాన్ని ప్రపంచంలో నిలబెడితే...2047 నాటికి ఏపీ దేశంలో అగ్రస్థానంలో ఉండాలి. 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. మళ్లీ ఇప్పుడు సరైన సమయంలో మోదీ దేశానికి ప్రధాని అయ్యారు" అని సీఎం అన్నారు.

**ఇక విజయాలే తప్ప అపజయాలు ఉండవు**

మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు నిరంతరం కొనసాగించాలి. మధ్యలో వచ్చే విధ్వంస పాలకులతో లక్ష్యాన్ని చేరుకోలేం. నిరంతర పాలన ఇస్తే ఏ విధంగా అభివృద్ధి జరుగుతుందో చేసి నిరూపించిన వ్యక్తి మోదీ. ఎన్డీయే బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది. ఇక్కడ కూటమి ధృడంగా ఉంటే ఏపీ బలంగా ఉంటుంది.

డబుల్ ఇంజన్ సర్కార్... డబుల్ డిజిట్ గ్రోత్. రెండు ప్రభుత్వాలు ఒక్కటిగా ఉంటే రెండంకెల వృద్ధి సాధ్యమై పేదరికం పోతుంది. కూటమి తరపున హామీ ఇస్తున్నా... పేదరికం లేని, ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తాం. ఇది మొదటి అడుగు... ఇక జయాలే తప్ప అపజయం ఉండదు" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**మోడీ సహకారం , చంద్రబాబు విజన్ తో ఏపి లో నవశకం: పవన్ కళ్యాణ్**

ఒక సదుద్దేశం, ఒక సదాశయం లేకుండా ఒకరు కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నడిచినా అది ఒక నిరర్థకమైన నడకగా చరిత్రలో నిలిచిపోతుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.. కానీ ఇంకొకరు ఒక సత్సంకల్పంతో, సదాశయంతో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలందరితో మమేకమై వారందరినీ ఏకతాటిపై నడిపిస్తే అది ఆత్మనిర్భర్ భారత్ అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇవాళ విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన ప్రజావేదిక సభలో పవన్ ప్రసంగిస్తూ,కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలకు వారి పరిసరాల శుభ్రత భాధ్యతను తెలియజేస్తే అది స్వచ్ఛ భారత్ అవుతుంది. అదే కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ప్రజల్లో ధైర్యసాహసాలు నింపితే అది ఒక బలిష్టమైన, పటిష్టమైన భారత్ అవుతుంది. అది ఒక రోజున అఖండ భారత్ అయి తీరుతుంది. భారత్ ను ప్రపంచ దేశాల్లో మూడో బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా నడిపిస్తున్న మన ప్రియతమ ప్రధానికి నా తరపున, ఐదు కోట్ల మంది ఆంధ్రుల తరపున హృదయపూర్వక నమస్కారాలు అంటూ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ఇవాళ ప్రధాని మోదీ 7 లక్షల మందికి ఉపాధి కల్పించే రూ.2.10 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు.

అవినీతితో కూరుకుపోయి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక విలవిల్లాడుతున్న తరుణంలో మీరు మా కోసం నిలబడ్డారు. లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులతో మాకు అండగా నిలుస్తున్నందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు.24 గంటలు తాగునీరు, మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్లు వేయగలుగుతున్నామంటే అందుకు కారణం మోదీవెన్నుతట్టి మద్దతుగా నిలుస్తున్నారు. గత ఐదేళ్ల అవినీతి, అరాచక పాలనతో ఏపీ అంధకారంలో మునిగిపోయినప్పుడు, ఆంధ్రాకు ఇక ఎలాంటి అవకాశమే లేదు అనుకున్న సమయంలో ఇటువంటి స్థితి నుంచి అభివృద్ధి అంటే ఆంధ్రానే అనుకునేలా చంద్రబాబు నాయకత్వంతో ప్రధాని మోదీ నిర్దేశకత్వంలో వారి సూచనలు, సలహాలతో మా మంత్రి వర్గం, కార్యకర్తలు అభివృద్ధిలో భాగమవుతాం. ప్రజలు మాపై నమ్మకం పెట్టారు.. ఆ నమ్మకం ఫలితమే ఇవాళ రూ.2 లక్షల కోట్లకు పైగా పనులు రాష్ట్రానికి వచ్చాయి. ఈ దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించేలా ప్రధాని మోదీకి ఆ లక్ష్మీనరసింహస్వామి దీర్ఘాయుష్షను ఇవ్వాలని కోరుకుంటున్నాను" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# రూ.2600 కోట్లతో గ్రామీణ రహదారులు నిర్మాణం : మంత్రి సీతక్క

సూచించారు. ఇష్టా రీతినా అంచనాలను సవరించొద్దని తెలిపారు. 30 మెట్రిక్ టన్నుల వాహనాలు నడిచేలా రోడ్ల సామర్థ్యాన్ని మెరుగుపరచాలని అన్నారు. ఇంజనీర్లే ఈ దేశ నిర్మాతలని అన్న మంత్రి మోక్షగుండం విశ్వేశ్వరయ్య, కాకతీయుల కాలం నాడు కట్టిన కట్టడాలు ఇంకా పటిష్టంగా ఉన్నాయని గుర్తు చేశారు. అదే రీతిన గ్రామీణ ప్రాంతాల్లోని ఇంజనీర్లు కట్టే నిర్మాణాలు 10 తరాలు ఉండేవిధంగా చూడాలని పేర్కొన్నారు. మహానగరాల్లో రోడ్లు మెరిసినట్టుగానే పల్లెల్లో రహదారులు మెరవాలని, ఆ బాధ్యత గ్రామీణ విభాగానికి చెందిన ఇంజినీరింగ్ అధికారులదేనని అన్నారు. పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా రహదారుల నిర్మాణం జరగాలని అన్నారు. నాణ్యతపై రాజీ పడొద్దని, జిల్లా స్థాయిలో రూరల్ ఇంజనీర్లు ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించాలని అన్నారు. పనుల పురోగతి నివేదికలను ప్రతి 15 రోజులకు నివేదించాలని అన్నారు.

**పదేళ్లయినా గుండివాగు బ్రిడ్జి పూర్తి కాలేదు**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గుండివాగు బ్రిడ్జి 10 ఏండ్లుగా పూర్తికాలేదని, దీనివల్ల 40 మంది ప్రజలు వాగు దాటలేక మృత్యువాత పడ్డారని మంత్రి అన్నారు. గతంలో తన నియోజకవర్గంలో సరైన గ్రామీణ రోడ్లు లేక ఎంతో మంది ఆత్మీయులను రోడ్డు ప్రమాదంలో కోల్పోయానని చెప్పారు. పట్టణాల్లో ఫ్లైఓవర్లు, స్కై ఓవర్లు ఉన్నాయి, కానీ చాలా గ్రామాల్లో కనీస రోడ్డు సదుపాయం లేకపోవడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల పల్లెలకు రహదారి సౌకర్యం కలిగిస్తేనే అసలైన అభివృద్ధి అని పేర్కొన్నారు. ఎస్టి వర్గానికి చెందిన తనకు పంచాయతీరాజ్ శాఖ అప్పగించారని అన్నారు. రూరల్ ఇంజనీర్లు సహకారం ఉంటే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని అన్నారు.

రోడ్డు సదుపాయం లేని ఆవాసాలు, గ్రామాలు ఉండొద్దని, ఆ లక్ష్యంతో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ భాగం పని చేయాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

# తక్కువ తెలివి ఉంటే మహిళకు తల్లయ్యే హక్కు లేదా : బాంబే హైకోర్టు

**ముంబై :** తన కుమార్తెకు తెలివి తక్కువగా ఉన్నదని , కాబట్టి ఆమెకు గర్భస్రావం చేయించేందుకు అనుమతి ఇవ్వాలని ఓ తండ్రి వేసిన పిటిషన్‌పై బాంబే హైకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా తెలివి తక్కువగా ఉన్నంత మాత్రాన మహిళలకు తల్లయ్యే హక్కు లేదా ? అని ప్రశ్నించింది. తెలివి తక్కువగా ఉన్న మహిళలు పిల్లలను కనకూడదని చెప్పడం చట్ట విరుద్ధమని వ్యాఖ్యానించింది. 27 ఏళ్ల గర్భిణి తండ్రి తన కుమార్తె అబార్షన్ చేయించేందుకు అనుమతి ఇవ్వాలని బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తన బిడ్డ తెలివితక్కువదని, పైగా పెళ్లి కాలేదని అందుకు కారణాలుగా చూపించాడు. ఈ పిటిషన్‌పై బాంబే హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. గర్భిణి మానసిక ఆరోగ్య పరిస్థితిపై ముంబై లోని జేజే ఆస్పత్రిలో పరీక్షలు చేయించాలని, జనవరి 8 నాటికి నివేదిక కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది.నివేదికలో గర్భిణి మానసిక స్థితి సరిగ్గానే ఉన్నదని , కాకపోతే ఆమె ఇంటెలిజెన్స్ స్థాయి 75శాతంతో సగటు ఇంటెలిజెన్స్ కంటే తక్కువగా ఉందని తెలిపింది. ప్రస్తుతం మహిళ గర్భంలో పిండం వయసు 21 వారాలని , గర్భస్రావం చేయడానికి వీలుపడుతుందని పేర్కొంది. మెడికల్ బోర్డు నివేదికను పరిశీలించిన హైకోర్టు ధర్మాసనం ఐక్యు తక్కువగా ఉందనే కారణంతో ఆమెకు తల్లయ్యే హక్కు లేదనడం చట్ట విరుద్ధమని వ్యాఖ్యానించింది.

తను గర్భం దాల్చడానికి కారణం ఎవరో కూడా ఆమె చెబుతున్నందున ఆమె తల్లిదండ్రులు అతడితో మాట్లాడి పెళ్లికి ఒప్పించాలని సూచించింది. గర్భిణి, ఆమె గర్భానికి కారణమైన వ్యక్తి ఇద్దరూ మేజర్లే కావడం , పైగా తాను ఇష్టపూర్వకంగానే అతడితో రిలేషన్‌లో ఉన్నానని గర్భిణి చెబుతున్నందున దాన్ని నేరంగా పరిగణించలేమని కోర్టు స్పష్టం చేసింది. నిందితుడు గర్భిణిని వివాహం చేసుకోడానికి ఒప్పుకోకుంటే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవచ్చని పేర్కొంది. ఈ కేసు విచారణను జనవరి 13కు వాయిదా వేసింది.

# మద్యం ప్రియులకు షాక్.. కింగ్ ఫిషర్ బీర్లు బంద్..



**హైదరాబాద్, జనవరి 09:** తెలంగాణలో మద్యం ప్రియులకు షాకింగ్ న్యూస్ ఇది. ఇక నుంచి తెలంగాణలో కింగ్ ఫిషర్, హీనెకెన్ బీర్ల అమ్మకాలు బంద్ కానున్నాయి. ఇందుకు కారణం.. ఆ బీర్ల తయారీ కంపెనీ తీసుకున్న నిర్ణయమే. అవును.. తెలంగాణకు తమ బీర్లను సప్లయ్ చేయబోమంటూ యునైటెడ్ బ్రేవరేస్ లిమిటెడ్ తేల్చి చెప్పింది. ఈ మేరకు నిన్న (బుధవారం) నాడు అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. బీర్ల ధరలను సవరించకపోవడంతో పాటు.. పాత బకాయిలను తెలంగాణ ప్రభుత్వం చెల్లించకపోవడం తోనే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. కంపెనీ తీసుకున్న ఈ నిర్ణయంతో.. తెలంగాణలో కింగ్ ఫిషర్, హీనెకెన్ బీర్ల సరఫరా నిలిచిపోనుంది.

**కంపెనీ ప్రకటనలో ఏముందంటే..**

సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 30కి ప్రకారం.. తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ కి తమ బీర్ సరఫరాను తక్షణమే నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ బ్రేవరేస్ లిమిటెడ్ తన లేఖలో పేర్కొంది. టీజీబీసీఎల్ బీర్ల ప్రాథమిక ధరను 2019 నుంచి ఇప్పటి వరకు సవరించలేదని.. దీని కారణంగా రాష్ట్రంలో భారీగా నష్టాలు వస్తున్నాయని పేర్కొంది. అలాగే.. బీర్ల సరఫరాకు సంబంధించి తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ చాలా బకాయి పడిందని.. ఆ బిల్లులు చెల్లించకపోవడంతో కంపెనీ తీవ్రంగా నష్టపోతుందన్నారు. ఈ కారణంగా టీజీబీసీఎల్‌కి బీర్లను సరఫరా చేయడం సాధ్యం కాదని, ఇక నుంచి బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్లు యూబీఎల్ తన లేఖలో స్పష్టం చేసింది. తమ సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని యూబీఎల్ విజ్ఞప్తి చేసింది..

# కాంగ్రెస్ మరో స్కీమ్.. రూ. 25 లక్షల ఆరోగ్యబీమా

పథకం కింద ఢిల్లీ లోని మహిళలకు ప్రతినెలా రూ. 2500 ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించింది. తాజాగా రెండో స్కీమ్‌ను ప్రకటించింది. జీవన్ రక్షా యోజన పథకాన్ని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ప్రారంభించారు. ఈ పథకం కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్యబీమా కల్పిస్తామని రాజస్థాన్ లోనూ ఇదే తరహా పథకాన్ని తాము ప్రారంభించామని చెప్పారు. ఈ పథకం కింద ప్రజలందరికీ రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య చికిత్స అందిస్తామని, దీనికి ఎలాంటి షరతులు, ఆంక్షలు ఉండవని చెప్పారు. రాజస్థాన్ లోని చిరంజీవి యోజన తరహాలో రూపొందించిన పథకం ఇది అని, రాజస్థాన్‌లో ఆరోగ్యహక్కు చట్టం తెచ్చామని తెలిపారు. ఢిల్లీలో ఇదో గేమ్ ఛేంజర్ స్కీమ్ అని పేర్కొన్నారు.

# సింగరేణికి స్పెషల్ క్యాంపెన్ పురస్కారం

పరిధిలోని కోలిండియా, అనుబంధ సంస్థలు, నైవేలీ లిగ్నైట్ సంస్థల్లో గత ఏడాది అక్టోబరు 2వ తేదీ నుంచి అక్టోబరు 31వ తేదీ వరకు స్పెషల్ క్యాంపెన్ 4.0 పేరిట స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 157 చోట్ల పరిసరాలను పరిశుభ్రం చేయడాన్ని స్వీయ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది. అయితే 216 ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం విశేషం. ఈ నేపథ్యంలో ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను శుభ్ర పరచిన విభాగంలో ఈ పురస్కారం లభించింది.

సింగరేణి చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమానికి గుర్తింపు లభించడంపై సంస్థ మాట్లాడుతూ.. దేశ ఇంధన అవసరాలకు బొగ్గు ఎంత అవసరమో.. ఆరోగ్య భారతావనికి పరిశుభ్రత అంతే అవసరమన్నారు. సింగరేణి పరిశుభ్రతకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శులు రూపేందర్ బ్రార్, విస్మితా తేజ్, సింగరేణి జీఎం బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నిందితుడు మా మద్దతుదారుడే : సిఎం స్టాలిన్

**తమిళనాడు :** తమిళనాడు రాజధాని చెన్నై లోని అన్నా యూనివర్శిటీ ప్రాంగణంలో ఓ విద్యార్థినిపై జరిగిన అత్యాచార సంఘటన రాష్ట్రంలో అలజడి సృష్టిస్తోంది. ఈ సంఘటనపై తాజాగా స్పందించిన డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో నిందితుడు తమ పార్టీ మద్దతుదారుడేనని అంగీకరించారు. అయితే అతడు పార్టీలో సభ్యుడు కాదని, అతనికి తామెలాంటి రక్షణ కల్పించడం లేదని , మహిళల భద్రతే తమ ప్రభుత్వానికి ముఖ్యమని స్టాలిన్ స్పష్టం చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదైన కొన్నిగంటల్లోనే నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారని, ప్రస్తుతం దీనిపై విచారణ కొనసాగుతోందని పేర్కొన్నారు.

ఈ సంఘటనతో ప్రమేయం ఉన్నవారి నేపథ్యం ఎలా ఉన్నా సరే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. డీఎంకే నేతృత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం మహిళల విషయంలో ఎంతో ఆలోచిస్తోం దని, అందులో భాగంగా వారికి ఉచిత బస్సు ప్రయాణం , రూ. వెయ్యి ఆర్థిక సాయంతోపాటు ఉన్నత విద్యకు సంబంధించి పథకాలను అమలు చేస్తోందని స్టాలిన్ వివరించారు. ఈ కేసులో జ్ఞానశేఖర్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# కొత్త రేషన్ కార్డు కావాలా.. ఇలా చేయండి.. పది రోజుల్లో మీ ఇంటికి వచ్చేస్తుంది



పేద, మధ్య తరగతి ప్రజలు ఏవైనా ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు పొందాలంటే ఇప్పటివరకు కొలబద్ధ రేషన్ కార్డు. అందుకే ప్రతి సామాన్య కుటుంబం రేషన్ కార్డు ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తుంటారు. ప్రతినెలా తీసుకునే రేషన్ కంటే ప్రభుత్వం అందించే ఇతర సంక్షేమ పథకాలకు ప్రభుత్వాలు రేషన్‌కార్డు తప్పనిసరి నిబంధన పెట్టడంతో ఆ కార్డుకు ఎక్కువ డిమాండ్ ఉంది. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు వస్తాయని ప్రజలు ఎదురుచూసినా ఫలితం దక్కలేదు.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. కొత్త రేషన్ కార్డుల జారీకి మంత్రిమండలి ఇటీవల ఆమోదం తెలపడంతో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న జనంలో మళ్లీ ఆశలు చిగురించాయి. అయితే ఈ రేషన్ కార్డు కోసం ఏమి చేయాలి, ఎలా పొందాలనే అనుమానాలు చాలామందికి ఉండొచ్చు. జనవరి 26వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులు జారీచేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. ఈ క్రమంలో కొత్త కార్డు పొందాలంటే ఏమి చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఇప్పటికే స్వీకరించిన దరఖాస్తులు..**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ దరఖాస్తుతోనే రేషన్ కార్డులు లేనివారు తమ వివరాలను పొందుపర్చారు. రేషన్ కార్డుకోసం దరఖాస్తుచేసుకున్న వారి వివరాలు పరిశీలించిన ప్రభుత్వం.. అర్హులను గుర్తించినట్లు తెలుస్తోంది. వీరికి కొత్త రేషన్ కార్డులను జనవరి 26న అందించనుంది. అదే విధంగా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులు సైతం దరఖాస్తు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించనుంది. ఈనెల15వ తేదీ నుంచి వారం రోజుల పాటు దరఖాస్తులను స్వీకరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో అర్హులను గుర్తించి కొత్త రేషన్ కార్డులను జారీ చేయనుంది. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు సమర్పిస్తే ఈనెలలోనే కొత్తకార్డులు ఇంటికి రానున్నాయి.

**రేషన్ కార్డులతో లింక్..**

ఇప్పటివరకు ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డుతో లింక్ పెట్టిన తెలంగాణ ప్రభుత్వం.. ఇక నుంచి ఆ విధానంలో మార్పులు తీసుకువచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులను ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేయాలనే ప్రణాళికను రూపొందించినట్లు సమాచారం. రేషన్ కార్డుతో ప్రభుత్వ పథకాలను ముడిపెట్టడం ద్వారా అనర్హులు సైతం రేషన్ కార్డులు పొందుతుండటంతో ప్రభుత్వం ఈ దిశగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది..

## కరీంనగర్ -వరంగల్ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం



**సత్యమేవ జయతే-కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలో బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హుజురాబాద్ మండలం మాందాడిపల్లిలో వరంగల్-కరీంనగర్ జాతీయ రహదారిపై పొగ మంచుతో రోడ్డు కనిపించక అదుపుతప్పి లారీ చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదాన్ని గమనించిన స్థానికులు ముందుగా పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఈ ప్రమాదంలో లారీ క్యాబిన్‌లో ఇరుక్కుని క్లీనర్ తీవ్రంగా గాయపడగా ఆసుపత్రికి తరలించే క్రమంలో క్లీనరు మృతి చెందాడు. డ్రైవర్‌ను అతి కష్టం మీద స్థానికులు, ఫైర్ సిబ్బంది సహాయంతో బయటకు తీశారు. తీవ్రంగా గాయ పడిన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీ సులు పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది....

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష గారు



**సత్యమేవ జయతే - పెద్దపల్లి :** ఈ రోజు ఓదెల మండలం ఉప్పరపల్లె గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షులు కనుకుట్ల శ్రీనివాస్ ,మరియు టీడీపీ ఉప్ప సర్పంచ్ వడ్లూరి భూమయ్య గార్లు మరణించడం జరిగింది 9వ రోజు కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి సానుభూతి తెలియజేసిన పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష గారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పల్లె రాకేష్, మేకల వెంకటేష్ , ఎనుగుల కుమార్, పల్లె సుధాకర్, పులిపాక లక్ష్మయ్య, పల్లె ప్రవీణ్, పులిపాక మహేష్, పులిపాక రాయమల్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకుంటున్నటువంటి అనంత్ రెడ్డి



**సత్యమేవ జయతే - కొండాపూర్ :** సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజక వర్గం కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తనయుడు పడమటి అనంతరెడ్డి గారు సంగారెడ్డి నియోజకవర్గం యువ నాయకులు గత కొన్ని సంవత్సరాలుగా ఆయన సొంత నిధులతో కుల మతాలకతీతంగా వచ్చే పండుగలకు గుంతపల్లి గ్రామాలతో పాటు కొండాపూర్ మండలంలో గ్రామాల వారు కూడా తోచిన సహాయం అందించి ఆపదలో ఆదుకుంటున్నటువంటి అనంత్ రెడ్డి గారికి కొండాపూర్ మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఇలాంటి నాయకుడికి రాబోవు రోజుల్లో రాజకీయంగా ఉన్నతమైనటువంటి అవకాశాలు కలగజేయాలని కోరుకుంటున్నారు.
అదేవిధంగా భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు కలగజేయాలని భగవంతుని వేడుకుంటున్నారు. గతంలో కరోనా వ్యాధి సమయంలో కూడా మండలంలోని గ్రామాల్లో తోచిన సహాయ సహకారంలో సొంత నిధులతో చేయడం జరిగింది. విద్యార్థులకు అయితే నేమి వృద్ధులకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, మహిళా మణులకు, యువకులకు, వివిధ పండుగలకు సంబంధించిన ఏర్పాట్లకు సంబంధించి, మరియు రైతులకు సంబంధించి, ఎంతోమందికి సొంత నిధులతో సహకారం చేసినటువంటి పడమటి అనంతరెడ్డి గారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈరోజు సొంత గ్రామాల గుంతపల్లి లో 440 కుటుంబాలకు గాను సంక్రాంతి కానుకగా, ఒక నిమిషం 23 రకాల సరుకులు వంట సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. పండుగ సంబంధించి వంట సామాగ్రిని గుంతపల్లి గ్రామ ప్రజలకు అందజేసినందుకు గృహాలు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారు. రాబోవు రోజుల్లో ఇలాంటి నాయకుడు ఉన్నతమైనటువంటి స్థానానికి ఎదగాలని మంచి అవకాశాలు రావాలని భగవంతుని ప్రార్థిస్తున్నారు.

## పాఠశాల ఆవరణ, తరగతులను శుభ్రంగా ఉంచాలి

**- ఎన్.శంకర్, మండల విద్యాధికారి,సదాశివపేట మండలం.**



**సత్యమేవ జయతే-సదాశివపేట :** సదాశివపేట మండలంలోని నాగ్సాన్ పల్లి మరియు గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రతి ఉన్నత, ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలల యొక్క తరగతి గదులు, పాఠశాల ఆవరణ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని,ప్రతి పాఠశాలకు స్కావెంజర్ ఉన్నందున వారి యొక్క సహకారం తీసుకొని పాఠశాలను మరియు తరగతి గదులను శుభ్రంగా ఉంచాలని, అదేవిధంగా తరగతి వారీగా ప్రాథమిక స్థాయిలో రావలసిన సామర్థ్యాలను అందరు విద్యార్థులకు వచ్చే విధంగా చూడాలి తెలపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం భానుప్రకాష్,టీచర్ సుజాత,సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# ప్రమాదకర ప్లాస్టిక్, చైనా మాంజాలను వినియోగించొద్దు, ప్రమాదాలకు కారణం కాకూడదు

**- నిషేధిత ప్లాస్టిక్, చైనా మాంజాల అమ్మకాలపై జిల్లా వ్యాప్తంగా దాడులు, 3- కేసులు నమోదు. - జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**

**సత్యమేవ జయతే- సంగారెడ్డి :** సంక్రాంత్రి పండగను పురస్కరించుకొని, చిన్న,పెద్ద తేడా లేకుండా అందరూ ఆనందోత్సాహాలతో గాలిపటాలను ఎగరవేస్తూ.. సంబరంగా సంక్రాంత్రి పండగను జరుపుకుంటారు. కానీ పర్యావరణానికి, హానికరమైన నిషేధిత ప్లాస్టిక్/చైనా మాంజాల వాడకం వలన ప్రతి ఏటా అనేక మూగ జీవులు, వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. కావున ప్లాస్టిక్/చైనా మాంజాల వినియోగానికి దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సూచించారు. మనం ఎగురవేసే గాలిపటాల మాంజాలు కరెంట్ తీగలకు చుట్టుకొని షాక్ సర్క్యూట్ అవ్వడం, అమాయక పక్షులకు చుట్టుకొనివాటి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు.



ప్లాస్టిక్/చైనా మాంజాల వలన ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం. కావున ప్రజలు దీనిని చిన్న విషయంగా భావించి నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మనం ఆనందంతో జరుపుకునే పండగ పర్యావరణానికి హానికరం కాకూడదు అన్నారు. జిల్లా వ్యాప్తంగా నిషేధిత ప్లాస్టిక్/చైనా మాంజాల అమ్మకాలపై జిల్లా పోలీసు శాఖ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తూ.. 70 ప్యాకెట్ల ప్లాస్టిక్/చైనా మాంజాల సీజ్ చేసి, దుకాణదారులపై 3-కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలెవ్వరూ నిషేధిత ప్లాస్టిక్/చైనా మాంజాలను వినియోగించరాదని జిల్లా ఎస్పీ సూచించారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీజీ అభిలాష బిస్త్

- మాదకద్రవ్యాల నిర్మూలనకు ఏర్పాటు చేసిన సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ బ్రాంచ్ ద్వారా సత్‌ఫలితాలు..
- సిబ్బంది కొరత ఉన్నపట్టికి సంగారెడ్డి జిల్లా పోలీసుల పనితీరు బాగుంది : డీజీ శ్రీమతి అభిలాష బిస్త్





**సత్యమేవ జయతే -సంగారెడ్డి :** వార్షిక తనిఖీలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఆదేశాలమేరకు బుధవారం నాడు, సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన డీజీ శ్రీమతి అభిలాష బిస్త్ ను పుష్ప గుచ్ఛం అందించి ఆహ్వానించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ , అనంతరం డీజీ పోలీసుల వందనం స్వీకరించారు. పరేడ్ గ్రౌండ్ నందు సిబ్బంది పరేడ్, టర్న్ అవుట్ మరియు మాబ్రిల్ డ్రిల్, వెపన్ డ్రిల్ తనిఖీ చేశారు. అనంతరం ఆర్మ్‌డ్ రిజర్వ్ కార్యాలయం, ఆయుధగారాన్ని తనిఖీ చేశారు. మోటార్ వెహికల్ సెక్షన్ నందు ఇన్స్పెక్షన్ చేస్తూ 5%0% రికార్డ్ లను తనిఖీ చేశారు. ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు
అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని అడ్మిన్ విభాగంలో సెక్షన్ సిబ్బందితో మాట్లాడుతూ.. సిబ్బంది బిల్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, సిబ్బంది సర్వీస్ బుక్ ఆన్లైన్/ ఆఫ్ లైన్ మెయింటెనెన్స్ సక్రమంగా ఉండాలని అన్నారు. పోలీస్ సిబ్బంది రావాల్సిన ఇంక్రిమెంట్స్, సరెండర్ లీవ్స్, క్రమం తప్పకుండా వచ్చే విధంగా చూడాలని అన్నారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ గత సంవత్సరంలో జరిగిన క్రైమ్స్, నేరాల నివృత్తికి జిల్లా పోలీసు శాఖ తీసుకున్న చర్యలు, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ఏర్పాటు చేసిన ఎస్ నాబ్, ట్రాఫిక్ రద్దీ నివారణకు తీసుకున్న చర్యల గురించి డీజీ ను వివరించారు. ఆనంతరం డీజీ అభిలాష బిస్త్ మాట్లాడుతూ.. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ జిల్లా యంత్రాంగం మంచి ఫలితాలను తీసుకురాడం జరిగిందని, జిల్లా పోలీసుల పని తీరును అభినందించారు. గత సంవత్సరం భర్తీ అయిన పోలీసు కానిస్టేబుల్స్ తో సిబ్బంది జీరాట తీరిందని అన్నారు. మహిళా సిబ్బంది అన్నీ రకాల విధులను నిర్వహించడానికి సిద్దంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను పూర్తి నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. చట్టం ముందు అందరూ సమానులేనని, అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఏ ఒక్కరూ తప్పు చేసిన మొత్తం పోలీసు శాఖకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు. సిబ్బంది హెల్త్ విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మల్టీ జోన్-II ఐజి వి.సత్యనారాయణ అదనపు ఎస్పి (అడ్మిన్) ఎ.సంజీవ రావ్, డిటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి డీఎస్పీ లు సత్యయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి జిల్లా ఇన్స్పెక్టర్, ఆర్.ఐలు తదితరులు ఉన్నారు.

## పెరియర్ రామస్వామి పిల్లల పెంపకం ఎలా ఉండాలో చక్కగా సూచించారు.

**సత్యమేవ జయతే :** " మీ చెప్పు చేతల్లో పిల్లల్ని పెంచాలని, మీ మూరపు, మూఢాచారపు భావాల్ని వారికి అంటగట్టకండి !
దేవుడు వున్నాడని గుళ్ళూ, గోపురాలు తిప్పించి, వారిచే దండాలు, పూజలు చేయించకండి!!
పిల్లల చదువు కోసం మీరు ఎంతైనా కష్టపడండి, అంతేగానీ అన్ని కష్టాల్ని ఆ కనిపించని దేవుడే తీర్చేస్తాడని, పిల్లలకి లేనిపోని భ్రమలు మాత్రం కల్పించి చెప్పకండి !!!
దేవుడే వున్నాడని మీరు గాఢంగా నమ్మిస్తే, మీ పిల్లల్లో స్వంత వ్యక్తిత్వ వికాసం గానీ, స్వంత ఆలోచనా విధానం గానీ వుండదు అన్నిటికీ ఆ దేవుడు మీదే భారం వేసే బలహీనులై పోతారు !!!!
పిల్లల్లో మేధావితనం పెరగాలి గానీ, భక్తి భావన పెరిగినా ప్రయోజనం లేదు. నిజానికి-దేవుడు వున్నాడా లేదా అని నిర్ణయించుకో వలసింది మీ పిల్లలే, ఉన్నాడు అనే ఓ అబద్ధమైన నమ్మకాన్ని మాత్రం మీరు కలిగించకండి!
అప్పుడే మీ పిల్లలకు మీరు మేలు చేసినవారౌతారు !!
స్వంత వ్యక్తిత్వం స్వంత మనస్తత్వం, స్వంత ఆలోచనా విధానం లేని వాళ్ళు యీ భూమ్మీద చాలా మంది వున్నారు - - వారిలో మీ పిల్లలు ఒకరిగా వుండ కూడదు ఆ మందలో కల్సిపోయి అసలే వుండ కూడదు !!
మీ పిల్లలకు మీరు మొదట్నుంచీ నేర్ప వలసింది మంచి వ్యక్తిత్వం, మూఢ భక్తిత్వం మాత్రం కాదు !!!
పుట్టినప్పుడు మీరు ఏ మతంలో పుట్టారో మీకు తెలుస్తుందా..? పెరుగుతున్న కొద్దీ మతం, కులం అన్న విషయాలు ఇటు తల్లిదండ్రులు, అటు సమాజం నూరిపోస్తుంది. చదువుకుని ఉద్యోగంలో స్థిరపడేవరకు కూడా మనం తల్లిదండ్రులు సమాజం నూరిపోసిన కుల,మత భావజాలం లోనే బతుకుతాము. 25-30 ఏళ్లు దాటాక ప్రతి వ్యక్తికి ఒక స్థిత ప్రజ్ఞత వస్తుంది. అప్పుడు చిన్నప్పటి నుండి నూరిపోసిన మూరపు భావాలన్నీ పటాపంచలు అయి మనదైన ఒక ప్రత్యేక వ్యక్తిత్వం, ఒక ప్రత్యేక దృక్పథం ఏర్పడుతుంది. ఆ దృక్పథమే మనల్ని సరైన లక్ష్యం నడిపిస్తుంది.



## పైలెట్ ప్రాజెక్టుగా జిల్లా ఎంపిక

**- అర్జీల స్వీకరణ సంక్రాంతి పండుగ తరువాత ప్రారంభం..**
**- జిల్లా పాలనాధికారి రాజర్షి షా ..**



**సత్యమేవ జయతే -అదిలాబాద్ :** సీఎం ప్రజావాణి జిల్లా పైలెట్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో ఆర్జీలు స్వీకరించి ఆన్లైన్ చేసే డేటా ఆపరేటర్లు ఎంపీడీవో లకు రెండు రోజులపాటు నిర్వహించే ప్రత్యేక శిక్షణ అవగాహన కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి పాల్గొనీ కార్యక్రమం నిర్వహణపై దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కిసాన్ మిత్ర అధికారులు ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుల పై వ్యవసాయం, రెవెన్యూ విద్యుత్,మిషన్ భగీరథ ,గ్రామీణాభివృద్ధి శాఖ లకు సంబంధించి, భూమాత తాగునీటి, పెన్షన్ ఆయా శాఖలకు సంబంధించి అన్ని అంశాలతో కూడిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ వ్యవస్థను రూపొందించి అర్జిదారులు అందించే సమస్యను గురించి ఆన్లైన్ లో ఆ అంశాన్ని ఎంపిక చేసుకొని దరఖాస్తుదారునికి వెంటనే రసీదు ఇవ్వడం జరుగుతుందని సంబంధిత అధికారికి పార్వడ్ చేసి సమస్య ఏ స్థాయి లో ఉందో తెలిపేలా సెల్ ఫోన్ కు మెసేజ్ వస్తుందన్నారు సంక్రాంతి తరువాత అర్జీల స్వీకరణ ప్రారంభించడం జరుగుతుంది అన్నారు. శిక్షణలో ఉదయం, సాయంత్రం శేషన్స్ లో అవగాహన చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్కు మద్దతుగా, స్టేట్ నోడల్ అధికారి, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (CGG) నుండి సాంకేతిక సహాయంతో, సమర్థవంతమైన ఫిర్యాదుల నిర్వహణ కోసం ఆన్లైన్ పోర్టల్ అభివృద్ధికి అవసరమైన సహాయాన్ని అందిస్తారని కిసాన్ మిత్ర, సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ, సెంటర్ ఫర్ కలెక్టివ్ డెవలప్మెంట్, దేశ్పాండే ఫౌండేషన్, సఫర్ వంటి స్థానిక పౌర సమాజ సంస్థల సహకారంతో ఈ ప్రయోగాత్మక ప్రయోగం నిర్వహించబడుతోందని అన్నారు.

## భూక్య జంపన్న బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు




**సత్యమేవ జయతే - ములుగు :** ఈరోజు తాడ్వాయి మండలం మేడారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గారైన చిడం బాబురావు గారి మనవడి(వేదాన్ష్ )మొదటి పుట్టినరోజు మరియు కేశఖండన మహెూత్సవ వేడుకకు హాజరై ఆశీర్వదించిన ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న గారు.. వారితోపాటు ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు నరసింహ నాయక్ గారు, మలిదశ ఉద్యమకారుడు అజ్మీర సురేష్ గారు, వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ జిల్లా అధ్యక్షులు కన్నెబోయిన విక్రమ్ యాదవ్ గారు, ములుగు రాజన్న గారు, తదితరులు పాల్గొన్నారు...

## మైనంపల్లి హన్మంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బంగారు రెడ్డి...



**సత్యమేవ జయతే-గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంతరావు జన్మదిన సందర్భంగా బుధవారం జగదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచమల్ల బంగారు రెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు. బంగారు రెడ్డి ని అభినందించారు. ప్రజా సంక్షేమానికి క్షమిస్తున్న ప్రజలకు సేవలు అందించాలని కోరారు.

# రైతన్నకు మోసం రామన్నపై అక్రమకేసు
# నిరసిస్తూ ఆందోల్ నియోజకవర్గంలో మౌనప్రదర్శన





**సత్యమేవ జయతే –ఆందోల్ :** తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందంటూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా హామీలు అమలు చేయాలంటూ పట్టుబడుతున్న టిఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టడం నిరసిస్తూ ఈరోజు ఆందోళన నియోజకవ ర్గం భారీ మౌన ప్రదర్శన నిర్వహించారు .ఆందోలు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నాయకత్వంలో వందలాది మంది మౌన ప్రదర్శనలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని వాటిలో ప్రధానమైన రైతులకు ఇస్తానన్న భరోసా 15,000 ఇవ్వాలని, మహిళలకు 2500 ఇవ్వాలని , పెంచిన పింఛన్లను ఇవ్వాలని, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు తో పాటు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అమలు చేయాలంటూ డిమాండ్ చేశారు. వీటిని అమలు చేయాలంటూ ప్రభుత్వంతో పోరాడుతున్న టిఆర్ఎస్ నాయకులు మీద టిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకత్వం మీద తప్పుడు కేసులు బనాయించి అరెస్టులకు ప్రయత్నిస్తున్నారంటూ జోగిపేట లోని అంబేద్కర్ విగ్రహం వరకు మౌన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఓ అంబేద్కరా... ఈ రాష్ట్రంలో రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన జరుగుతుంది. నీవే కాపాడాలి, రాజ్యాంగ హక్కులకు రక్షణ లేకుండా పోయింది, తెలంగాణలో పౌరులకు మాట్లాడే హక్కు లేకుండ పోయింది అంటూ రాసిన వినతిపత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్మన్ జైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మాసాంపల్లి నారాయణ తో వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు వీరప్ప, లింగ గౌడ్, వీర రెడ్డి, విఠల్, నాగభూషణం, చాపల వెంకన్న, రమేష్, సీనియర్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# ఇంట్లోనే గంజాయి
# మొక్కల పెంపకం.. నిందితుడి అరెస్ట్



**సత్యమేవ జయతే – సిద్దిపేట :** ఇంట్లోనే గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ షబ్బీర్ అనే వ్యక్తి తన ఇంటి వద్ద గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు అందిన సమాచారం మేరకు అతనిని అరెస్టు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ మహ్మద్ షబ్బీర్ గత కొన్నాళ్లుగా తన ఇంటి వెనుకాల ఉన్న పాడుబడిన స్థలంలో కొన్ని గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. గంజాయి మొక్కల నుంచి తీసిన ఆకులను ఆరబెట్టిన అనంతరం వాటిని బీహార్‌కు చెందిన కూలీలకు విక్రయించి సొమ్ముచేసుకుంటున్నట్లు తెలిపారు.

ఈ క్రమంలో పోలీసులకు అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ అధికారుల సహకారంతో షబ్బీర్ ఇంటితో పాటు పరిసరాలలో సోదాలు నిర్వహించగా గంజాయి మొక్కలు లభ్యమైనట్లు తెలిపారు. నిందితుని వద్ద 38 గ్రాముల గంజాయి, రెండు గంజాయి మొక్కలు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వివరించారు. సమావేశంలో ఏఎస్ఐ విజయ్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ జనార్ధన్, కానిస్టేబుళ్లు ఉన్నారు.

# అక్రమ కేసులకు, అరెస్టులకు కానీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడరు





### - బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**సత్యమేవ జయతే ఖమ్మం :** మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని తలసేమియా వ్యాధి బాధితుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మరియు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ "ఖమ్మం జిల్లాలోని మండల నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి తల సేమియాతో బాధపడుతున్న చిన్నారులకు రక్తదానం చేయాలనే ఆలచన మంచిదని, ఆ ఆలోచన చేసి శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియచేశారు.మనసున్న మారాజు కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. జైళ్ళకు కానీ కేసులకు భయపడే పార్టీ కాదని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కేసులకు, లాఠీలకు, తూటాలకు భయపడి ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని, ఉద్యమంతోనే తెలంగాణ రాష్ట్రం తీసుకొచ్చామని, తెలంగాణ తీసుకొచ్చిన పార్టీగా బీఆర్ఎస్ పార్టీ ఉందన్నారు. రాబోవు రోజులలో కందాల ఉపేందర్ రెడ్డిని మరలా శాసనసభ్యులుగా ప్రజలు ఆశీర్వదిస్తారని వారు పేర్కొంటూ, జిల్లా పార్టీ తరపున కందాల ఉపేందర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు". ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, భాషబోయిన వీరన్న, వేముల వీరయ్య, మాజీ జెడ్పిటిసి వర ప్రసాద్, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మరియు నాయకులు ఆసిఫ్ పాషా, మరికంటి రేణు బాబు, జానకి రాములు, సంజీవరెడ్డి, కృష్ణారావు, లక్ష్మణ్, బాలు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# గౌరెల్లి గ్రామంలోని శ్రీ కృష్ణ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు మరియు వీధి దీపాలు వెయ్యాలి...



**సత్యమేవ జయతే – అంబర్‌పేట :** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ, గౌరెల్లి గ్రామంలోని శ్రీ కృష్ణ నగర్ కాలనీ 1998 లో వెంచర్ ఏర్పాటు చేశారు. ఓఆర్ఆర్ కి కిలోమీటర్ దూరంలో ఉండి కూడా అభివృద్ధికి నోచుకోలేదు.. దాదాపు ఆ వెంచర్ వేసి 30 సంవత్సరాలు దగ్గరకు వస్తున్నా కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక సీసీ రోడ్లు లేక కాలనీ వాసులు చాల ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి గౌరవ పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ ఛైర్మన్ గౌ శ్రీ పండుగుల జయశ్రీ రాజు గారు మా ఊరి కాలనీ లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు వేయించగలరని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం అసెంబ్లీ మాజీ అధ్యక్షులు గ్యార మల్లేష్, అబ్దుల్లాపూర్మెట్ మండల మాజీ అధ్యక్షులు చిత్రం కృష్ణ, కాంగ్రెస్ నాయకులు చెంచల ధన్ రాజ్, చెంచల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు..

# దివ్యాంగులకు ఉపాధి కల్పించడమే జాబ్ మేళా లక్ష్యం : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




### - దివ్యాంగుల జాబ్ మేళాను ప్రారంభించిన కలెక్టర్.

**సత్యమేవ జయతే-సంగారెడ్డి :** జిల్లాలోని దివ్యాంగులకు ప్రైవేట్ సెక్టార్ లో ఉద్యోగాలు ఇప్పించి వారికి ఉపాధి కల్పించడం హర్షించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు బుధవారం జిల్లాలోని దివ్యాంగుల కు ఉపాధి కల్పించడం కోసం జిల్లా ఉపాధి కల్పన శాఖ మహిళా శిశు వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన జాబ్ మేళాను సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు . .ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలోని దివ్యాంగులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఉపాధి కల్పనా శాఖ, జిల్లా మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధులు వికలాంగుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో జిల్లాలోని వివిధ కార్పొరేట్ కంపెనీలు ప్రైవేట్ సెక్టార్ కంపెనీలలో వారి అర్హతల మేరకు ఉద్యోగాలు కల్పించడం కోసం ప్రత్యేకంగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగులు సాధారణ పౌరుల వలె మెరుగైన జీవితం గడపడం కోసం ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకొని దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. జాబ్ మేళాలు సుమారు 200 ఉద్యోగాలను 32 కంపెనీలు కల్పించడానికి ముందుకు వచ్చాయన్నారు. జాబ్ మేళాకు సుమారు 156 మంది దివ్యాంగులు హాజరయ్యారని, షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థులు 57, ఎనిమిది మంది అభ్యర్థులకు నియామకం పత్రాలు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో సుమారు ఐదువేల వరకు వివిధ రకాల కంపెనీలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చే నెలలో నిర్వహించే జాబ్ మేళాకు జిల్లాలోని అన్ని కంపెనీలు భాగస్వామ్యం అయ్యేలా చూడనున్నట్లు తద్వారా ఎక్కువమంది దివ్యాంగులకు ఇతర నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తక్కువ సమయంలో జాబ్ మేళా ఏర్పాటుకు కృషిచేసిన జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి అనిల్ కుమార్జి,ల్లా మహిళా సంక్షేమ అధికారిని లలిత కుమారి లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, యూత్ ఫర్ జాబ్స్ మేనేజర్ అశ్విన్ , వివిధ కంపెనిల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# లింక్ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన వైస్ చైర్మన్



**సత్యమేవ జయతే-నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న లింకు రోడ్డు నిర్మాణం పనులను బుధవారం రైతులతో కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని కాంజిపూర్ రహదారి నుండి డిఎస్పీ కార్యాలయం సమీపం వరకు జరుగుతున్న లింకు రోడ్ల నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని సూచించారు. టీ.యూ.ఐ.ఎఫ్.డి.సి నిధుల కింద రూ.20 కోట్లతో మున్సిపాలిటీలో ముమ్మరంగా మురికి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికు, లింక్ రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పట్టణ ప్రజల తరవున ప్రత్యేక ధన్యవాదాలన్నారు. ఆయనతో పాటు రైతులు రవి, లింగం, విట్టల్ తదితరులు ఉన్నారు.

# 20 కిలోల ప్లాస్టిక్ కవర్లు సీజ్

### - పురపాలక సంఘం శానిటేషన్ అధికారి శ్రీనివాస




**సత్యమేవ జయతే-నారాయణఖేడ్:** 20 కిలోల ప్లాస్టిక్ కవర్లు సీజ్ చేసి పలు దుకాణాల యజమానులకు జరిమానాలు విధించినట్లు నారాయణఖేడ్ పురపాలక సంఘం శానిటేషన్ అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలో పురపాలక సంఘం చైర్మన్, కమిషనర్ ఆదేశాల మేరకు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్లాస్టిక్ నిర్మూలనకు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకొని జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లు విక్రయించకూడదని, వినియోగించకూడదని సూచించారు. దీనికి పట్టణ ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ దాడుల్లో పురపాలక సంఘం సిబ్బంది ఉన్నారు.

# పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గారు



**సత్యమేవ జయతే-కల్హేర్ :** కల్హేర్ మండలం ఖానాపూర్ (కె) గ్రామానికి చెందిన నామ వెంకయ్య చిన్న కొడుకు శివకుమార్ ఈరోజు హఠాత్తుగా మరణించినందున విషయం తెలుసుకొని వారి పార్థీవదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు వారితో పాటు గ్రామస్తులు మాజీ ఉపసర్పంచ్ ప్రభు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి మోహన్, మారేపు సాయిలు నామ హన్మంతు, ప్రశాంత్ సాగర్, మాసంపల్లి పండరి వెంకట్ సంతోష్ విఠల్ పండరి నింగమయ్య అబెండ నర్సింలు తదితరులు ఉన్నారు.

# మాట తప్పడమే కాంగ్రెస్ తెచ్చిన మార్పు

### - రాయికోడ్ మండలం బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు కర్చల్ దాడువై పవన్ కుమార్.



**సత్యమేవ జయతే-రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల లోని కర్చల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పవన్ కుమార్ బుధవారం నాడు మండల కేంద్రంలో మాట్లాడుతూ నమ్మి ఓటేసిన పాపానికి రైతన్నలను నట్టేట ముంచి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంను రైతన్నలు పాతరెస్తారని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరానికి 15000 ఇస్తామని 12000 లకు పొట్ట కొట్టారు. రైతులకు జూట మాటలు చెప్పి. పొట్ట కొట్టిన రేవంత్ రెడ్డిని మరియు కాంగ్రెస్ ప్రభుత్వంను రైతన్న సోదరులు మట్టిలో కరిపిస్తారు.కేసీఆర్ రైతన్న పాలిట రైతు బంధు గా నిలిచారు. రేవంత్ రెడ్డి రైతన్న పాలిట రాబందుగా మిగులుతారు. తెలంగాణ చరిత్ర లో రేవంత్ రెడ్డి. రైతు ద్రోహిగా మిగిలిపోతాడు, కాంగ్రెస్ రైతంగానికి చేసిన ఈ ద్రోహం తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా ఉండిపోతుంది.అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ఒక్కటి అంటే ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజల జీవితాలతో, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుకుంటుంది.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలి లేని పక్షంలో రానున్న రోజుల్లో మా బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్,కేటీఆర్ ఆధ్వర్యంలో తీవ్ర పరిణామాలు ఎదురుకుంటారు అని, బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు,పవన్ కుమార్ పేర్కొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం..

- ఇందిర మహిళా శక్తి పథకంతో మహిళల్ని కోటీశ్వర్లుగా తయారు చేయాలి.
- ఈ సం: లో 100 కోట్ల రూపాయల మహిళలకు పంపిణీ చేయాలనీ లక్ష్యంగా పెట్టుకున్నాం.- మహిళలు వాళ్ళ కాళ్ళ మీద వారు నిలబడాలి.
- మహిళలు స్ఫూర్తిగా ఉండాలి - 20 రకాల యూనిట్స్ అందుబాటులో






**సత్యమేవ జయతే-మెదక్ :** ఇందిర మహిళా శక్తి పథకంలో బాగంగా సంచార చేపల విక్రయ వాహనము పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ఇందిర మహిళా శక్తి పథకంతో భాగంగా సంచార చేపల విక్రయ వాహనము పంపిణీ నర్సింగి మండలం కల్యాణి అనే మహిళకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ఇందిరా మహిళా శక్తి అని ఈ పథకం ద్వారా మహిళలని కోటీశ్వరులుగా తయారు చేయాలన్నారు. మహిళలకు మంచి ఆదాయం వచ్చి వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి, స్ఫూర్తిగా ఉండాలని పిలుపునిచ్చారు. మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకంలో మీసేవ, పౌల్ట్రీ, నాటు కోళ్లు పెంపకం, క్యాంటీన్లు ఇతర 20 రకాల యూనిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సంవత్సరానికి 100 కోట్ల రూపాయలు లక్ష్యంగా పెట్టుకొని మహిళలకు పంపిణీ చేస్తున్నామన్నారు. నార్సింగ్ మండలానికి చెందిన కళ్యాణి అనే మహిళకు రుణము ,ఇతర సబ్సిడీతో 10 లక్షల వరకు రుణం పొందిందన్నారు. ఇలాంటి అవకాశాలను మహిళలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య ,డిఆర్డిఏ శ్రీనివాసరావు ,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్య దధాతి వినయం వినయం దదాతి పాత్రత

- పాత్రతాం ధనమాత్ముతి - ధనాత్ ధర్మ తథా సుఖం




**సత్యమేవ జయతే నారాయణఖేడ్ :** డీఎస్సీ 2024 ప్రక్రియ ద్వారా నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ సోదర సోదరీమణులందరికీ పిఆర్టీయు నాగలిగిద్ద శాఖ తరపున సేవా పుస్తకం( సర్వీస్ బుక్) అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాగల గిద్ద మండల విద్యాధికారి మన్మధ కిషోర్ హాజరయ్యారు .పీఆర్టీయు మండల అధ్యక్షులు రమేష్ ,కార్యదర్శి నాగనాథ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, పీఆర్టీయు బాధ్యులు విజేందర్ రెడ్డి , మండల అసోసియేట్ సభ్యులు జీవన్ ,సూర్యకాంత్ ,రాజు, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉపాధ్యాయులు తమ వృత్తిని నిష్టగా నిర్వర్తించాలని,నూతన ఉపాధ్యాయులకు వృత్తిపరంగా ఎలాంటి సమస్యలున్నా తమ పీఅర్టీయు సంఘం నిరంతరం వెన్నంటే ఉంటుందని సమస్యల పరిష్కారానికి తమ సహాయ శక్తులకృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. చివరగా నిన్నటి పీఆర్టీయు కార్యవర్గ సమావేశానికి నాగలిగిద్ద మండలం తరపున పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేసిన వారందరికీ హృదయపూర్వకఅభినందనలు తెలియజేయడం జరిగింది.

# ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి





## కలెక్టర్ పమేలా సత్పతి.

**కరీంనగర్ :** రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ బస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన పలువురు డ్రైవర్లు, కండక్టర్లు, ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. సరైన సమయంలో రక్తం లభించక మరణాలు సంభవించే అవకాశం ఉందని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతి రెడ్డి, డిపో మేనేజర్లు విజయ మాధురి, మల్లయ్య, ఏవో మనోహర్ రెడ్డి, పిఓ చంద్రయ్య, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు పోయేకాలం దగ్గర పడింది. ఎంపీ ఈటల రాజేందర్.



**హైదరాబాద్ :** ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రెస్ మీట్: బీజేపీ రాష్ట్ర కార్యాలయం, నాంపల్లి. మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎంఎల్సీ రాంచందర్ రావు, బీజేపీ ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, కళ్యాణ్ నాయక్, మల్లారెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ మా నాయకుల రక్తం కళ్ల చూసే నీచ ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ నీకు అధికారం ఉంది అనుకుంటున్నావు. నువ్వు అధికారంలో ఉంది అక్కడక్కడే కానీ మేము దేశమంతా ఉన్నాం.

మేం పథకం వేస్తే మీరు ఎవరు మిగలరు. దేశ స్వతంత్రం కోసం రక్త తర్పణం చేసిన వాళ్ళం. మేము తలుచుకుంటే తుక్కుతుక్కు అవుతారు. దాడులే మీ అజెండా అయితే మేముంకూడా రెడీ. కాంగ్రెస్ కి పోయే కాలం వచ్చింది. ఒక పార్టీ ఆఫీసు మీద ఇంకో పార్టీ దాడి చేసిన చరిత్ర లేదు. రేవంత్ ప్రభుత్వం ఇంత బలహీనంగా ఉందా ? సీఎం మీరే... హెూమ్ మంత్రి మీరే.. అనుభవజ్ఞులైన సీపీ ఉన్నారు, మీ పార్టీ నాయకులు చేస్తున్న దాడి మీకే తెలియదా ? ఇంటెలిజెన్స్ వైఫల్యమా లేక పథకం ప్రకారం చేశారా చెప్పాలి.లేదంటే మిమ్మల్ని వదిలేది లేదు.పీఎం స్వయంగా అన్నారుమీ తిట్లే మా ఆశీర్వాదాలు. మీ తిట్లకు జవాబు అభివృద్ధితో చూపిస్తామన్నారు. పరిపక్వత అంటే అది. మీలాగా చిల్లర పనులు చేసే చిల్లర నాయకులు కాదు. ఛీ ఈయననా మా సీఎం అని భావన వచ్చింది దీనిని డైవర్ట్ చేయడానికే ఇలాంటి దాడులుమీ మీద ఢిల్లీ నాయకులు కూడా ఏవగింపు వచ్చింది. అపాయింట్మెంట్ కూడా ఇవ్వడంలేదట. వారి మెప్పుకోసం చిల్లర పనులు చేస్తూ చిల్లర గాడిలా వ్యవహరించవద్దు. మా వాళ్ళు కాసం వెంకటేశ్వర్లు, ఆనంద్,నందు గాయపడ్డారు. సంపూర్ణ భాధ్యత ప్రభుత్వం వహించాలి. బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేదంటే నిన్ను నిలువరించడం మాకు లెక్క కాదు. ఈ రాష్ట్రం అభివృద్ధి కోసం ఇక్కడ ఏ ప్రభుత్వం ఉన్నా నిధులు మంజూరు చేస్తున్నారు.

2 వేల కోట్లతో రైల్వే స్టేషన్ అభివృద్ధి చేస్తున్నారు. కానీ చర్లపల్లి టెర్మినాల్ ఇనాగిరేషన్ కి పీఎం మీటింగ్ కి రాకుండా ఒవైసీ బ్రదర్స్ పక్కన కూర్చోపెట్టుకొని ఫ్లై ఓవర్ ఓపెనింగ్ పోవడమే కాదు.. మోడీ గారిని విమర్శిస్తున్నాడు. కూట్లో రాయి తీయలేనివాడు ఏట్లో రాయి తీస్తాడట. బిఆర్ ఎస్ కూడా పోస్టర్స్ వేశారు ఏమైపోయారు.

ఢిల్లీకి వెళ్లి నిధులు అడుగుతారు ఇక్కడ ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారు. ప్రజలారా కాంగ్రెస్ వెకిలి చేష్టలు అర్థం చేసుకోండి. మేం సహనంతో ఉన్నాం. రాజ్యాంగ విలువలు పాటిస్తున్నాము. దాడులే మీ అజెండా అయితే మేముంకూడా రెడీ. బేషరుతుగా సీపీ, సీఎం క్షమాపణ చెప్పాలి సీపీ మీకు మంచి పేరుంది పోగొట్టుకోకండి. ఇదేనా మీ అనుభవం. మేము దాడి చేయం కానీ మామీద దాడి చేస్తే మాత్రం ఊరుకోమన్నారు అనంతరం కొండా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఒక జాతీయ పార్టీ ఆఫీస్ మీద ఇంకో జాతీయ పార్టీ కార్యాలయంపై నిన్న జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. కొత్త బిచ్చగాళ్ళలా దాడి చేశారు. కాంగ్రెస్ ఇంటర్నల్ వ్యవహారాలలో పై చేయి కోసం ఈ దాడి. దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం, పోలీసులను డిమాండ్ చేస్తున్నా. మాకు పెయిడ్ వర్కర్లు ఉండరు. మేము పిలుపు ఇస్తే మీ పార్టీ ఆఫీసు ఉంటుందా ? రాజ్యాంగం చేతిలో పట్టుకోవడం కాదు అమలు చేయండని అన్నారు.

# ఆకలి ఉన్నవారికే అధికారం రావాలి.






## ఎంపీ ఈటలరాజేందర్




**హైదరాబాద్ :** తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభ, 2025 డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. ఖైరెతాబాద్ లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ లో జరిగిన కార్యక్రమంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ చైతన్యం, త్యాగాలు, ప్రజాస్వామ్యం లేకుంటే తెలంగాణ ఉద్యమం లేదు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన వారు తప్పించుకుంటే మళ్లీ ఎన్నికలు వస్తాయి అని మర్చిపోవద్దు. అధికారంలో ఉన్న పెద్దల్లారా.. అది కొనుక్కుంటే వచ్చింది కాదు.

ప్రజల ఓట్లకు పుట్టింది. ప్రజలను విస్మరిస్తే మంచిది కాదు.

ప్రజల ఆకలి సమస్యలు అర్థం చేసుకోవడమే నిజమైన అంబేద్కర్ స్ఫూర్తి. సమసమాజం కోసం ఆయన కలలుకన్నారు. డెబ్బై ఐదేళ్ళయినా అది నెరవేరలేదు. అందుకే ఆకలి తెలిసిన వారికి అధికారం రావాలి. మన సంఘాలకు రెండు భాధ్యతలున్నాయి. ఉద్యోగుల గురించి, మన జాతి గురించి కొట్లాడాలి.దేశపురోగమనానికి కేంద్ర బిందువు విద్యుత్. ప్రతి గుడిసెకు కూడా కరెంటు సరఫరా ఉంది. ఇదొక్క విషయంలో సమన్యాయం జరిగింది. అధికార కేంద్రీకరణ మంచిది కాదు.

వికేంద్రీకరణ చేయాలి. కాన్సంట్రేటెడ్ ఎకనమీ లీడ్స్ టూ పావర్టీ.

సీఎండీ దగ్గర నుండి ఆర్టిజన్ కార్మికునికి వరకు ప్రతి ఒక్కరికీ ఈ సంస్థ నాది అనే భావన ఉంటేనే ఇంత అభివృద్ధి సాధ్యం అయ్యింది. ఉద్యమంలో కరెంటోళ్ల పాత్ర అప్పటి వారికి అర్థం అయ్యింది. కానీ ఇప్పుడు మా సమస్యలు పట్టించుకోవడానికి ఎవరూ లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది మంచిది కాదు. మీ సమస్యల పరిష్కారం కోసం నేను కూడా మీవెంట ఉంటాను. అప్పుడు మిడిసిపడ్డ వారికి ఇప్పుడు సంఘాల అక్కరు పడుతున్నాయి. ఒక సారీ ఖండించండి అని ఆడుకుంటున్నారు. మున్సిపల్ కార్మికుల జీవితాలు ముఖ్యం అని నా మంత్రి పదవిని లెక్క చేయకుండా వారి మీటింగ్ కి వెళ్ళాను. చైతన్యం, త్యాగాలు, ప్రజాస్వామ్యం లేకుంటే తెలంగాణ ఉద్యమం లేదు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన వారు తప్పించుకుంటే మళ్లీ ఎన్నికలు వస్తాయి అని మర్చిపోవద్దు. అధికారంలో ఉన్న పెద్దల్లారా.. అది కొనుక్కుంటే వచ్చింది కాదు. ప్రజల ఓట్లకు పుట్టింది. ప్రజలను విస్మరిస్తే మంచిది కాదు. ప్రజల ఆకలి సమస్యలు అర్థం చేసుకోవడమే నిజమైన అంబేద్కర్ స్ఫూర్తి. సమసమాజం కోసం ఆయన కలలు కన్నారు. డెబ్బై ఐదేళ్ళయినా అది నెరవేరలేదు. అందుకే ఆకలి తెలిసిన వారికి అధికారం రావాలి. అధికారం సామాన్యుడికి అందకుండా చేశారు.డబ్బులు లేనిదే పోటీ చేయలేని పరిస్థితి తెచ్చారు. ఇది కూడా ఏదో ఒక రోజు బద్దలవుతుంది. సంఘం బ్రతికి ఉండాలి. సంఘం, లేనివాడికి కావాలి. సంఘం ఉండడమే మీ గౌరవం, ధైర్యంగా నేను ఉంటాను మీ ఇంటివాడిగా మీ వెంట ఉంటాను అని అన్నారు.

# భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!



విదేశీ పంటలను కూడా భారతదేశంలో రైతులు విస్తారంగా సాగుచేస్తున్నారు. లాభాలు వచ్చే ఏపంటైనా సరే రైతులు తమకున్న కమతంలోనే సాగు చేస్తు దిగుబడులను పొందుతు మార్కెట్ లో లాభాలను చవిచూస్తున్నారు. ఇండోనేషియా, సింగపూర్ దేశాలకే పరిమితమైన చెకుర్మనీస్, ప్రస్తుతం భారత్‌లో కూడా సాగు చేస్తున్నారు.

దీన్ని శాశ్వత ఆకు కూరగా పిలుస్తారు. ఇది అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిస్తుంది. దీనిలో అనేక పోషకాలు ఉండటంతో ఔషధాల తయారీతో కూడా దీనిని వాడుతున్నారు. ఈపంటను కేరళలలో పెంచుతున్నారు. దీనిని పెరటి మొక్కగా కూడా పెంచుతారు. కంటి సమస్యల నివారణకు, జ్వరం తగ్గడానికి దీనిని ఎక్కువగా వాడుతారు.

**ఒక్కో మొక్క రూ.25**

చెకుర్మనీస్ మొక్క విదేశాలలో బాగా విస్తరించింది. అంతేకాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని దేశ విదేశాలకు ఈమొక్క బాగా పాకింది. దీనిలో విటమిన్ %ఝ% ఎక్కువగా ఉంటటం వల్లన ఇది కంటి సమస్యలను నివారిస్తోంది. దీని ఆకులతో పశువుల మేతగాను, కోళ్లకు మేతగాను దీనిని వాడుతున్నారు. అంతేకాకుండా సలాడ్, సూప్ గా వాడుతున్నారు. చెకుర్మనీష్ మొక్క అన్ని రకాల నేలల్లో పెరుగుతుంది. ఇది కొంతవరకు నీడను తట్టుకోగలదు. కాండం కటింగ్ ద్వారా మరియు తాజా విత్తనాల ద్వారా కూడా వేస్తారు.

**వ్యవసాయంలో రక్షక పంటల ప్రాముఖ్యత.!**

ఈమొక్కలు వెంకటరామన్నగూడెం, హార్టీకల్చర్ రీసెర్చ్ స్టేషన్, డా. వై.యస్.ఆర్. హార్టీకల్చర్ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో మొక్కను రూ. 25/-కు విక్రయిస్తున్నారు. వరుస నుండి వరస దూరం 30 సెం.మీ. మరియు మొక్క నుండి మొక్క మధ్య దూరం 10-15 సెం.మీ ఉండాలి. ఒక మొక్కకు వార్షిక దిగుబడి 3 కిలోల ఆకులు మరియు హెక్టారుకు 30 టన్నుల ఆకులను సంవత్సరంలో పండించవచ్చు.

# వానాకాలంలో పశువుల్లో తర్వగా వచ్చే వ్యాధులు.!



పశువులకు సోకే వ్యాధుల్లో గొంతు వాపు ప్రమాదకరమైనది. ఈవ్యాధిని గురక వ్యాధి అని కూడా పిలుస్తారు. వర్షాకాలంలో పశువులకు సూక్ష్మజీవుల వలన సంక్రమిస్తుంది. ఇది పశువుల్లో తొలకరి వర్షాలు పడినప్పుడు కలుషితమైన నీరు మేత ద్వారా రోగనిరోధక శక్తి తగ్గి వ్యాధులు వ్యాధి బారిన పడతాయి. వర్షాకాలంలో వ్యాధి ఎక్కువగా దున్నలు గేదెలలో వస్తోంది. నీరసంగా ఉన్న పశువులకు వ్యాధి త్వరగా సోకుతోంది. పల్లపు ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచే ప్రాంతాలలో ఈవ్యాధి ఎక్కువగా వస్తుంది. ఇది అంటువ్యాధి ఇతర పశువులకు సోకుతుంది. ఈవ్యాధి పాడిపశులకు సోకితే రైతు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఈవ్యాధి పాశ్చరెల్లా ముల్లోసిడా అనే సూక్షజీవి వల్లన వస్తుంది. ఈ సూక్ష్మజీవి ప్రధానంగా ఉష్ణ దేశాల్లో వ్యాపించి ఉంటుంది.

**పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా వ్యాధి**

రాష్ట్రంలో ఈసూక్ష్మజీ వ్యాప్తి చెందినందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున తగు జాగ్రత్తగా వ్యవహరించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రాంతాలలో పాడి గేదెలు ఆవులు వ్యాధి బారిపడినట్లు చెప్తున్నారు. ఎనిమిది నెలల నుంచి రెండేళ్లలోపు ఉన్న పశువులకు వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గొంతు వాపు వ్యాధి బారిన పశువులను మిగతా పశువులతో కలిపి ఉంచితే వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఒకే పాకలో ఉంచకుండా వాటిని వేరు చేయాలి. వ్యాధి సోకిన పశువు తిన్న గడ్డిని ఆర్యోగ్యకరమైన పశువు తిన్నడం వల్లన ఈవ్యాధి సోకే ఆవకాశం ఉంటుంది. వ్యాధి సోకిన పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి పశువులను రవాణా చేసినప్పుడు వ్యాధి సోకుతుంది.

**భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!**

**ప్రతి ఏటా టీకాలు వేయించాలి..**

వ్యాధికారక సూక్ష్మజీవులు పశువుల శరీరంలోనికి ప్రవేశించిన రెండు నుంచి ఐదు రోజుల్లోపు వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. జర్వం తీవ్రత 14 డిగ్రీల వరకు ఉంటుంది. చర్మం వదులుగా ఉన్న చోట ద్రవం చేరి గొంతు బాగా ఉబ్బి ఉంటుంది. చేతితో గట్టిగా ఒత్తితే గుంట మాదిరిగా ఏర్పడుతోంది. కళ్ళ నుంచి నీరు ముక్కు నుంచి ద్రవం కారుతోంది. పశువులకు శ్వాస తీసుకోవడం కష్టం అవుతుంది. ముక్కు నుంచి రసపూరితమైన ద్రవాలు కారుతూ ఉంటాయి. ఊపిరితిత్తులు శ్వాస వాహికలో పుండ్లు ఏర్పడి చీము చేరుతోంది. విపరీతంగా దగ్గు వస్తోంది. పశువు ఆయాస పడుతూ శ్వాస పిలుస్తోంది. శ్వాస మరీ కష్టమై నాలుక బయటకు తీస్తోంది. ఒక్కోసారి వ్యాధి సోకిన పశువు లక్షణాలు 24 గంటల్లోపు మృత్యువాత పడే అవకాశం ఉంటుంది. ప్రయోగశాలలో రక్త పరీక్ష చేయించి బైపోలర్ గ్రామ్ నెగిటివ్ బ్యాక్టీరియాని గుర్తించడం వలన వ్యాధిని నిర్ధారిస్తారు. పశువు చనిపోయిన తర్వాత శవపరీక్ష చేసి కూడా వ్యాధిని నిర్ధారించవచ్చు. వర్షాకాలం ముందు జూన్, జూలైలో పశుసంవర్ధక శాఖ ప్రభుత్వం వారు ఉచితంగా అందించే వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. ఆతర్వాత ప్రతి ఏటా వ్యాధి నివారణ కోసం టీకాలు వేస్తూ ఉండాలి.

## వేరుశనగ కాయలను నిల్వఉంచేటప్పుడు

# రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు.!



భారతదేశంలో పండించే ముఖ్యమైన నూనగింజల్లో వేరుశనగ ప్రధానమైనది. ప్రస్తుతం అనేక ప్రాంతాలలో వేరుశనగ కోతలు ప్రారంభమైనాయి. కొన్నిచోట్ల వేరుశనగ కోతలు పూర్తయ్యాయి. కోతలు పూర్తయిన తర్వాత సరైన జాగ్రత్తలు పాటిస్తేనే ఈవిత్తనాన్ని రాబోయే ఖరీఫ్ లో విత్తనం కోసం వాడుకోవచ్చు. లేదంటే విత్తనం పుచ్చు పట్టి పనికి రాకుండా పోతుంది.

ఈబాధల నుండి విముక్తి పొందాలంటే రైతులు వేరుశనగ కోతలు మొదలుకొని నిల్వ చేసేంతవరకు తగు జాగ్రత్తలు పాటించాలి. వేరుశెనగను 70- 80% మొక్కల ఆకులు, కొమ్మలు, పసుపు వర్ణం గా మారి, కాయ డొల్ల లోపలి భాగం నిలువుగా మారినప్పుడు కోయాలి. కోత సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి.

**కోత తర్వాత జాగ్రత్తలు**

కోసిన పంటను తగిన తేమ వచ్చేవరకు మొక్కనుండి కాయలు వేరు చేయుటకు ముందు ఎండబెట్టాలి. ఇది రెండు విధాలుగా చేయవచ్చు, కాయలు పైభాగానికి వచ్చినట్లు వేరుశనగ మొక్కలను చిన్న చిన్న కుప్పలుగా వేయాలి.

లేదా మొక్కలను కర్రలకు కట్టి కాయలు పక్కకు వచ్చేటట్లు చేసి ఎండబెట్టవచ్చు. కాయలలో ఎక్కువ తేమశాతం ఉండే ఎండలో ఆరబెట్టకుండా తేమని 7-8 శాతానికి తీసుకురావాలి. ఇందుకుగాను వేడి గాలిని వదిలి పరికరాన్ని ఉపయోగించడం వలన కాయలను ఎక్కువ ఎండలో ఎండబెట్టుకోకుండానే తేమను తగు శాతానికి తీసుకురావచ్చును. కాయలను కదిలిస్తే ఘళ్ళుమని శబ్దం వచ్చినప్పుడు కాయలు బాగా ఎండినట్లు అర్థం.

**వేరుశనగలో రసం పీల్చు పురుగుల సమగ్ర యాజమాన్యం.!**

కాయలు పూర్తిగా ఎండక ముందే వర్షం వస్తే, వర్షం ఆగిన తర్వాత కాయలు మరల ఎండబెట్టాలి. లేదంటే శిలింద్రం త్వరగా ఆశిస్తోంది. రబీ కాలంలో పీకేటప్పుడు వాతావరణ ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువగా ఉంటుంది.

అలాంటప్పుడు కాయలను నేరుగా ఎండలో ఆరబెట్టకూడదు. నీడలో అరబెట్టాలి. ఎండబెట్టేటప్పుడు వేరే రకాల కాయలు కలవకుండా చూసుకోవాలి. విత్తనం కోసం ముదిరిన కాయలను నిల్వ చేసుకోవాలి.

**గాలి వెలుతురు బాగా ఉండాలి.**

కాయలను నిల్వ చేయడానికి శుభ్రమైన లోపల పాలిథీన్ లైనింగ్ ఉన్న గోనెసంచులను వాడాలి. కాయలను నింపిన సంచులను గాలి వెలుతురు బాగా ఉన్న గదిలో ఉంచాలి. బస్తాలను నేరుగా నేలపై పెట్టకుండా ఒక అడుగు ఎత్తు చెక్క బల్లను పరిచి వాటి మీద మూటలను ఒకదానిపై ఒకటి పది బస్తాలు చొప్పున ఒక వరుసలో ఉంచాలి. కాయలు ఎక్కువ కాలం మొలకెత్తే శక్తిని కోల్పోకుండా ఉండాలంటే నిల్వ చేసే ఉష్ణోగ్రత తక్కువ ఉండాలి కాయలను నెలకొకసారి పరిశీలించి పురుగు ఉధృతిని బట్టి క్రిమిసంహారక మందులను కొట్టాలి.

# ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యం కూడా.!



ఏ పంట వేసిన కేవలం జీవనోపాధి కోసం మాత్రమే, ఏ ఆహారం తీసుకున్నా ఆరోగ్యం కోసం మాత్రమే. ఆరోగ్యమే ఆనందం. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి పునాది మాత్రం రసాయన రహిత సేంద్రియ పంటలే. హరిత విప్లవం నుంచి నేటి వరకు ప్రపంచాన్ని పట్టి పీడించే రసాయన పద్ధతులపై క్రమంగా విముఖత పెరుగుతుంది. ప్రపంచమంతా నేడు సేంద్రియ జపం చేస్తోంది. సకల అనర్థాలకు మూలమైన రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా ఉంటూ ప్రకృతి పర్యావరణ విధానాలకు ఆదరణ చూపుతున్నారు. రసాయనక సాగులో ఉన్న లోపాలను గుర్తించి ప్రకృతి బాట పట్టిన రైతులు ఎందరెందరో. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఆరోగ్య సంక్షోభం, అనార్యోగం. కాలుష్యం అనేది నాణ్యమైన ఆహార ఉత్పత్తుల కొరత వంటి అంశాలు ఎంతో మందిని ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్నాయి.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

జనాభా వేగంగా పెరుగుతుంది. జనాభా ఆహార అవసరాలు తీర్చేందుకు పెద్ద ఎత్తున ఆహార పంటల సాగు చేస్తున్నారు. అయినా ఒక్కసారి వరదలు, కరువు, చీడపీడల వల్ల పంట నష్టం తప్పడం లేదు. ఇలాంటి సమయంలో కూరగాయలు, ధాన్యం ధరలు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారు. అనారోగ్యాలకి కారణమయ్యే మందుల పంటలు వద్దనుకునే వారికి పరిష్కారం మిద్దె తోట. ఇది ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యానికి వరం కూడా. ఒకప్పుడు చిరు దివ్వెగా మొదలైన మిద్దెతోట నేడు కాంతి పుంజమై ప్రకాశిస్తోంది. నగరవాసులు అంతా ఒకర్ని చూసి మరొకరు స్ఫూర్తి పొంది మిద్దె తోటలను విస్తరింప చేస్తున్నారు.తోట పని మాకు చేత కాదు, మావల్ల కాదన్న వారు కూడా మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. నేడు ప్రతి నగరంలో డాబా సేద్య దారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. సొంతింటి పంటకు మించిన మాధుర్య వంట లేదంటే పంటలు పండిస్తున్నారు. ఇంటికి కావాల్సిన పండ్లు కూడా పండిస్తూ ఇంటి పంట రుచులు ఆస్వాదిస్తున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వేసే మిద్దె తోటలు ఇప్పుడు పట్టణాలకు కూడా పాకాయి. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఆకుకూరలు, పండ్లతోటలు వేస్తూ లాభాలు పొందడమే కాకుండా ఆరోగ్యాన్ని పొందుతున్నారు.

**డాబాలపై సేంద్రియ సాగు**

కూరగాయలు కొనడానికి అయ్యే ఖర్చులు తగ్గించుకోవడం, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెరటి తోటల పెంపకమే మార్గం. పట్టణ ప్రాంతాలలో పోషక పదార్థాల నిచ్చే కూరగాయలను పెంచి అందరికి ఆదర్శం అవుతున్నారు. పెరుగుతున్న జనాభాను, పోషకాహార లోపాన్ని, కూరగాయల ధరలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తాజా కూరగాయల్ని, ఆకుకూరల్ని, పండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు ఇంటి దివ్యవరం. పెరటి తోటల పెంపకం%ా% డాబా పైన సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను పండించుకొని తాజా ఆహారాన్ని కొంతవరకు పొందవచ్చు.

గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లోని డాబాలపై సేంద్రియ సాగు ద్వారా టి అవసరాలకు సరిపడే కూరగాయలు పండించుకోవచ్చు. అంతే కాదు ఖాళీ స్థలం ఎక్కువగా ఉంటే లక్షల్లో ఆర్జించవచ్చు. టెర్రస్ గార్డెన్ గురించి చాలా మందికి తెలుసు. కానీ భవనాలపై చిన్న చిన్నగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇంటిల్లిపాదికీ కావాల్సిన కూరగాయలు పండ్లు పండించుకోవచ్చు. ఎలాంటి పురుగు మందులు, రసాయనాలతో పనిలేకుండా సేంద్రియ పద్ధతిలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులను తీయవచ్చు. కేవలం వ్యవసాయ పొలాల్లోనే కాదు, ఖాళీ జాగాలో, ఇంటి పైకప్పు పైన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు సాగు ద్వారా ధరలను కూడా నియంత్రించవచ్చని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇంటి పైకప్పుపై కనీసం వంద చదరపు అడుగుల స్థలంలో కూడా ఏటా 300 కిలోల కూరగాయల దిగుబడి తీయవచ్చని పరిశోధనల ద్వారా తేలింది.

**వ్యవసాయ భూములపై ఒత్తిడి తగ్గించాలి**

పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను తీర్చేందుకు సాగు భూములపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో భూములు సారాన్ని కోల్పోతున్నాయి. మరోవైపు పట్టణాలు వేగంగా విస్తరించడంతో సాగు భూమి తగ్గిపోతుంది. వీటికి తోడు ఎల్ నినో, లానినో ప్రభావంతో వరదలు, కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వీటిని అధిగమించి ఆహార అవసరాలు తీర్చుకోవాలంటే పెరటి సేద్యం, మిద్దె సేద్యం తప్పనిసరి, పట్టణాల్లో, గ్రామాల్లో ఏ కొద్ది ఖాళీ స్థలం ఉన్న అందులో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేసుకోవాలి.

ఖాళీ స్థలాలు అందుబాటులో లేకుంటే ఇంటి పై కప్పులపై కూరగాయల సాగు చేపట్టవచ్చు. విశ్రాంత ఉద్యోగులు, గృహిణులే కాదు, వారాంతంలో ఉద్యోగులు గార్డెన్ లో పని చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు, ఇంటికి కావాల్సిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు పండించుకోవచ్చు. ఎక్కువ ఖాళీ స్థలం, ఇంటి పై కప్పు అందుబాటులో ఉంటే నెలకు కనీసం రూ.10 వేల నుంచి లక్షల్లో ఆర్జించవచ్చు.

**పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు**

పట్టణాల్లో నివసించే వారికి గ్రామాల్లో లాగా అంతగా ఖాళీ స్థలం ఉండదు. అయితే ఉన్న స్థలంలోనే పెరటి తోటల పెంపకాన్ని చేపట్టవచ్చు. దీనివల్ల ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు, రసాయనాల ప్రభావం లేని కూరగాయలను పొందవచ్చు. పరిసరాల ప్రాంతాల్లో ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు చేస్తున్నారు. కూరగాయల పెంపకం పై బడి పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు పిల్లలు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే కూరగాయలను పండించవచ్చు.

**ఏడాది పొడవునా కల్తీ లేని కూరగాయలను తినవచ్చు.**

రోజురోజుకు కూరగాయల రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో పెరటి తోట సాగు విధానం అందరికీ అనుకూలంగా ఉంటుంది.. పెరటి తోటల పెంపకంలో ఎట్టి పరిస్థితిలోనూ విషపూరితమైన రసాయన మందులు వాడరాదు. పెంపకంలో చిన్న చిన్న పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడి తో పాటు నాణ్యమైన కూరగాయలను పొందవచ్చు.పెరటి తోటల పెంపకం వలన ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఏడాది పొడవునా కూరగాయలు పొందవచ్చు.కల్తీ లేని కూరగాయలను ఇంట్లోనే తక్కువ ఖర్చుతో పొందవచ్చు. అధిక పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు లభిస్తాయి..కుటుంబ సభ్యులకు, చిన్న పిల్లలకు మొక్కల పై ఆరోగ్యం పైన పోషక విలువలు కలిగిన ఆహార నియమాలపై అవగాహన పెంచవచ్చు. పెరటి మొక్కల పెంపకం వలన మానసిక ఉల్లాసమే కాక, శారీరక వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుంది.

**అసలు ఏం చేయాలి**

సాగుచేసే పెరటి తోటల విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలి. ముందుగా పశువుల ఎరువు వేసి నేలను చదును చేయాలి. తర్వాత పాదులు తీసుకుని విత్తనాలను సరైన దూరంలో విత్తుకోవాలి. విత్తిన వెంటనే తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. ఐదారు రోజులకు ఒకసారి నీటి తడులు ఇవ్వాలి. వేడి వాతావరణం లేకుండా చూసుకోవాలి. ఎప్పటి కప్పుడు కలుపు సమస్య లేకుండా ఎండ, సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. తోటలకు నీటి వసతి దగ్గర ఉండే విధంగా చూసుకోవాలి. విత్తనాలు విత్తేటప్పుడు సరైన దూరం పాటించాలి.టమాటా మొక్కలు నాటిన వెంటనే కర్రలతో లేదా స్టేకింగ్‌తో ఊతం ఏర్పాటు చేయాలి. జాతి కూరగాయలైన కాకర, బీర, సొర వంటి వాటికి పందిర్లు పాకించాలి. ఇంటి పైకప్పుపై నేరుగా మట్టి పోసి సాగు చేయడం సాధ్యం కాదు. అందుకే కుండీలు ఏర్పాటు చేసుకోవాలి. లేదా పాలిథిన్ షీట్ కవర్ వేసుకుని చిన్ని చిన్న గదులు తయారు చేసుకోవాలి. వర్షపు నీరు, మొక్కలకు పోసిన నీడి తడి ఇంటి పైకప్పుకు చేరకుండా జాగ్రత్తలు పాటించాలి. ఇంకా కొంచెం పెట్టుబడి పెట్టగలిగితే షేడ్ నెట్, పాలీహౌస్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలాంటి ఏర్పాట్లు చేసుకుంటే ఏడాదంతా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు దిగుబడి తీయవచ్చు. మీ ఇంటి అవసరాలకే కాదు. మీ కాలనీ లోని అందరి అవసరాలు తీర్చవచ్చు. డబ్బు కూడా సంపాదించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో టెర్రస్ గార్డెన్ చేసే వారికి రాయితీపై పరికరాలు కూడా అందజేస్తున్నారు.

## ఎడిటోరియల్

# 'ఇంటర్నెట్' స్రవంతిలో గ్రామీణం




స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరగడంతో ఇంటర్నెట్ వినియోగం కూడా గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించింది.2022 సెప్టెంబర్‌లో గ్రామీణ భారతంలో ఇంటర్నెట్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 32.3 కోట్ల వరకు ఉండగా, 2024 మార్చి నాటికి 39.8 కోట్ల వరకు పెరిగింది. అంటే 16% పెరిగిందని స్పష్టమవుతోంది. చాలా మంది వినియోగదరులు ఆన్‌లైన్ గేమింగ్, ఎంటర్‌టైన్‌మెంట్, సోషలైజింగ్ కోసం ఇంటర్నెట్‌ను వినియోగిస్తున్నారు. దేశం మొత్తం మీద ఇంటర్నెట్ వినియోగదారులు 2022 సెప్టెంబర్ నాటికి 81.5 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి 95.4 కోట్లకు చేరుకున్నారు. ఇదే కాలంలో రూరల్ సబ్‌స్క్రైబర్ల వాటా 40% నుంచి 42 % పెరగ్గా అర్బన్ ఏరియాల్లోని ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 50.7 కోట్లు నుంచి 55.6 కోట్లుకు అంటే 9.6% పెరిగింది.రూరల్ ఇంటర్‌నెట్ సబ్‌స్క్రిప్షన్లలో ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర ముందంజలో ఉన్నాయి. ది ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐఎఎంఎఐ) 2023 నివేదిక ప్రకారం దేశంలో దాదాపు రూరల్ ఏరియా నుంచి 24.5 కోట్ల సబ్‌స్క్రైబర్లతో కలుపుకుని మొత్తం 43.8 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లు ఆన్‌లైన్ గేమింగ్ కోసం ఇంటర్నెట్ వినియోగిస్తున్నారని తేలింది. దాదాపు గ్రామీణ భారతంలోని 37.5 కోట్ల మంది కలుపుకుని మొత్తం 70.7 కోట్ల మంది ఒటిటి ( వీడియో, ఆడియో) కంటెంట్‌ను ఇంటర్నెట్ ద్వారా వినియోగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని 29.9 కోట్ల మంది సోషల్ మీడియా కోసం ఇంటర్నెట్‌ను వినియోగిస్తుండగా, 31.7 కోట్ల మంది కమ్యూనికేషన్ కోసం వినియోగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నేర్చుకోడానికి ఇంటర్నెట్‌ను వినియోగించేవారిలో 5 కోట్ల మంది ప్రయత్నం వట్టి పనికిమాలినదిగా ఉంటోంది.గ్రామీణ ప్రాంతాల్లో మాల్స్, సినిమాలు, ఇతర వేదికలు వంటి ఎంటర్‌టైన్‌మెంట్ అవకాశాల అనుసంధానం లోపిస్తోంది.స్థానిక భాషల కంటెంట్‌ను కల్పించే మొబైల్‌లోని ఒటిటి ప్లాట్‌ఫారమ్స్ సమీప నగరాల్లోని ప్రధాన స్రవంతి భాషల కంటెంట్ కన్నా మరింత ఆకర్షణీయంగా ఉంటోంది. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ ఎంటెర్‌టైన్‌మెంట్ కుటుంబాల వారీగా షేర్ చేసుకోవచ్చని ఎవరైనా గుర్తించగలుగుతున్నారు. అదే అర్బన్ ఏరియాలకు దూరంగా ఉంటోంది. యూ ట్యూబ్ ఆధిక్యత కారణంగా ఇంటర్నెట్ ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో రూరల్ సబ్‌స్క్రైబర్ల వినియోగం అత్యధికంగా ఉంటోందని ముంబైలోని కెజె సోమైయా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ రామ్‌కిషన్ వై. పేర్కొన్నారు.సోషల్ మీడియాలో అత్యధిక ప్రజాదరణ పొందుతున్న స్పోర్ట్ సెలబ్రెటీస్ వంటి రూరల్ సెలబ్రెటీస్ ఇంటర్నెట్ ద్వారా కనిపిస్తుండటం గ్రామీణ ప్రాంతాల ఇంటర్నెట్‌లో ఎక్కువగా ఆదరణ పొందుతోంది. ఆమేరకు అత్యధిక వినియోగ రేట్లు చెల్లించడమవుతోంది. ఆన్‌లైన్ ఎంటర్‌టైన్‌మెంట్ అనుసంధానం, సమర్థత, సాంస్కృతిక ఔచిత్యం, ఇవన్నీ గ్రామీణ భారతంలో ఇంటర్నెట్ విశేష వినియోగానికి దోహదంచేస్తోంది. దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ వాడకం గణనీయంగా పెరిగింది. కొవిడ్ మహమ్మారి విజృంభించిన సమయంలో వర్క్‌ఫ్రంహెూ, ఆన్‌లైన్ విద్యకు అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. ఈ నేపథ్యంలో గత రెండేళ్లలోనే గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ వినియోగం దాదాపు 500 శాతానికి పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. పల్లెప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలు చేరువచేసేందుకు కేంద్ర ప్రభుత్వం 'భారత్‌నెట్ ప్రాజెక్టును చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులోని వైఫై విభాగంలో 2021 ఆగస్టు నాటికే 13 లక్షల మంది వినియోగదారులు నమోదయ్యారు. అలాగే 2021 డిసెంబర్ నాటికి 20 లక్షల మంది బ్రాడ్ బ్యాండ్ ద్వారా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు పొందగలరని ఆనాడు అంచనా వేయడమైంది. భారత్‌నెట్ ప్రాజెక్టులో భాగంగా బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లు (ఫైబర్ టు హెూం ), వైఫై హాట్‌స్పాట్‌ల ఏర్పాటు, నిర్వహణను ప్రభుత్వ కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్‌సీ) చూసుకుంటాయి. ఈ ప్రాజెక్టు తొలి విడతలో భాగంగా 1.15 లక్షల పంచాయతీలకు కనెక్షన్లు ఇవ్వాల్సి ఉండగా, 2021 వరకు 98 వేలకు ఇచ్చారు. మరోవైపు 2021 జూన్ నాటికి ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న పంచాయతీలు కలిపి 13 వేల టెరాబైట్ల డేటా వినియోగించడం గమనార్హం. 2020లో ఇది ఆరువేల టెరాబైట్లు ఉండగా, 2019లో 300 నుంచి 400 మధ్య ఉంది.

# మహిళా ఓటర్ల కటాక్షమే కీలకం



ఎప్పుడు ఎన్నికలు జరిగినా మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకుంటేనే సులువుగా విజయం సాధించవచ్చున్న నమ్మకంతో పార్టీలు పథకాలు రూపొందిస్తున్నాయి. నెలనెలా వారికి నేరుగా నగదు అందే విధానాలు ఆలోచిస్తున్నాయి. గతంలో జరిగిన ఎన్నికల ఫలితాలను విశ్లేషించగా ఆయా అభ్యర్థుల విజయాల వెనుక మహిళా ఓట్ల శాతమే కీలకమవుతోంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 5న జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ఆమ్‌ఆద్మీ, కాంగ్రెస్, బిజెపి మహిళా ఓటర్లకు వరాలు ప్రకటించడం ఊపందుకుంటోంది. అప్‌డేట్ చేసిన ఢిల్లీ ఓటర్ల జాబితా ప్రకారం ఢిల్లీలో మొత్తం నమోదైన 1,55,24,858 ఓటర్లలో పురుషులు 84,49,645 కాగా, మహిళా ఓటర్లు 71,73,952 మంది వరకు ఉన్నారు. కొద్దిగా సంఖ్య తగ్గినా దాదాపు పురుషుల ఓటర్లతో సమానంగా మహిళా ఓటర్లు ఉన్నారు. అంటే గెలుపును నిర్ణయించే స్థాయిలో మహిళా ఓటర్లు ఉండడం గమనార్హం. మహిళా ఓటర్లు ఎవరికి గుత్తగోలుగా ఓట్లు వేస్తే వారికే అఖండ విజయం దక్కుతుందన్నది నిర్వివాదాంశం. ప్రస్తుతం ఢిల్లీలో ఆమ్‌ఆద్మీ ప్రభుత్వం మహిళలకు నెలనెలా రూ. 1000 వంతున నగదు పంపిణీ చేస్తోంది. రానున్న ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి వస్తే ప్రస్తుత సాయాన్ని రూ. 2100 వరకు పెంచుతామని హామీ ఇస్తోంది. బిజెపి కూడా మహిళలకు తాము నెలనెలా రూ. 2500 వరకు నగదు పంపిణీ చేయడానికి సిద్ధపడుతోంది. కానీ ఇంకా ప్రకటించలేదు. కాంగ్రెస్ సోమవారం నాడు (6.1.2025) మహిళలకు నెలనెలా రూ. 2500 వంతున ప్యారీ దీదీ యోజన పథకం కింద పంపిణీ చేస్తామని వెల్లడించింది. అయితే మహిళలకు నగదు పంపిణీ అన్నది ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. గత ఎన్నికల సమయాల్లోనూ మహిళలకు ఆయా పార్టీలు నగదు పంపిణీ పథకాలను ప్రకటించాయి. ఇటీవల మహారాష్ట్ర, జారండ్ రాష్ట్రాల్లో మహాయుతి, జెఎంఎం విజయానికి ఎన్నికల్లో ట్రంప్ కార్డ్‌గా మహిళల కేంద్రీకృత నగదు పథకాలు కీలకమయ్యాయి.ాంతో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు నేరుగా నగదు బదిలీతో మహిళలను ఆకర్షించే కళను నేర్చుకున్నాయి. ఇంకా గతంలోకి వెళ్లి చూస్తే మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్ 2021లో పశ్చిమ బెంగాల్‌లో లక్ష్మీర్ భండార్ పథకాన్ని ప్రారంభించింది. ఎస్‌సి/ఎస్‌టి కమ్యూనిటీకి చెందిన మహిళలకు నెలవారీ భత్యం రూ. 1200, మరి ఇతర వర్గాల మహిళలకు రూ. 1000 అందజేస్తామని ప్రకటించి విజయం సాధించింది. ఇప్పుడు అమలు చేస్తోంది. బిజెపి 2023లో మధ్యప్రదేశ్‌లో నెలకు రూ. 1250 ముఖ్యమంత్రి లడ్కీ బహన్ పథకాన్ని ప్రారంభించి భారీ మెజారిటీతో విజయం సాధించింది. 2024లో మహారాష్ట్రలో ముఖ్యమంత్రి మాజి లడ్కీ బహిన్ యోజనగా రూ.1500 నగదు అందించింది. ఎన్నికల ముందు మహాయుతి కూటమి తాము అధికారం లోకి వస్తే దీన్ని రూ. 2100 కి పెంచుతామని హామీ ఇచ్చి గెలిచారు. ఒడిశాలోని బిజెపి ప్రభుత్వం సుభద్ర పథకం ద్వారా ఏటా రెండు విడతల్లో రూ.10,000 అందజేస్తోంది. అదే విధంగా జారండ్ ముక్తి మోర్చా నేతృత్వం లో సంకీర్ణ ప్రభుత్వం గత సంవత్సరం ఆగస్టులో తన ముఖ్యమంత్రిసమ్మాన్ యోజనను ప్రారంభించింది. ప్రతి నెలా రూ.1000 అందిస్తోంది. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నెలా రూ. 2000 గృహలక్ష్మియోజన పథకం కింద అందజేస్తోంది. ఈ ఉచిత హామీలు ఓటింగ్ సరళిని ప్రభావితం చేయడాన్ని పరిశీలిస్తే%ా% 2023 డిసెంబరులో ఎవన్‌ఎస్‌బిఐ పరిశోధన అధ్యయనం ప్రకారం మధ్యప్రదేశ్‌లో లడ్కీ బెహనా పథకం వల్లనే అట్టడుగు మహిళల్లో ఒక శాతం ఓటింగ్ పెరిగిందని అంచనా. మహారాష్ట్ర, జార□ండ్ అసెంబ్లీల ఎన్నికల్లో, మహిళల క్యూలు పురుషుల క్యూల కంటే, చాలా పొడుగుగా కనిపించడం విశేషం. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో 2024 మేలో ఎస్‌బిఐ రీసెర్చి నివేదిక ప్రకారం మహిళా ఓటర్ల సంఖ్య 84.7 లక్షల కంటే ఎక్కువగా 93.6 లక్షలకు చేరుకుంది. భారత రాజకీయాలకు కొత్త 'సెంటర్ ఆఫ్ గ్రావిటీ'గా, ఉజ్వల యోజన, మాతృవందన యోజన, పిఎం ఆవాస్ యోజన, అనే మూడు మహిళా కేంద్ర పథకాలు ఉన్నాయి. ఇవి గ్రామీణ ప్రాంతాల్లో గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నాయని నివేదిక పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం, మహిళలకు నేరుగా నగదు బదిలీచేయడం వల్ల ఆయా రాష్ట్రాల్లో ఖజానాపై ఎంత భారం పడుతోందో వెల్లడైంది.రాష్ట్రాల ఆదాయంలో 311 శాతం ఖర్చవుతుందని తేలింది. ఎనిమిది రాష్ట్రాలకు (కర్ణాటక, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ, ఒడిశా) మొత్తం ఖర్చు రూ. 2.11 లక్షల కోటు కాగా, మహారాష్ట్ర తన లడ్కీ బహిన్ స్కీమ్ కోసం రూ. 46,000 కోట్లు కేటాయించింది. మధ్యప్రదేశ్‌లో లడ్కీ బెహనా పథకం అమలుకు 2025 ఆర్థిక సంవత్సరం కోసం రూ. 18,984 కోట్లు ఖర్చవుతాయని ముందుగానే ప్రతిపాదించారు. ఇది 2024లో కేటాయించిన రూ. 14,716 కోట్లతో పోలిస్తే 29% ఎక్కువ. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తన లక్ష్మీర్ భండార్ కోసం రూ. 14,400 కోట్లు కేటాయించింది. అంటే రాష్ట్ర ఆదాయం రూ. 2,36,251 కోట్లలో 6% దానికే వెచ్చిస్తోంది. కర్ణాటక గృహలక్ష్మిపథకానికి రూ.28,608 కోట్లు కేటాయించింది. ఇది 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయ వసూళ్లలో 11% వాటాను కలిగి ఉంటోంది. ప్రతి మహిళకు నెలకు రూ. 1000 ఇస్తున్న ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం తన ఆదాయంలో ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజనకు రూ. 2000 కోట్లు కేటాయించింది. ఇప్పుడు నెలనెలా రూ. 2100 వంతున మహిళలకు ఇవ్వడానికి నిర్ణయించడంతో ఒకవేళ గెలిస్తే రూ. 2000 కోట్ల కన్నా రెట్టింపు ఖర్చు చేయవలసి వస్తుంది. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా ఓట్ల కోసం ఉచిత హామీలపైనే పార్టీలు దృష్టి కేంద్రీకరిస్తున్నాయి.

# మరో మహమ్మారి వైరస్?



కరోనా మహమ్మారి విలయతాండవం సృష్టించి ఐదేళ్లు గడిచినా, ఇప్పటికీ ఆ పేరు వింటే చాలు వెన్నులోంచి వణుకు పుడుతుంది. ప్రపంచవ్యాప్తం గా ఈ మహమ్మారి వైరస్ లక్షలాది మందిని కబళించింది. దీని బారినపడి బతికి బట్టకట్టిన వారు ఉన్నా, దాని ప్రభావంతో ఇప్పటికీ పడరాని పాట్లు పడుతున్నారన్నది తోసిపుచ్చలేని నిజం. మళ్లీ అలాంటి వైరస్ ఒకటి వెలుగు చూసిందనీ, మానవాళిని తుదముట్టించేందుకు ముంచుకువస్తోందని తెలిస్తే ఎలా ఉంటుంది? ఇప్పుడా పరిస్థితి ప్రజానీకానికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది.

కరోనా వైరస్‌కు పుట్టినిల్లయిన చైనాలోనే హెచ్‌ఎంపివి అనే కొత్తరకం వైరస్ పుట్టి, విస్తృతంగా వ్యాప్తి చెందుతోందని, దీని బారినపడిన జనం వేల సంఖ్యలో ఆస్పత్రులలో చేరుతున్నారని సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా పోస్టవుతున్న వీడియోలను చూసి జనం బెంబేలెత్తిపోతున్నారు. ఈ వైరస్ తాజాగా బెంగళూరులోను, అహ్మదాబాద్‌లోను వెలుగుచూసిందన్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. బెంగళూరులోని ఒక ఆస్పత్రిలో ఎనిమిది నెలలు, మూడు నెలలు వయసున్న ఇద్దరు పసికందులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, హెచ్‌ఎంపివి జాడలు బయటపడ్డాయని ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. ఇండియాలోనే కాకుండా, అనేక దేశాల్లో జనావళి ఈ వైరస్ గురించి చర్చించుకోవడం, ఆందోళన చెందడం కొన్ని రోజులుగా జరుగుతోంది. ఇటీవల చైనాలోనూ, తాజాగా బెంగళూరు, అహ్మదాబాద్ నగరాల్లోనూ వెలుగు చూసిందని చెబుతున్న హ్యూమన్ మెటానిమో వైరస్ (హెచ్‌ఎంపివి) కోవిడ్ లా ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినదేమీ కాదు. దీని జాడలు 2001లోనే నెదర్లాండ్స్‌లో బయటపడ్డాయి. 2018లో ప్రపంచవ్యాప్తంగా ఆస్పత్రిపాలైన చిన్నారుల్లో మూడు నుంచి పది శాతం మంది హెచ్‌ఎంపివి బారిన పడినట్లు ఒక అధ్యయనంలో తేలింది. దీనిని బట్టి ఈ వైరస్ ప్రపంచానికి పాతదేనని స్పష్టమవుతోంది.అదిగో పులి అంటే ఇదిగో తోక అంటూ సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారహితంగా పోస్టులు పెట్టేవారి పుణ్యమాని హెచ్‌ఎంపివి పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగిపోతోంది. నిజానికి అనేక ఆసియా దేశాలకు ఇది శీతాకాలం. ఇన్‌ఫ్లూయెంజా, మైక్రోప్లాస్మా, నిమోనియా వంటి వ్యాధులు ప్రబలి, జలుబు, దగ్గు, ఇతర శ్వాసకోశ వ్యాధులతో జనం బాధపడటం సహజం. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలూ, పెద్దలూ త్వరితగతిన ఇలాంటి వ్యాధులకు లోనవుతూ ఉంటారు.

కోవిడ్ వ్యాప్తి చెందిన తొలినాళ్లలో అవగాహన లేమివల్ల ప్రజలను అప్రమత్తం చేయడంలోనూ, సరైన నిరోధక చర్యలు చేపట్టడంలోనూ జరిగిన జాప్యం లక్షలాదిమంది ప్రాణాలను బలిగొనడానికి కారణమైంది. ఈ నేపథ్యంలో మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని తెలిస్తే, ఆందోళన చెందడం సహజం. అయితే, గత ఏడాదితో పోలిస్తే తమ దేశంలో హెచ్‌ఎంపివి కేసులు తగ్గాయంటూ చైనా గణాంకాలతోసహా పేర్కొంటూ ఉండగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఇప్పటి వరకూ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించకపోవడాన్ని బట్టి హెచ్‌ఎంపివి అంత ప్రమాదకరమైన వైరస్ కాదని తెలుస్తోంది. ఈ సూక్ష్మక్రిముల బారిన పడినవారు కోవిడ్ లాగానే శ్వాసకోశ వ్యాధులకు లోనవుతారని తేలినా, ఇప్పటివరకూ దీనికి వ్యాక్సీన్ కనిపెట్టకపోవడం వైద్య ఆరోగ్య శాఖ ఉదాసీన వైఖరికి ఉదాహరణ. చైనాలో హెచ్‌ఎంపివి కేసులు పెరుగుతున్నట్లుగా వస్తున్న వార్తలపై తక్షణమే స్పందించి, ప్రపంచ ఆరోగ్య సంస్థను వివరాలకోసం అడగడం భారత ప్రభుత్వం అప్రమత్తతను తెలియజేస్తోంది.

దీనికి తోడు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ రంగంలోకి దిగి, జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించి, హెచ్‌ఎంపివి వ్యాప్తి, నివారణపై తీసుకోవలసిన చర్యల గురించి చర్చించింది. దేశవ్యాప్తంగా ఆరోగ్యశాఖాధికారులు పలు ప్రాంతాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నారు. బెంగళూరులో హెచ్‌ఎంపివి వైరస్ సోకిన ఇద్దరు పసికందుల్లో ఒకరు ఇప్పటికే ఆస్పత్రినుంచి డిశ్చార్జ్ కాగా, మరొకరిలో వ్యాధి తగ్గుముఖం పట్టిందన్న విషయం గమనార్హం. పైగా ఈ ఇద్దరికీ విదేశాల నుంచి వచ్చినవారివల్ల ఈ వైరస్ సోకలేదన్న ఆరోగ్య శాఖ ప్రకటనను బట్టి, కోవిడ్ మాదిరిగా హెచ్‌ఎంపివి ఇప్పటికిప్పుడు చైనా నుంచి దిగుమతైన వైరస్ కాదన్న సంగతి స్పష్టమవుతోంది.వ్యాధులవ్యాప్తి అంతగా లేనప్పటికీ గత కోవిడ్ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని హెచ్‌ఎంపివి వ్యాప్తిని అరికట్టేందుకు చైనా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోందని అక్కడి అధికార మీడియా వెల్లడించడం ఊరట కలిగించే విషయం.

ఏదిఏమైనా, హెచ్‌ఎంపివి వైరస్ జాడలు మన దేశంలోనూ బయటపడిన నేపథ్యంలో మరింత వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం అవసరం. వ్యాధి నిర్ధారణ కేంద్రాలను ఏర్పాటు చేసి, హెచ్‌ఎంపివి జాడ కనిపెట్టి, ఈ మహమ్మారిని మొగ్గలోనే తుంచేందుకు ప్రభుత్వాలు నడుం బిగించాలి. ప్రజలు తమ వంతు బాధ్యతగా స్వీయ రక్షణ చర్యలు చేపట్టడం అత్యంత ఆవశ్యకం.

# గురితప్పిన కత్తి




**విక్రమార్క చక్రవర్తి కుమారుడు కీర్తికేతుడు పరమలోభి. అతడి కుమారుడు విజయభాస్కరుడు.. తాతలా దయాపరుడు. తండ్రి విధించిన మరణశిక్ష నుంచి తప్పించుకుని తల్లితో కలిసి వెళ్తూ, దారిమధ్యలో కలభాషిణి అనే రాచకన్యను రక్షించాడు. ఆ యువతిని కాపాడినందుకు ఆమె తండ్రి ఇచ్చే బహుమానాన్ని నిగమశర్మ అనే బ్రాహ్మణునికి వచ్చేలా చేశాడు. ఆ తర్వాత, రత్నకూట నగరానికి చేరుకున్నాడు. అక్కడ రాజు ఇవ్వజూపిన బంగారానికి ఆశపడి, దేవభట్టు అనే బ్రాహ్మణ దంపతులు తమ కుమారుణ్నే బలివ్వబోయారు."అన్నా! చూశావా ఈ దారుణం. నా తండ్రి చివరికి నన్ను బలివ్వడానికి సిద్ధపడ్డాడు" అన్నాడు గుణసాగరుడు గోలుగోలున ఏడుస్తూ. విజయభాస్కరుడు అతణ్ని ఓదార్చాడు. దేవభట్టు ముందుకు వెళ్లి.. "అయ్యవారూ! నేను మీ కుమారునికి అభయమిచ్చాను. అతనికి బదులుగా నన్ను రాజుగారి దగ్గరికి తీసుకు వెళ్లండి. మీ కుమారుడినని చెప్పండి. నన్ను బలి ఇచ్చి, ఆ బంగారు విగ్రహాన్ని పొందండి" అన్నాడు.దేవభట్టుకు ఆశ్చర్యం, ఆనందం ముప్పిరిగొన్నాయి. అతడి భార్య ఈ పనికి ముందు ఒప్పుకోలేదు. కానీ, విజయభాస్కరుని పట్టుదల వల్ల ఆమెకూడా సరేనన్నది.**

చివరిలో విజయభాస్కరుడు ఒక షరతు పెట్టాడు. దానిప్రకారం.. 'రాబోయే బహుమతిలో సగభాగం గుణసాగరునికి ఇవ్వాలి. అతణ్ని కూడా మిగిలిన పిల్లలతో సమానంగా చూడాలి'. అందుకు దేవభట్టు దంపతులు ఒప్పుకొన్నారు. ఆ మరునాడు తల్లికి తెలియకుండా దేవభట్టు దంపతుల వెంట వెళ్లాడు విజయభాస్కరుడు. వాళ్లు ముగ్గురినీ తీసుకుని మర్రిచెట్టు వద్దకు వెళ్లాడు చంద్రావలోకుడు. అక్కడ విజయభాస్కరుణ్ని వెల్లకిలా పడుకోబెట్టి, కాళ్లూ చేతులను దేవభట్టు దంపతులు పట్టుకున్నారు. మరోక్షణంలో కత్తివేటు పడబోతున్నదనగా.. "ఆగు" అన్న అరుపు వినిపించింది. అప్పుడు ఆ బ్రహ్మరాక్షసుడు.. "రాజా! చూశావా.. ఆ దంపతులిద్దరి కన్నుల్లో చుక్కనీరు లేదు. పైగా వాళ్ల ముఖాలు ఆనందంతో వెలిగిపోతున్నాయి. నాకేదో అనుమానంగా ఉంది. ఈ కుర్రాడు వాళ్ల కొడుకేనా? సరిగ్గా కనుక్కో" అన్నాడు హుంకరిస్తూ. చంద్రావలోకుడు కత్తి ఝుళిపించాడు. దేవభట్టు దంపతులు గడగడ వణికిపోయారు. అప్పుడు విజయభాస్కరుడు కల్పించుకుని.. "అయ్యా! నన్ను కొడుకుగా భావించమని నేనే వాళ్లతో చెప్పాను. నేను స్వచ్ఛందంగానే బలి కావడానికి వచ్చాను. ఇందులో వారి తప్పేమీ లేదు" అని చెప్పాడు. "బలి కావడానికి స్వచ్ఛందంగా వచ్చావా? ఎవడవురా నువ్వు" అన్నాడు బ్రహ్మరాక్షసుడు విస్తుపోతూ. "నేను విక్రమార్క మహారాజుగారి మనవడిని. నాపేరు విజయభాస్కరుడు" చెప్పాడతను.

ఆ మాటలు వింటూనే బ్రహ్మరాక్షసుడు కూర్చున్న చోటునుంచి గబుక్కున లేచాడు. విజయభాస్కరుని ముందు సాగిలపడ్డాడు.

"దేవా! బేతాళుడు మా ఏలిక. ఆయనకు ప్రభువు విక్రమార్కులవారు. వారి మనుమలంటే.. మీరు మాకు పూజనీయులు. నా తప్పిదాన్ని మన్నించండి. ఈ చంద్రావలోకుడి వల్లే నాకు మీ దర్శనం కలిగింది. ప్రభూ! నాకు మీ పాదస్పర్శను అనుగ్రహించండి. దానివల్ల శాపవిమోచనం పొందుతాను" అని వేడుకున్నాడు.విజయభాస్కరుని పాదాలను తాకగానే బ్రహ్మరాక్షసుడు తేజోరూపాన్ని ధరించి, అక్కడినుంచి వెళ్లిపోయాడు.

అప్పుడు చంద్రావలోకుణ్ని ఉద్దేశించి.. "రాజా! మీరు చెప్పిన ప్రకారం ఆ బంగారు విగ్రహాన్ని ఈ దంపతులకు ఇప్పించండి" అన్నాడు భాస్కరుడు.

చంద్రావలోకుడు ఆనందంగా అంగీకరించాడు.

"కుమారా! నువ్వు మాకు మహోపకారం చేశావు. నాతోపాటు నా రాజ్యానికి వస్తే నిన్ను సోదరునిలా చూసుకుంటాను" అన్నాడు.

కానీ, ఆ ప్రతిపాదనకు విజయభాస్కరుడు అంగీకరించలేదు. దేవభట్టు ఇంటికి వెళ్లి, తన తల్లిని తీసుకుని ఆ రాజ్యంనుంచి నిష్క్రమించాడు. కొద్దిరోజుల ప్రయాణం తరువాత శోభావతి అనే పట్టణానికి చేరుకున్నాడు.

ఆ పట్టణాన్ని ఏలే యశస్కరుడు సహృదయుడు అని తెలుసుకుని, ఒకనాడు కొలువు కూటానికి వెళ్లాడు విజయభాస్కరుడు. అతని రూపురేఖలను గమనించిన ఆ రాజు.. "కుమారా! ఎవరు నువ్వు? నీది ఏ దేశం? నీ తల్లిదండ్రులెవ్వరు? ఏపని మీద ఇక్కడికి వచ్చావు?" అని ఔదార్యంతో ప్రశ్నించాడు.

అందుకు సమాధానంగా..

"నా పేరు విజయభాస్కరుడు. నేను క్షత్రియుణ్ని. ఒక కారణం చేత తండ్రికి దూరమై, నా తల్లితో కలిసి ఈ పట్టణానికి వచ్చాను. ప్రస్తుతం ఉద్యోగం కోరి మీ కొలువుకు వచ్చాను. నెలకు నూరు వరహాలు వేతనంగా ఇచ్చి, నీచపు పనులకు వినియోగించకుండా ఉంటే మీ కొలువులో ఉండగలను" అని విజయభాస్కరుడు చెప్పాడు.

"సరే.. నువ్వు కోరినంత వేతనం ఇస్తాను. నీకేం ఉద్యోగం ఇవ్వాలో తరువాత ఆలోచిద్దాం" అని అప్పటికి యశస్కరుడు కొలువు చాలించాడు.

ఆనాటినుంచి రాజోద్యోగులకు ఉచితమైన వేషాన్ని ధరించి, ప్రతిరోజూ కొలువుకు వెళ్లేవాడు విజయభాస్కరుడు. అతనికి ఏ పనీ చెప్పకుండా తన ఎదురుగా కూర్చోబెట్టుకునేవాడు యశస్కరుడు.

అలా కొంతకాలం గమనించిన తరువాత, విజయభాస్కరుని గుణశీలాలను గురించి యశస్కరుడు ఒక అంచనాకు వచ్చాడు. అంతఃపుర రక్షణాధికారిగా నియమిస్తూ ప్రకటన పత్రాన్నిచ్చాడు. విజయభాస్కరుడు బాధ్యతలు చేపట్టాడు. ఆనాటినుంచి అంతఃపురంలో భద్రత కట్టుదిట్టం అయింది. కొద్దిరోజులు అంతా బాగానే గడిచింది.

యశస్కరునికి ముగ్గురు రాణులు ఉన్నారు. మూడురోజులకు ఒకరి వద్ద చొప్పున రాజు తన భార్యలతో గడుపుతుంటాడు. విజయభాస్కరుని రాక తరువాత అంతఃపురంలో పోతుటీగకు కూడా ప్రవేశం లేకుండా పోయింది. స్త్రీలకు సైతం రాకపోకలు సాగించాలంటే అనుమతి తప్పనిసరి అయింది.

యశస్కరుని చిన్నభార్య పేరు మంజువాణి. ఆమెకు సుముఖుడనే మంత్రితో సంబంధం ఉండేది. భర్త తన వద్దకు రానిరోజుల్లో సుముఖుణ్ని రహస్యంగా తనవద్దకు రప్పించుకునేది. కానీ, విజయభాస్కరుని వల్ల మంజువాణి ప్రేమ కలాపాలకు ఆటంకం ఏర్పడింది.దాంతో ఒకరోజు సుముఖుడు స్త్రీవేషం ధరించి, కొన్ని నకిలీ పత్రాలు తయారుచేసి.. అతికష్టం మీద మంజువాణి వద్దకు వెళ్లాడు. తెల్లవారుజామున మళ్లీ స్త్రీవేషంలోనే తిరిగి బయటికి వెళ్లడానికి ప్రయత్నించబోతే.. "తెల్లవారే వరకు బయటికి వెళ్లడానికి ఎవరికీ అనుమతి లేదు" అని విజయభాస్కరుడు అడ్డుకున్నాడు.

అప్పుడు మంజువాణి కలగచేసుకోవాల్సి వచ్చింది. స్వయంగా తానే విజయభాస్కరుడు ఉండేచోటుకు తరలివచ్చి, మంత్రిని ఎలాగో బయటికి పంపగలిగింది. కానీ, విజయభాస్కరుడి రూపలావణ్యాలను చూసేసరికి ఆమెకు కన్ను చెదిరిపోయింది. ఆ రోజంతా ఆమెకు మనసు మనసులో లేదు. రాత్రివేళ పనేమీ లేకపోయినా విజయభాస్కరుడు ఉన్నచోటుకు వెళ్లి, ఏదో ఒకటి కల్పించుకుని మాట్లాడటం మొదలుపెట్టింది. రెండర్థాలు వచ్చే మాటలతో అతణ్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నించింది. కానీ, అనుభవ లేమితో విజయభాస్కరుడు ఆమె చెప్పేది సరిగా అర్థం చేసుకోలేకపోయాడు.

"అతడికి ముల్లోకాలనూ మోహింప చేయగలిగిన సౌందర్యం ఇచ్చిన బ్రహ్మదేవుడు.. కాస్తంత రసికత్వాన్ని కూడా ఇచ్చి ఉంటే నాకీ పాట్లు లేకపోవును కదా!" అన్నది రాణి.. దాసిముందు గోడు వెళ్లబోసుకుంటూ.

"మాటలతో లాభం లేనప్పుడు క్రియలోకి దిగడమే!" అని సలహా చెప్పింది దాసి.ఆమె సలహాను అనుసరించి మరునాటి రాత్రి, విజయభాస్కరుడు కత్తి చేతబట్టుకుని పహరా కాస్తుండగా వెనుకనుంచి వెళ్లి అతణ్ని కౌగిలించుకుంది మంజువాణి. విజయభాస్కరుడు అతిప్రయత్నం మీద ఆమె పట్టు విడిపించుకున్నాడు.

"ద్రోహురాలా! ఎంత పనిచేశావు? నిన్నేం చేసినా పాపం లేదు" అంటూ కత్తి ఎత్తి.. చంపడానికి చేతులురాక దాన్నక్కడే పడేసి విసవిసా వెళ్లిపోయాడు.

కామం తీరకపోతే క్రోధం ఆవేశిస్తుంది. అటువంటి క్రోధం మానవుణ్ని మూఢుణ్ని చేస్తుంది. మంజువాణి అనాలోచితంగానే కిందపడ్డ కత్తిని చేతిలోకి తీసుకుంది. వెళ్లిపోతున్న విజయభాస్కరునిపైకి విసిరింది.

ఆమె దురదృష్టం.. కత్తి గురి తప్పింది. వెనుకవాటున కత్తి వస్తున్నదని గమనించని విజయభాస్కరుడు ముందుకు వెళ్లిపోయాడు. మంజువాణి మందిరంలో దూరడానికి అక్కడే కాచుకుని కూర్చున్న సుముఖుడి గుండెల్లో దిగింది ఆ కత్తి. ఆ దృశ్యం చూసి, మంజువాణి మ్రాన్పడిపోయింది. ఆమె దాసి రంగప్రవేశం చేసి.. మంత్రి సుముఖుని మృతదేహాన్ని ఎత్తి కందకంలో పడదోసింది. ఆ తతంగమంతా పూర్తయ్యేసరికి తెల్లవారింది.

అప్పుడు యశస్కరుని వద్దకు వెళ్లి..

"మహారాజా! విజయభాస్కరుడు చేసిన దుష్కృత్యం చూశారా? మహారాణిగారిపై అత్యాచారం చేయబోయాడు. మాకేం చేయాలో తోచక, మంత్రి సుముఖులవారికి కబురు చేశాం. అతగాడు ఆయనతో ఘర్షణ పడుతున్నాడు. ఏం చేస్తాడో ఏమో.. మీరే కాపాడాలి" అన్నది దాసి.

యశస్కరుడు పరుగు పరుగున వచ్చాడు. అక్కడ ఎవరూ లేరు. ఇంతలో భటులు వచ్చి.. 'సుముఖుల వారి శవం కందకంలో తేలుతున్నది' అని వార్తను అందించారు. దాంతో కోపోద్రిక్తుడైన రాజు సూటిగా విజయభాస్కరుని ఇంటికి వెళ్లాడు. అప్పటికే తన తల్లితో కలిసి, ఆ రాజ్యం విడిచిపెట్టి పోవడానికి సిద్ధమవుతున్న భాస్కరుణ్ని బంధించాడు. జరిగిన సంఘటనపై విచారణ చేపట్టాడు. తన కళ్లముందే దాసి చెప్పిన సాక్ష్యాన్ని విన్న విజయభాస్కరుడు నిశ్చేష్టుడయ్యాడు.

"దీనికి నీ సమాధానం ఏమిటి? నువ్వు నేరం చేయలేదని నిరూపించుకోగలవా?" అన్నాడు యశస్కరుడు.

తను నిరపరాధినని నిరూపించే సాక్ష్యమేదీ లేదు. 'సుముఖుడు ఎలాగూ చనిపోయాడు. ఇకనుంచైనా మంజువాణి బుద్ధి తెచ్చుకుని తన ప్రవర్తన చక్కదిద్దుకుంటే అంతే చాలు!' అనుకున్నాడు విజయభాస్కరుడు. రాజు అడిగినదానికి సమాధానం చెప్పకుండా మౌనం దాల్చాడు. "ఇతడు మౌనంగా ఉండటాన్ని బట్టి నేరం చేసినట్లు తెలుస్తున్నది. ఈ తప్పునకు సరైన దండన ఉరిశిక్ష" అని తన అభిప్రాయం చెప్పాడు న్యాయ మంత్రి.

కానీ, యశస్కరునికి మనసు ఒప్పలేదు.

"ఇతడి ముఖంలో ఎక్కడా అపరాధభావం లేదు. నేరం చేసి ఉంటాడంటే అంగీకరించ లేకపోతున్నాను. ప్రత్యక్ష సాక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకుని, ఇతడికి ద్వీపాంతరవాస శిక్ష విధిస్తున్నాను" అని తీర్పు చెప్పి, సింహాసనం నుంచి పైకి లేచాడు యశస్కరుడు. బంధితుడైన విజయభాస్కరుణ్ని భటులు సముద్రతీరానికి తీసుకుపోయి ఓడ ఎక్కించారు.

అన్నెంపున్నెం ఎరుగని తన కుమారునికి అంతటి శిక్షపడిందని తెలిసి చారుమతీదేవి కన్నీరు మున్నీరుగా విలపించసాగింది.

ఆ రాత్రికి యశస్కరునికి నిద్రపట్టలేదు. మారువేషం ధరించి పట్టణంలో తిరుగాడసాగాడు. ఒక ఇంటి అరుగుమీద కూర్చుని ఉండగా లోపలినుంచి వినిపించిన ఆ ఇంటివారి మాటలు అతణ్ని ఆలోచనలో పడేశాయి.


"ఆ పిల్లవాణ్ని శిక్షించడం అన్యాయం" అన్నది ఓ స్త్రీ గొంతు.

"అన్యాయం అంటావేమిటి? మహారాణినే చెరబట్టాలని ప్రయత్నించినవాణ్ని శిక్షించరా? రాజుగారింకా మంచివాడు కాబట్టి ఉరి తీయించలేదు" అన్నాడు భర్త.ద"ఆ మంజువాణికి సుముఖుడికి ఉన్న సంబంధం.. మీ మహారాజుకి తప్ప లోకానికంతటికీ తెలుసు. అర్ధరాత్రిపూట అత్యాచారం జరిగితే అంతఃపురంలో ఎవరూ లేనట్లు ఎక్కడో ఉన్న మంత్రిగారికి కబురు చేశారట. ఎక్కడన్నా విన్నామా ఈ విడ్డూరం?! మీకూ, మహారాజుకూ మతి లేకపోతే సరి. నాకే గనక న్యాయాధికారం ఇస్తే తేల్చి ఉండేదాన్ని వీళ్ల సంగతి" అన్నది భార్య. ..ఆ మాటలన్నీ జాగ్రత్తగా విన్న యశస్కరుడు తిరిగి అంతఃపురానికి వచ్చాడు. మరునాడు తెల్లవారుతూనే ఆ భార్యాభర్తలను, విజయభాస్కరుని పొరుగువారిని కూడా కొలువుకూటానికి రప్పించాడు.

ముందుగా పొరుగువారిని ప్రశ్నించి, విజయభాస్కరుని ప్రవర్తన గురించి తెలుసుకున్నారు. వాళ్లంతా ముక్తకంఠంతో అతడు సత్యసంధుడని, ఏ మచ్చలేని గుణశీలాలు కలవాడని చెప్పారు.ఆ తరువాత గతరాత్రి తనకు జ్ఞానోదయం కలిగించిన స్త్రీమూర్తికి నమస్కరించి.. "తల్లీ! నేను న్యాయం చేయలేని అసమర్థుడినయ్యాను. దయచేసి ఈ సమస్య తీర్చు. నీకు అన్ని అధికారాలూ అప్పగిస్తున్నాను" అన్నాడు.ఆమె ముందుగా తబ్బిబ్బు పడ్డా, రాజు ప్రోత్సాహంతో కార్యరంగంలోకి దూకింది. మంజువాణి మందిరంలో శోధించి, సుముఖుడు ఆమెకు రాసిన ప్రేమలేఖలు వెలికి తీసింది. ఆ తరువాత దాసీలను విడివిడిగా ప్రశ్నించి.. వారి సాక్ష్యాలన్నీ ఒకదానికొకటి పొంతన లేవని తేల్చింది. దాంతో యశస్కరుడు హతాశుడైపోయాడు. ద్వీపాంతరానికి పంపిన ఓడను హుటాహుటిన వెనక్కి పిలిపించండని ఆజ్ఞలు జారీ చేశాడు. కానీ, అప్పటికే పరిస్థితి చేయిజారిపోయింది.

## ఎవ్వల కర్మ ఆల్లదే.. అత్యాశకు పోయి బిచ్చపాయినెకు


# బదులు ముక్కు, శెవులు కోయించుకున్న మంత్రి



ఒక రాజ్యానికి రాజు, మంత్రి ఉండెటోల్లు. ఇద్దరు మంచోల్లే! కాకుంటే.. మంత్రే జర ఆశపోతు. పైస అత్తందంటే.. పానం బోయినా వాయె గానీ పైస గావాలనెటోడు. ఆల్ల రాజ్యంలనే ఒక బిచ్చపాయినె ఉంటుండే. చిన్నప్పుడే ఆని అవ్వ – అయ్య సచ్చిపేయిండ్లు. ఎన్క ముంగట ఎవ్వలు లేకపోయెటాల్లకు.. ఆల్లనీళ్లను అడుక్కుంట బతుకుతుండె. పొద్దుగాల లేవంగనే.. ఇల్లిల్లు తిరుక్కుంట, గంట గొట్టుకుంట అడుక్కుంటుండె. ఇక ఆ రాజ్యానికి రాజు.. కవులు, పండితులు, ఆల్లు ఈల్లు ఎవ్వలచ్చినా.. ఉత్తి చేతులతోని వంపెటోడు గాదు. గీ ముచ్చట ఎరుకైన ఆ బిచ్చపాయినె ఎట్లనన్న రాజుతానికి వోయి దానం బట్టాలెనని అనుకున్నడు. పొద్దుగాలనే రాజు తానికి వోయి, గనగన గంట గొట్టిండు. "దానం బట్టనీకి ఎవలో అచ్చిండ్లు. ఆల్లను తోల్క రా!" అంట సిపాయికి జెప్పిండు రాజు. ఆన్ని రాజు తానికి దోల్కవోయిండు సిపాయి. అయితే.. బిచ్చపాయినెకు ఓ ఊతపదముంది. ఎవ్వలు దానం జేసినా.. 'ఎవ్వల కర్మ ఆల్లదే' అంటడు. రాజు తానగూడ గట్లనే అంట చెయ్యి జాపిండు. రాజుకు ఆని మాటలు కొత్తగ గొట్టినయి. బటులకు జెప్పి ఆనికి బొచ్చెనిండ పైసలిప్పిచ్చిండు. ఇదంత జూత్తున్న మంత్రికి ఎట్లనో అనిపిచ్చింది. 'ఉత్తి పుణ్యానికి బొచ్చెడు పైసలు దొబ్బుక వోయిండు! ఎట్లనన్న ఆయిన్ని పొతం బెట్టాలె!' అనుకున్నడు. ఆన్ని దగ్గరికి విల్సుకొని.. "రేపు మల్ల రా!" అంట జెప్పిండు. తెల్లారిగూడ రాజు తానికి అచ్చిండు బిచ్చెపాయినె. ఆడు అచ్చేది దూరంకెల్లి జూశిన మంత్రి.. ఆన్ని దగ్గరికి విల్సుకున్నడు. "అరేయ్! నీ నోట్లెకెల్లి కంపు ఆసనత్తందట. నువ్వు రాజుగారి మొకం సూసుకుంట మాట్లాడకు" అంట జెప్పిండు. రాజు తానికి వేయినంక, ఈడు రాజు ఈపుకెల్లి మొకం బెట్టి.. 'ఎవ్వల కర్మ ఆల్లదే' అంట మొదలువెట్టిండు. ఎన్కకు తిర్గి మాట్టాడుట్ల రాజుకు కోపం నశాలానికి అంటింది. గదే ముచ్చట మంత్రితోని అన్నడు. మోక ఎప్పుడు దొర్కుతదా అని సూత్తున్న మంత్రి.. "అయ్యా! మీ నొట్లెకెల్లి కంపు ఆసనత్తందట. గందుకే ఈపు దిక్కు దిర్గి మాట్లాడుతుండు" అంట జెప్పిండు. ఆ మాటినంగనే ఆని మీద రాజుకు మస్తు కోపమచ్చింది. పాపమంట దానంజేత్తె.. పతీజంత తీశిండని, ఆనికి బుద్ధి జెప్పాల్నని అనుకున్నడు. ఆన్ని విలిశి.. 'ఈ కాయిదం దెచ్చినోల్ల ముక్కు, శెవులు కోయింర్డి' అంట రాశి, మడ్తవెట్టి ఆనికి ఇచ్చిండు. "దీన్ని దీస్కవోయి తలారికియ్యి. నూరు ఎండి రూపాలిత్తడు" అంట జెప్పిండు రాజు.

ఇగ 'ఎప్పుడా !?' అని కాసుగ్గూసున్న మంత్రి.. ఆడు అవుతలికి రాంగనే ఆని తానికెల్లి కాయితం గుంజుకున్నడు. "చల్!" అంట ఆన్ని అవుతలికి ఎల్లగొట్టిండు. శేతులకచ్చిన కొత్తలు ఎటుగాకుంట వాయెనన్న బాధతోని.. 'ఎవ్వల కర్మ ఆల్లదే' అనుకుంట వేయిండు ఆ బిచ్చపాయినె. మన మంత్రి.. ఎంటనే కాయితం దీస్కోని తలారి తానికి వోయిండు. ఆ తలారాయినె కొత్తోడు. ఆ దినాన్నె కొలవుల జేరిండు.. ఆనికి మంత్రి ఎవలో దెల్వది. మంత్రి ఇచ్చిన కాయితం సదివి.. ఎంటనే ముక్కు, శెవులు గోసి శేతుల వెట్టిండు. లబోదిబో అనుకుంట మంత్రి నెత్తీనోరు గొట్టుకుంట మొత్తుకున్నడు. ఎప్పటి తీర్గనే తెల్లారి అడుక్కునేందుకు రాజు తానికి వోయిన బిచ్చపాయినె ముక్కు, శెవులు మంచిగుండె వరకు రాజు పరేశానైండు. అంతట్లకే ముక్కు, శెవులకు పట్టీలు గట్టుకొని అచ్చిన మంత్రిని సూడంగనె.. ముచ్చటంత అర్తమైంది. 'ఎవ్వల కర్మ ఆల్లదే' అనుకుంట బిచ్చపాయినె రాజు ముంగట శెయ్యి జాపిండు. కతంత ఎరుకైన రాజు పకపక నవ్విండు.

# అమ్మే తొలి గురువు



పుస్తకాలనూ, మనుషులనూ, పరిసరాలనూ, జీవితాలనూ.. అన్నిటినీ, అందరినీ.. చదవడం మాకు నేర్పింది అమ్మే. అందుకే.. ఆమే మా తొలి గురువు. ఎవరి అమ్మ వాళ్లకు గొప్ప. అలాగే మా అమ్మలా ఏ తల్లీ ఉండదేమో అన్నంత గొప్ప.. మాకు మా అమ్మ!చిన్నప్పుడు మాకు ఆటల్లో (నే అనుకోండి) ఎవరితోనైనా చిన్నపాటి గొడవొస్తే.. వెంటనే కాకపోయినా, తరువాతైన అమ్మ దగ్గరికి పరిగెత్తి వెళ్లి చెప్పేవాళ్లం. ఫలానా శ్యామల ఇట్లా అన్నదని చెబితే.. అమ్మ ఎందుకనో వెంటనే స్పందించేది కాదు. పనంతా అయ్యాక.. "ఆఁ! ఇప్పుడు చెప్పు.. ఏమైంది?" అని అడిగేది. అప్పటికి మా కోపమో, బాధో సగం చల్లబడేది. మేం మళ్లీ.. 'శ్రీరాముని చరితమునూ తెలిపెదమమ్మా!' అన్నట్టుగా.. శ్యామల అన్న మాటలు చెప్పేవాళ్లం. అప్పుడు అమ్మ.. ప్రాసిక్యూషన్ లాయర్ లా.. "అసలు ఎక్కడ మొదలైందో చెప్పు! నువ్వు ఏమనకుండనే శ్యామల గట్లెందుకంటది? ముందు లొల్లి ఎట్ల పుట్టిందో చెప్పు!" అనడిగేది. మేం మొత్తం చెప్పాక.. మా తప్పయితే.. "గదే మరి, గట్ల చెప్పు! నువ్వన్న మాట మొదలే చెప్పవేంది? నువ్వు అట్ల అంటె.. గా పిల్ల గిట్లన్నది. నువ్వు అట్ల మాట్లాడుడు తప్పు గాదా! రేపు బడికి పోయినంక శ్యామలతోని చెప్పు.. 'నాదే తప్పయింది' అని సరేనా?" అనేది. ఒకవేళ అవతలి వాళ్లది తప్పయితే.. "సరేలే! నీదేం తప్పు లేదు. ఆ పిల్లకు అట్ల ఎందుకు అనిపించిందో! ఎందుకు అన్నదో! ఇగ ఆ సంగతి ఒదిలిపెట్టు. అట్లని మాటలు గిన బంజేసేవు.. అదింకా తప్పు!" అని చెప్పేది. మాకు శత్రువులే లేరు. ఎవరినైనా కలుపుకొని పోవడమే తప్ప.. గొడవ పెట్టుకోవడం, మాటలు మానేయడం మాకు తెలియదంటే.. అది అమ్మ పెంపకంలోని గొప్పదనమే! అమ్మ మాకు రకరకాల కథలు చెప్పేది. జంతువుల కథలు, రాజుల కథలు, దేశభక్తి కథలు, నీతి కథలు.. ఇలా ఎన్ని చెప్పినా, అందులో మాకు ఉపయోగపడే ఏదో ఒక విషయం తప్పకుండా ఉండేది. అలా లేని మూసకథలు అసలు చెప్పేదే కాదు. మా పిల్లలను కూడా కథలు చెప్పింది అమ్మ. సహజంగా అమ్మకు హాస్యం ఇష్టం. అక్బర్ బీర్బల్, తెనాలి రామకృష్ణ, మౌల్వీ నసీరుద్దీన్ కథలు బాగా చెప్పేది. ప్రతి మామూలు సందర్భంలోంచి ఎంతో కొంత హాస్యం వెతుకుతుంది. ఏ విషయమైనా ఆమె చెప్పే విధానంలోనే నవ్వు వస్తుంది. ఒకసారి మా ఇంటికి బాగా రాత్రయ్యాక బంధువులొచ్చారు. అన్నం అయితే వండుతారు గానీ.. పల్లెటూర్లో అప్పటికప్పుడు కూరలేముంటాయి? ఆపద్బంధువుల్లాగా వడియాలు, మామిడి వరుగులు, చల్ల మిరపకాయలు, చిట్లపొడి, కందిపొడి, ఊరగాయలు ఇలాంటి సందర్భాల్లో పనికి వచ్చేవి. ఉన్న కూరలు మగవాళ్లకు వేసి.. అదనంగా చింతకాయ పచ్చడి వడ్డించింది అమ్మ. వెంటనే అందులో పెద్దాయన.. "ఆహాఁ! గింత రాత్రి అయినా ఎంతమంచి భోజనం పెట్టినవే శకుంతలా! నీచేత ఏది చేసినా అమృతం! గీ చింతకాయ తొక్కు ఇంట్ల ఉంటె ఏ రంది ఉండది. కన్నతల్లి ఉన్నట్టె!" అన్నాడు లొట్టలేసుకుని తింటూ. "అట్లనే గీ కన్నతండ్రిని గూడ తిని చెప్పండి, బాగున్నదో లేదో!" అంటూ మామిడికాయ నిలువ పచ్చడిని కంచంలో వేసింది అమ్మ. కొంచెం సేపటికి ముసలాయనకు విషయం అర్థమై పకాలించి నవ్వాడు. "ఏమి జోకు ఏసినవే మనుమరాలా! పోతన వంశస్తురాలివైతివి. నీక్కూడా కవిహృదయం ఉన్నది" అని అమ్మను మెచ్చుకున్నాడు. ఎవరింటికీ.. వాళ్లు పిలవకుండా భోజనాల సమయంలో వెళ్లొద్దని అమ్మ చెప్పేది. ఎందుకంటే వాళ్లు మనల్ని తినమనకుండా ఉండలేరు. ఒకవేళ అంటే గనక.. అందుకు సరిపడా భోజనం ఉండకపోతే వాళ్లను ఇబ్బంది పెట్టినవాళ్లం అవుతాం! అదే మనింట్లో మనం ఏది తింటున్నా.. ఆ సమయంలో ఎవరైనా వస్తే, వాళ్లకు ఇవ్వకుండా తినొద్దని ఇప్పటికీ చెబుతుంది. మేం ఎవ్వరితోనూ ఒక్కమాట కూడా అనిపించుకోకుండా ఉండాలని అమ్మ కోరిక. చిన్నప్పుడు ఏ ఊరెళ్లినా, బయల్దేరే ముందే..'అక్కడ పిచ్చి వేషాలు వెయ్యం! ఎవ్వరితోనూ లొల్లి పెట్టుకోం! ఏది పెడితే అదే తింటం! గిదే కావాల్నని సతాయించం! పెద్దోళ్లు మాట్లాడుకుంటుంటె అక్కడ ఉండం!' ఇలాంటి ఎన్నో వాగ్దానాలు మా చేత చేయించేది. మేం ఆ లక్ష్మణ రేఖ కొంచెం దాటినా.. అమ్మ చూపులకే భయం వేసి సర్దుకునేవాళ్లం.'మన పిల్లల తప్పులు మనం తెలుసుకుని మందలించి, బుజ్జగించి, తెలియజెప్పి సరిచేయాలి. పిల్లల్ని ఏమీ అనొద్దు అనుకుంటే.. భవిష్యత్తులో లోకం వాళ్లను ఏదైనా అంటుంటే, అప్పుడు మనం చూస్తూ ఉండాల్సి వస్తుంది' అనేది అమ్మచెప్పే సూత్రం. మనవళ్లపైనా, మనవరాలిపైనా ఎంతప్రేమ చూపుతుందో.. అంతగానూ వాళ్లమీద జోకులేసి నవ్వడానికి అమ్మవెనుకాడదు. అమ్మకు జ్ఞాపకశక్తి చాలా ఎక్కువ! ఇప్పటికీ తొంభై ఏళ్ల వయసులో కనీసం ఎనభై అయిదేళ్ల కిందటి సంగతులు, వ్యక్తుల పేర్లు, ఊర్ల పేర్లు సహా చెబుతుంది. మాన్యులనుంచి సామాన్యులవరకు.. అందరూ, అన్నీ ఆమెకు గుర్తే! అమ్మకు చెట్లంటే ప్రాణం. నీళ్లు చేది పోసి మరీ ఎన్ని చెట్లను పెంచిందో! పుట్టిన పదిహేను రోజులకే తల్లిని పోగొట్టుకున్న అమ్మ.. తండ్రి ప్రేమకూ నోచుకోలేదు. కానీ, తన ప్రేమను నిండుగా, మెండుగా మాకందించింది.

# పక్షి వాలే గానమొకటి...



ఇంకొంచెం వెలుగులు వస్తే బాగుందు
ఎవరో ఆ తెర తీస్తే బావుణ్ణు
మసకబారిన చంద్రుడు
భూమిని ప్రశ్నిస్తున్నాడు
ఏ కలుగులో ఈ మనుషులని
విఫలులై చూడడం తప్ప
ఏం చేశాం మనం
నిషేధ నిప్పు కణికై ప్రగాఢంగా
దిండు కింద పొగలు లేపుతుంది
ఇంకా అక్కడే నిరీక్షిస్తున్నావా
రెండు పరిచర్యల కాడ
ఎండుటాకుల మైదానంలో
కొంత పూతను కూడా మేలుకొలుపు
నిలబడు కాసేపు వణకక..
వీలున్నప్పుడే జీవించేస్తే
భుజాన భారపు మూట వేసుకోక..
నడుస్తున్న కాలానివే నువ్వు కదా

ఇంకేం చూస్తావు తల లోపలికి
అరచేత్తో అలా తాడించు ఆకాశంలోకి
కొన్ని అరలు తెరుచుకోవచ్చు
కన్న కలలన్నీ ఒక్కో కుండగా పోగుపడుతూ
నీ దేహం మొత్తం నిండి మక్కిపోయాయి
వేడి తగిలి మొలకలెత్తి ముక్కిపోయాయి
అయ్యో గమనించాలి నిజానికి
బూజుపట్టి ఎండిపోయాయో
కానీ మహాశక్తి సంపన్నుడి ప్రయత్నం..
మళ్ళీ మళ్ళీ తెగిన పాటలా
క్రమంగా నిత్యంగా కాకుండా
విడిచి విడిచి ఆ నిడివిలో అప్పుడప్పుడు..
ఆమాత్రం దానికి ఇలా ఉంటే
మరి మొత్తంగా నిరంతరంగా చేసి ఉంటే
ఈ రోజు అది తోటై విరగబూసేది
పక్షులు వాలే గానమయ్యేది
ఒక సారవంతమైన పాఠం అయ్యేది కదా!


పక్షి వాలే గానమొకటి...






ఇంకొంచెం వెలుగులు వస్తే బాగుందు
ఎవరో ఆ తెర తీస్తే బావుణ్ణు
మసకబారిన చంద్రుడు
భూమిని ప్రశ్నిస్తున్నాడు
ఏ కలుగులో ఈ మనుషులని
విఫలులై చూడడం తప్ప
ఏం చేశాం మనం
నిషేధ నిప్పు కణికై ప్రగాఢంగా
దిండు కింద పొగలు లేపుతుంది
ఇంకా అక్కడే నిరీక్షిస్తున్నావా
రెండు పరిచర్యల కాడ
ఎండుటాకుల మైదానంలో
కొంత పూతను కూడా మేలుకొలుపు
నిలబడు కాసేపు వణకక..
వీలున్నప్పుడే జీవించేస్తే
భుజాన భారపు మూట వేసుకోక..
నడుస్తున్న కాలానివే నువ్వు కదా

ఇంకేం చూస్తావు తల లోపలికి
అరచేత్తో అలా తాడించు ఆకాశంలోకి
కొన్ని అరలు తెరుచుకోవచ్చు
కన్న కలలన్నీ ఒక్కో కుండగా పోగుపడుతూ
నీ దేహం మొత్తం నిండి మక్కిపోయాయి
వేడి తగిలి మొలకలెత్తి ముక్కిపోయాయి
అయ్యో గమనించాలి నిజానికి
బూజుపట్టి ఎండిపోయాయో
కానీ మహాశక్తి సంపన్నుడి ప్రయత్నం..
మళ్ళీ మళ్ళీ తెగిన పాటలా
క్రమంగా నిత్యంగా కాకుండా
విడిచి విడిచి ఆ నిడివిలో అప్పుడప్పుడు..
ఆమాత్రం దానికి ఇలా ఉంటే
మరి మొత్తంగా నిరంతరంగా చేసి ఉంటే
ఈ రోజు అది తోటై విరగబూసేది
పక్షులు వాలే గానమయ్యేది
ఒక సారవంతమైన పాఠం అయ్యేది కదా!


# స్త్రీవాదం సంఘటిత పరచిన కవిత్వం

జీవితమనేది ఒక అద్భుతమైన గాథ. ఈ గాథలోని పాత్ర కలలు కనాలి. కలలు కూడా కననివ్వని, కన్న కలలను దోచుకొని అణగదొక్కే ఒకానొక సమాజం ఉన్నంతవరకూ మహిళాలోకం అభివృద్ధి దిశలో పయనించలేదు. ఈ కుట్రలను ఛేదించాలంటే, బీ వైజ్, బీ బ్రేవ్, బీ ట్రిక్కీ అనేలా ఉండాలి. ఈ సత్యాన్ని గ్రహించి కొత్త అడుగులు వేస్తేనే స్త్రీ సమాజం మనగలుగుతుంది. ఇదే ప్రయత్నం చేస్తున్నది ప్రస్తుత స్త్రీ సమాజం అని చెప్పేదే 'సంఘటిత' శక్తి! నేను ఎగురగలనా అనే సందేహం నీకు వచ్చిన మరుక్షణం ఆ పని ఎన్నటికీ చేయలేని స్థితిలో నీవు పడతావు అనే మాటను తరచి చూసుకోవాలి. నువ్వు నడవగలిగినంత, నువ్వు మాట్లాడగలిగినంత, నువ్వు ఎగురగలిగినంత%ోా%. ఎగురలేకపోతే చింతించనక్కర లేదు. ఎంత ఎత్తుకు ఎగురగలిగితే అంత. నిజాయితీని తలకెత్తుకున్నవాళ్లు సోపానాలను ఎదురేగుతూ ఎక్కేస్తారు. ఈ సోపానాలు ఏవో తెలిపే కవిత్వమే, కథలే స్త్రీవాద సాహిత్యం.



కౌటుంబిక జీవన వ్యవస్థకు ప్రాధాన్యమిచ్చే దేశం మనది. స్త్రీ, పురుషులిద్దరూ సమానస్కంధులు. కానీ ఇండ్లల్లోనే ఆడవాళ్లను సమానంగా చూడరు. ఆఫీసులు,కాలేజీలు, రాజకీయాల్లో ఎక్కడై నా అంతే.అందుకే కలాలెత్తాల్సి వచ్చింది. పురుషాధిక్యాన్ని విమర్శిస్తుంది స్త్రీవాదం. పురుష సమాజాన్ని కాదు. ఇది జెండర్‌డిస్క్రిమినేషన్‌కు నిరసన అంతే. 'రెండు కండ్లనుంచి చూపులు సూదుల్లా వచ్చి/ మాంసపు ముద్దలపై విచ్చలవిడిగా తిరుగు తుంటా యి/ కనిపించినప్పుడల్లా కంపరం పుట్టేలా/ ఒంటి మీద చూపులు చెదల్లా పాకుతుంటాయి' (చూపులు), జయప్రభ ఎప్పుడో రాసిన ఈ కవితను ఇక్కడ తప్పనిసరి గుర్తు చేసుకోవాలి. స్త్రీవాదం ఎందుకు అవసరం అంటే ఇదిగో ఇందుకు! ఈ పంక్తుల్లోని భావాన్ని విడమరిచి చెప్పకున్నా తెలిసిపోతుంది. అందుకే, 'ఈ దేశంలోని ఆడఎ'అమ్మా/ కాలేజీలో ఎవడో వెంటపడుతూ/ బంగారం అంటూ పిలుస్తున్నాడే/అని చెప్పాలనుంది కానీ భయం/చెబితేనువ్వెందుకు దిక్కులు చూస్తున్నావని/అమ్మ తిడుతుంది.' (బంగారం) కవిత ఇలా సాగుతుంది. అవకాశం కోసం కాచుక్కూచునే ప్రబుద్ధులున్న లోకం ఇది! విషపాత్రులుంటారు. పసిగట్టాలి,తరిమికొట్టాలి. ఇవే ఆడపిల్లలకు చెప్పాల్సిన పాఠాలు.'నీ ఇంటికి వెలుపల దీపమయ్యే/ ఆమె మనసే మిటో గుర్తించని అహంతో/ ఓ భ్రమలో ఉన్నావు / నీ మనోదర్పణం లోంచి చూడు/ మనకు మనమే ఆయుధాలం'(చీకటి దీపస్తంభం) అమ్మనైనా, భార్య నైనా మనసుతో చూడాలి కదా. ఇదీ కవయిత్రి భావన! ఇక మరో కవిత 'ఆకాశంలో సగమంటే నమ్మి / అధికారపీఠాల వాటాల వెతుకులాటలో/ అనివార్యంగా తప్పిపోతూనే ఉన్నాను' (తప్పిపోయాను) కవిత సమకాలీన పరిస్థితులకు అద్దం పడ్తున్నది.ఏ దేశచరిత్ర చూసినా ఆడవాళ్లే ఆడవాళ్ళ హక్కుల కోసం పోరాడాల్సి వస్తుంది. మన దేశంలో సంప్రదాయాల, ఆచారాల పేరు చెప్పి ఆడవాళ్లను అణగదొక్కుతున్న వైనాన్ని గట్టిగానే ప్రశ్నిస్తున్నారు. ఏ కులం తీసుకోండి, ఏ మతం తీసుకోండి. ఆడవాళ్ళ పరిస్థితి అంతా ఒకే తీరు. ఇక సామాజిక కోణంతో చూస్తే అంతులేని విషాదమే స్త్రీల జీవితంలో !'రోజ్‌దార్‌లందరి మత్తును విడగొడ్తాయి / ఆమె చేతులు / ఫజర్ నమాజ్ తరువాత / సేద తీరుతారు / ఆమె తప్ప / బేర్‌దార్‌ల కోసం మళ్లీ కదం తొక్కుతాయి ఆమె చేతులు' (నిరామయ సైరన్ ఆమె) ఎంతటి ఆవేదన ఉన్నదీ కవితలో! ఆడవాళ్ల నెలసరి బహిష్టు ఎంతో అవస్థను తెచ్చి పెడ్తుంది. అయినా ఏ పనులూ ఆగవు. అందుకే ఓ కవిత లా ప్రశ్నల నుంచి సలహా కూడా అవుతుంది. 'అప్పుడప్పుడు అరిస్తే అర్థం చేసుకో/ ఎప్పుడైనా గోల చేస్తే / కాస్త గోప్యంగా ఉంచు/ ఒక్కసారి ఆమె నిశ్శబ్దపు ఘోషను విను' (శ్వేత రుధిరం) కవిత్వం కనువిప్పును కలిగించాలి.ఈ సంఘటిత సంకలనం ప్రతి వాక్యంప్రతిభావం కోట్ల కోట్ల సత్యాల్ని మోసుకొచ్చింది. ఇందులోని కవితా శీర్షికలే కవితామయంగా ఉన్నాయి. మచ్చుకు 'సాధారణ గృహిణి కాదా సర్వోన్నత శక్తి', 'నడుస్తున్న చరిత్ర', 'అలసిన మనసు', 'గాయాలగని', 'మోకరిల్లిన సింహం', 'చైతన్యానికి రెక్కలు మొలవాలి', 'మాక్క ముక్కుపుల్ల గిన్నే పోయింది', 'ఆగామి కాలం ఆమెదే', 'దగాపడ్డ పూవు', 'ఆమె గొంతుకనై', 'నేనెట్లా అపవిత్రనౌతా', 'కొలిమి బంధం','సమాప్త గీతం', 'చిక్కటి రేఖ', 'వెంటిలేటర్ జీవితాలు', 'ఆమె అచ్చంగా ఆమెకే తెల్సు', 'ఆకాశంలో సగం నేను', 'సుమబాలలు స్వయం సిద్ధలుగా' వంటి కవితల పేర్లే ఆలోచనాత్మకంగా ఉన్నాయి. ఇక కవిత్వం ఎంత బాగుంటుందో ఆలోచించవచ్చు. ఎన్నిరకాలుగా స్త్రీలు వేదనలకు గురవుతున్నారో ఈ పేర్లే చెప్తాయి. 'ఆమె గగనంలో విహంగమా', 'ఆమె ఇప్పుడో ఫ్యాషన్ ఐకాన్', 'వదిలేయాల్సి వచ్చిన ఇల్లు','మనకు మనమే ఆయుధాలం', 'అమ్మనై అడుగుతున్నా','మార్నింగ్ సాగా', 'ఇప్పుడున్న కర్తవ్యం', 'లాక్ డౌన్ అమ్మ', 'మగువ అంతర్యుద్ధం', 'జగన్నాథ రథచక్రాలు' ఇలా ఒక్కో శతఘ్ని తప్పుడు ఆలోచన ల్ని చీల్చి చెండాడేలా ఉన్నాయి

# దోపిడీ రహిత సమాజం కోసం.. పునరంకితమవుదాం


**వందేళ్ల కిందట మన దేశంలో మొట్టమొదటిసారిగా మే డే జరుపుకున్నాం. 1923లో మే డే సందర్భంగా మద్రాస్ మెరీనా బీచ్‌లో కామ్రేడ్ సింగరవేలు ఎర్రజెండా ఆవిష్కరించారు. అయితే నేడు మన కార్మిక వర్గం తిరిగి బ్రిటిష్ వలస పాలన నాటి పరిస్థితులలోకి నెట్టివేయబడుతోంది. ఎనిమిది గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల స్వేచ్ఛాధీనం కోసం చేసిన పోరాటానికి చిహ్నం మేడే. కార్మిక వర్గ పోరాటాలు, త్యాగాల ఫలితంగానే 8 గంటల పని విధానం ఏర్పడింది. గరిష్ఠంగా రోజుకి 8 గంటల పని, వారానికి 48 గంటల పని వుండాలని 1919లో జరిగిన ఐఎల్‌ఓ (అంతర్జాతీయ కార్మిక సంస్థ) మొదటి సమావేశం నిర్ణయించింది. అంతేగాదు, కార్మికులు వర్గపోరాటం ద్వారా మాత్రమే మెరుగైన పని పరిస్థితులను సాధించుకోగలిగారు. సంఘాన్ని ఏర్పాటుచేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కూడా వారు పొందగలిగారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే 1948లో ఫ్యాక్టరీల చట్టం రూపొందించబడింది. స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్న కార్మికవర్గ ఆకాంక్షలు కొంతమేరకు ప్రతిబింబించేలా పని గంటలకు సంబంధించిన కొన్ని సెక్షన్లను ఈ చట్టంలో పొందుపరిచారు. అయితే, పెట్టుబడిదారుల లాభాల పెంపుకోసం ఏర్పడిన నయా ఉదారవాద పాలనలో పని గంటలను పెంచడం ద్వారా, వారు కష్టపడి సాధించుకున్న హక్కులపై దాడి చేయడం ద్వారా కార్మికులను దోచుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి.**

మోడీ ప్రభుత్వం ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్లలో ఒకటైన ఉపాధి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన నిబంధనల విషయమై సంస్థలకు మినహాయింపునిచ్చే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తున్నది. ఆ వెంటనే పలు రాష్ట్ర ప్రభుత్వాలు పని గంటలను 8 నుంచి 12కు పెంచుతూ ఫ్యాక్టరీ చట్టాన్ని సవరించాయి. అయితే కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వాటిలో కొన్ని రాష్ట్రాలు వెనక్కి తగ్గాయి. ఈ క్రమంలోనే బిజెపి పాలనలో వున్న కర్ణాటక, డిఎంకె నాయకత్వంలోని తమిళనాడు ప్రభుత్వం కార్మికుల పనిగంటలను పెంచేలా ఫ్యాక్టరీల చట్టాన్ని సవరించాయి. కార్మిక సంఘాలతో పాటు పాలక డిఎంకె మిత్రపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో తమిళనాడు ముఖ్యమంత్రి బిల్లును నిలిపివేస్తున్నట్టు ప్రకటించాల్సి వచ్చింది. కార్మికుడి నుంచి మరింత శ్రమను పిండుకోవాలన్నా, యజమాని లాభాలను మరింత పెంచుకోవాలన్నా పని గంటల పెంపు ముఖ్య సాధనంగా ఉపయోగపడుతుందన్నది తెలిసిన విషయమే.ద్రవ్యోల్బణం పెరిగిపోతోంటే మరీ ముఖ్యంగా ఆహారం, చమురు ధరలు పెరిగిపోతోంటే...అమెరికా, బ్రిటన్, అనేక యూరోపియన్ యూనియన్ దేశాలలో నిజవేతనాలు పడిపోతున్నాయి. బ్రిటన్‌లో జీవన ప్రమాణాలు 2022లో దారుణంగా పడిపోయాయి. భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2022-23 ఆర్థిక సర్వే ప్రకారం గత రెండేళ్లలో సుమారు 36.5 కోట్ల మంది గ్రామీణ కార్మికుల నిజవేతనాలు స్తబ్దుగా వున్నాయి. 2014-15 నుంచి 2021-22 మధ్య నిజ వేతనాల వృద్ధి రేటు ఏడాదికి ఒక్క శాతం కంటే తక్కువగా నమోదైంది.

ప్రపంచవ్యాప్తంగా కార్మకవర్గం మేడే జరుపుకుంటున్న ఈ సందర్భంలో...పెట్టుబడిదారీ దేశాలలో 8 గంటల పని దినంతో పాటుగా కష్టపడి సాధించుకున్న హక్కులన్నీ దాడికి గురవుతున్నాయి. వేతనాలు, బోనస్‌లు, పింఛన్లు కోతకు గురవుతున్నాయి. పూర్తి పెన్షన్ పొందేందుకు రిటైర్మెంట్ వయసు పెంచుతున్నారు. కార్మిక సంఘాల హక్కులపై, మరీ ముఖ్యంగా సమ్మె చేసే హక్కుపైన దాడి జరుగుతోంది.

వ్యవస్థాగత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పెట్టుబడిదారీ వ్యవస్థ దాని నుంచి బైటపడే పరిష్కార మార్గాన్ని ఇప్పటికీ కనిపెట్టలేకపోయింది. కార్మిక వర్గం, శ్రమ జీవులు సృష్టించిన అపార సంపదను కొన్ని ధనిక దేశాలలో కొద్దిమంది స్వాధీనం చేసుకుంటున్నారు. అపూర్వమైన శాస్త్రసాంకేతిక పురోగతులను ప్రజా ప్రయోజనాల కోసం గాక, బడా కార్పొరేట్లు, బహుళజాతి కంపెనీల లాభాల కోసం వినియోగిస్తున్నారు. 1970లలో పెట్టుబడిదారీ సంక్షోభానికి పరిష్కారంగా తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానం విఫలమైనట్టుగా చాలా చోట్ల అంగీకరిస్తున్నారు. సంపద సృష్టికర్తలైన కార్మికులకు, ఆ సంపదను సొంతం చేసుకొనే బడా పెట్టుబడిదారులకు మధ్య తీవ్రమౌతున్న వైరుధ్యాలకు పరిష్కారాన్ని కనుగొనలేకపోతున్నట్లు పెట్టుబడిదారీ విధానం గ్రహించింది.

ఈ తీవ్ర వైరుధ్యాలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అన్ని రకాల భారీ పోరాటాలలోనూ



కనిపిస్తున్నాయి. రవాణా కార్మికులు, రైల్వే కార్మికులు, నర్సులు, డాక్టర్లతో సహా ఇతర ఆరోగ్య రంగ కార్మికులు, టీచర్లు, లెక్చరర్లు, విద్యారంగ ఉద్యోగులు, రిటైల్ రంగ కార్మికులు, ప్రభుత్వ రంగ ఉద్యోగులు, ఆటోమొబైల్ కార్మికులు, అమేజాన్, గూగుల్, స్టార్‌బక్స్ కార్మికులు, గిగ్ వర్కర్లు తదితరులు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, గ్రీస్...ఇతర అనేక దేశాలలో మునుపెన్నడూ లేని విధంగా సుదీర్ఘ సమ్మెలకు, అపూర్వమైన పోరాటాలకు దిగుతున్నారు.

మన దేశానికి వచ్చేసరికి 2022 మార్చిలో పది కేంద్ర కార్మిక సంఘాలు ఐక్య వేదికను ఏర్పాటు చేసుకుని రెండు రోజుల పాటు సమ్మె చేశాయి. ఇదిగాక బొగ్గు కార్మికులు, విద్యుత్, స్టీల్, బ్యాంకు, బీమా, స్కీమ్ వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు రంగాల వారీగా పోరాటాలు చేపడుతున్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాను, ఇతర డిమాండ్ల సాధన కోసం సమ్మెలు చేస్తున్నారు. ఈ పోరాటాల ధాటికి నూతన ఆర్థిక విధానాలు కొంత మేరకు వెనకపట్టు పట్టాయి. లేబర్‌కోడ్లు పార్లమెంట్‌లో పాసై మూడు సంవత్సరాలైనప్పటికీ వాటిని ప్రకటించలేకపోయింది. స్కీమ్ వర్కర్లు పోరాటాల ద్వారా వేతనం, ఇతర బెనిఫిట్లను సాధించుకోగలిగారు. పేదలకు, మరీ ముఖ్యంగా మహిళలు పిల్లలకు సేవ చేసే ఈ పథకాలను ప్రైవేటీకరించకుండా, నిర్వీర్యం చేయకుండా అడ్డుకోగలిగారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వాన రైతాంగం చేపట్టిన చారిత్రిక పోరాటంతో మోడీ ప్రభుత్వం దిగివచ్చి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాల్సి వచ్చింది.

ంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు తమ ఉమ్మడి సమస్యలపై పోరాడేందుకు కలిసికట్టుగా ముందుకొస్తున్నారు. నేడు కేంద్రంలో అధికారంలో వున్న మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దూకుడుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలే వారి సమస్యలకు మూల కారణం. అందుకే వీటికి వ్యతిరేకంగా సిఐటియు, ఎఐకెఎస్, ఎఐడబ్ల్యుయు ఏప్రిల్ ఐదవ తేదీన భారీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని నిర్వహించాయి. అయితే, మన దేశంతోపాటు ప్రపంచ స్థాయి అనుభవాలను చూసినట్లయితే కేవలం పోరాటాలే సరిపోవు. నాయకత్వానికి నయా ఉదారవాద విధానాల పట్ల స్పష్టమైన ప్రత్యామ్నాయ దృక్పథం లేకపోవడాన్ని...

దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు చెందిన మితవాద శక్తులు అవకాశంగా తీసుకుని ప్రజల్లో వున్న అసంతృప్తి నుంచి ప్రయోజనం పొందుతున్నాయి. ఫ్రాన్స్, ఇటలీ, హంగేరి, పోలాండ్, నెదర్లాండ్స్...వంటి అనేక యూరోపియన్ దేశాలలోను, అమెరికాలోను ఇదే విధంగా జరిగింది. మన దేశంలో ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ విభజన శక్తులు లాభం పొందుతున్నాయి. మితవాద శక్తులు ఉదారవాదాన్ని వ్యతిరేకించకుండా...కులం, మతం, జాతి, భాష పేరిట శ్రామికుల మధ్య చిచ్చు పెట్టి ఐక్య పోరాటాలను బలహీన పరుస్తున్నాయి. భారత దేశంలో మనం చూస్తున్నట్టుగా పాలక వర్గాలు మితవాద శక్తులకు మద్దతునిస్తున్నాయి. అపఖ్యాతి పాలైన ఉదారవాదానికి స్పష్టమైన ప్రజానుకూల ప్రత్యామ్నాయాన్ని కలిగివున్న వామపక్షాలు పోరాటాల్లో గెలుపొందకూడదన్నదే వాటి లక్ష్యంగా వుంది.

అందుకే, తమ తక్షణ సమస్యలైన పని గంటలు, వేతనాలు, సాంఘిక భద్రత, పని ప్రాంత హక్కులు వంటి వాటికి...ఈ విధానాలను పెంచి పోషించే నయా ఉదారవాద రాజకీయాలకు మధ్య గల సంబంధాన్ని కార్మికులకు, ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. కార్మిక వర్గానికి, శ్రమజీవులకు తమ తక్షణ శత్రువు ఎవరో మిత్రుడు ఎవరో తెలుసుకునేలా చేయాలి. వారి అసలు శత్రువులైన నయా ఉదారవాద విధానాలకు, దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు, పాలక- కాషాయ-కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరు సల్పేలా దిశానిర్దేశం చేయాలి. దోపిడీ రహిత సమాజాన్ని సాధించుకునే దిశగా కదలాలి. కష్టపడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మాత్రమే కాకుండా...పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి మొత్తం సమాజాన్ని విముక్తి చేయడం కోసం పునరంకితమవుదాం. 2023 మేడే నాడు మనం చేస్తున్న ప్రతిజ్ఞ ఇది.

# విశుద్ధ భక్తులుగా మార్చే భక్తిమంత్రం దామోదర దివ్య లీల!





పరమ పవిత్రమైన కార్తీకమాసానికే 'దామోదర మాసమని' కూడా పేరు. వైష్ణవ సంప్రదాయాన్ని పాటించేవారిలో కొందరు ఈ ప్రత్యేక మాసాన్ని పౌర్ణమినుండి పౌర్ణమివరకు, మరికొందరు అమావాస్యనుండి అమావాస్య వరకు జరుపుకుంటారు. ఈ మాసం పొడుగునా భక్తులు శ్రీకృష్ణుడిని దామోదరుడిగా కొలవడం విశేషం. తల్లి యశోద చేతిలో బద్ధుడై తాడుతో రోకలికి కట్టేయించుకున్న చిన్ని కృష్ణుని లీలనే 'దామోదర లీల'గా ప్రసిద్ధి చెందింది. ఆ విశేషాలే ఈవారం ఇక్కడ.

**గోష్టే దామోదర ఇతి గోపీభిః పరిగీయత....**

శ్రీకృష్ణునికిగల ఈ దామోదర నామం గొప్పతనాన్ని ఈ శ్లోకం చక్కగా వివరించింది. శ్రీకృష్ణుడు ఏ విధంగా భక్త పరాధీనుడో 'దామోదర లీల' చాటుతుంది. శ్రీకృష్ణుడు దేవాదిదేవుడైనా, దేవతామూర్తులు అందరూ వారి ఆధీనంలోనే వున్నా తన విశుద్ధభక్తురాలైన యశోదమ్మకు మాత్రం తానే బద్ధుడయ్యాడు. అదెలా అన్నదే ఇక్కడ అత్యంత ఆసక్తికరం. యశోదా కృష్ణుల మధ్యగల ఈ వాత్సల్యరసాన్ని శ్రీల ప్రభుపాదులవారు గొప్పగా వ్యాఖ్యానించారు. 'దేవదేవుడైన శ్రీకృష్ణుని లీలలతో కలిగే సంభ్రమాశ్చర్యాలకు ఇదొక ఉదాహరణ. సకల సర్వావస్థలలోనూ భగవంతుడు భగవంతుడే. తాను దేవాదిదేవుడైనా సరే, తన శుద్ధభక్తుని ముందు మాత్రం ఒక ఆటవస్తువుగా మారతాడు. విశుద్ధభక్తులైనవారు కేవలం అంతటి నిర్మలమైన ప్రేమభావనతోనే శ్రీకృష్ణునికి భక్తిపూర్వక సేవలు చేస్తారు. ఆ సమయంలో ఆ శుద్ధభక్తులు ఒక్కోసారి భగవంతుని నిజస్థితినీ మరచిపోతుంటారు. సహజ అనురాగంతో, అప్రయత్న పూర్వకంగా, ఐశ్వర్యభావ రహితంగా వారు చేసే ఆరాధనలను భగవంతుడు మరింత ప్రియంగా స్వీకరిస్తాడు.

**భగవంతుడు ఎప్పుడు అతిప్రసన్నుడవుతాడు?**

సాధారణంగా, ఎక్కువ మంది భక్తులు భగవంతుణ్ణి ఐశ్వర్యభావంతోనే సేవిస్తుంటారు. కానీ, భక్తుడు తన విశుద్ధమైన ప్రేమానురాగాల కారణంతో 'భగవంతుడు తనకన్నా అంత ముఖ్యుడు కాదని' తలుస్తుంటాడు. అప్పుడే ఆ దేవదేవుడు అతిప్రసన్నుడవుతుంటాడు. ఆదిధామమైన గోలోక బృందావనంలో ఇలాంటి భావనలోనే దామోదర లీలలు సాగాయి. కృష్ణుని స్నేహితులు అతనిని తమలో ఒకనిగానే భావించారు. మర్యాదపూర్వకమైన ప్రత్యేకతలు చూపాలని అనుకోలేదు. అదే విధంగా, విశుద్ధభక్తులైన శ్రీకృష్ణుని తల్లిదండ్రులుకూడా అతనిని తమ పిల్లాడిలానే భావించారు. తల్లిదండ్రుల చివాట్లనూ 'వేదమంత్రాల ప్రార్థనలకన్నా ప్రియంగా' విన్నాడు. జనసామాన్యాన్ని ఆకర్షించే నిమిత్తం దివ్యధామమైన గోలోక బృందావనంలోని తన నిత్యలీలలను ప్రదర్శించేందుకు ఆ దేవదేవుడైన శ్రీకృష్ణుడు ఈ భౌతిక జగత్తులో అవతరించినపుడు తన తల్లి యశోదకు సంపూర్ణ ఆధీనతనే ప్రదర్శించాడు. వెన్నకుండలను పగులగొట్టి అందులోని వెన్నను మిత్రులకు, తోటి ఆటగాళ్లకు, బృందావనంలోని భాగ్యవంతమైన కోతులకు పంచి పెట్టి, యశోదమ్మ కూడబెట్టిన వెన్నను పాడు చేసేవాడు.

**కన్నీటి పర్యంతమైన కృష్ణుడు....**

యశోదమ్మ అది చూసి, ప్రేమతో తన పుత్రునిపట్ల ఒక బూటకపు శిక్షను ప్రదర్శించాలని అనుకుంది. సాధారణంగా, ఇండ్లలో జరిగే విధంగా 'ఒక తాడు తెచ్చి బంధిస్తున్నానని' కృష్ణుడిని భయపెట్టింది. యశోదమ్మ చేతిలోని తాడును చూసి భగవంతుడు భయంతో తల దించుకొని, సామాన్య బాలుని వలె ఏడవటం ప్రారంభించాడు. ఆ కన్నీటితో కంటి కాటుక చెదరిపోయింది. కన్నీరు చిన్నిబుగ్గలపై ఏకధాటిగా కారసాగింది. శ్రీకృష్ణుని దివ్యస్థితిని గురించి తెలిసిన కుంతీదేవికి ఈ సన్నివేశం అత్యంత ప్రియంగా తోచింది. వాస్తవానికి, శ్రీకృష్ణుడు భయానికే భయం కలిగించేవాడైనా తనను శిక్షించాలనుకున్న తల్లిని చూసి భయపడ్డాడు.

కుంతీదేవికి ఆ దేవదేవుని దివ్యత్వం తెలుసు. యశోదమ్మ ఇవేవీ పట్టించుకోలేదు. ఆమె స్థితి కుంతీదేవికన్నా ఉన్నతమైంది. యశోదమ్మ భగవంతుడినే తన పుత్రునిగా పొంద గలిగింది. అయితే, తన పుత్రుడు భగవంతుడనే విషయాన్ని యశోదమ్మ మరచిపోయేలా చేసింది ఆ దేవదేవుడే. ఒకవేళ ఆమెకు శ్రీకృష్ణుని దివ్యత్వమే తెలిసి వుంటే అతనిని శిక్షించడానికి సంకోచించేది. కానీ, తాను తన ప్రియమైన తల్లిముందు బాల్యచేష్టలను ప్రదర్శించాలని శ్రీకృష్ణుడు తలచడం వల్ల ఆ విషయాన్ని యశోదమ్మ మరచిపోయేలా చేశాడు.

**ఎంతటి అదృష్టవంతురాలో....**

ఆ తల్లి తనయుల నడుమ వాత్సల్య భావన అక్షరాలకు అందనిది. అత్యంత సహజాతి సహజంగా అది వెల్లడైంది. ఈ సంఘటనను తలచుకున్న కుంతీదేవి మోహపరవశురాలైంది. ఆ తల్లీ తనయుల ప్రేమను కీర్తించడం కన్నా మరొకటి చేయలేకపోయింది.


సర్వశక్తి సంపన్నుడైన శ్రీకృష్ణుడినే ప్రియపుత్రునిగా అదుపులో వుంచగలిగిన యశోదమ్మ ప్రేమస్థితి అద్వితీయం, అనిర్వచనీయం. చరాచర జగత్తులోని సమస్త ప్రాణులకూ ముక్తిని ప్రసాదించేవాడైన ఆ దేవదేవునితో బ్రహ్మదేవుడు గాని, పరమశివుడు గాని, చివరకు అర్ధాంగి సాక్షాత్తు లక్ష్మీదేవి గాని పొందని దుర్లభమైన కృప తల్లి యశోద పొందింది (శ్రీమద్భాగవతం: 10.9.20). శ్రీల ప్రభుపాదవంటి గొప్ప విశుద్ధభక్తుని మార్గనిర్దేశకత్వంలో 'మనమూ శ్రీకృష్ణునిపై అంతటి గొప్పభక్తిని కలిగివుందాం'. అంతటి నిర్మల భక్తుడు మాత్రమే కృష్ణభక్తిని జాతి, కుల, మత బేధాలకు అతీతంగా సమస్త మానవాళికీ ప్రసాదించగలడు.

**భగవంతుడు ఒక్కడే....!**

ఎంతోమంది తాము భగవంతుడవ్వాలనే కోరికతో ఆధ్యాత్మికంగా అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటి వారికి చివరకు మిగిలేది వట్టి ప్రయాస మాత్రమే. ఎందుకంటే, జీవాత్మ ఎన్నటికీ భగవంతుడు కాలేడు గనుక. భగవంతుడనేవాడు ఎన్నటికీ ఒక్కడే. జీవాత్మలమైన మనమంతా భగవంతుని అంశా స్వరూపులం. పరమాత్మ ముందు జీవాత్మ అత్యంత అల్పం. కేవలం మనలోని అహంకారమే మనం పరమాత్మతో సమానమనే భావనను కలిగిస్తుంటుంది. ఇది మానవుని అతిపెద్ద భ్రమ. కానీ, భక్తులు మాత్రం తమకుగల విశుద్ధమైన ప్రేమతో యశోదమ్మలా భగవంతుణ్ణే జయిస్తుంటారు. ఇది శ్రీకృష్ణుడు తన భక్తులపై చూపే కారుణ్యవర్షం. యశోదమ్మ పొందిన ఈ మహద్భాగ్యాన్ని శుకముని కొనియాడిన తీరు అపురూపం.

# అభ్యాస నిష్ఠతోనే ఆధ్యాత్మిక పరిమళం!

అభ్యాసమంటే ఉద్దేశపూర్వకంగా, నియమబద్ధంగా పదేపదే చేసే ప్రయత్నం. మనిషి జీవితం సంస్కృతి, నాగరికతలతో నిర్మితమయ్యేది కాబట్టి, మారే వ్యావహారిక విలువలను, సాంకేతిక నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అలవరచుకొని సమర్థ జీవనం గడపవలసి ఉంటుంది. కాలం గడిచేకొద్దీ ఈ మార్పుల వేగం పెరుగుతుండటం వల్ల వాటికి అనుగుణంగా మనిషి తన అభ్యాస నేర్పునూ పెంచుకోవలసి వుంటుంది. ప్రాతఃకాలంలో చేసే అభ్యాసం అనతికాలంలో సత్ఫలితాన్నిస్తుందన్నది అనుభవజ్ఞుల మాట. ఇతర జీవులలో సహజాతాల పాత్ర ఎక్కువకానీ, మనిషి జీవనంలో అభ్యాసానిదే ప్రధానపాత్ర. అది ఐహిక విషయమైనా, ఆముష్మిక విషయమైనా. సాధారణంగా ఐహిక విషయాలలో ఒకటి నేర్చుకొనడానికి చేసే చక్రీయకృషిని 'అభ్యాసం' అంటాం. ఆముష్మికాంశాలలో ఒక దిశలో స్వభావగతంగా ఎదగడానికి చక్రీయంగాగానీ, నిరంతరంగాగానీ చేసే కృషిని 'సాధన' అంటాం. ఏదేని విషయాన్ని నేర్చుకొనడంలో, నేర్చుకొన్నది దోషాలు తొలగి బలపడటంలో, బలపడింది అవగాహనలో వికసించడంలో, అట్లా వికసించింది మన స్వభావంగా మారడంలో 'అభ్యాసమే' కీలక ఊతమై నిలుస్తుంది. అప్పుడు మనం నేర్చుకొన్నది సందర్భోచితంగా, సహజంగా, సమర్థంగా, అప్రయత్న ప్రవర్తనగా ప్రకటితమవుతుంది. 'అభ్యాసం కూసు విద్య' అన్న నానుడికి అసలు అర్థం ఇదే. ఇంగ్లీషులో దీన్నే 'సెకండ నేచర్' అంటారు. అభ్యాసానికి ముందు నిర్ధారిత విషయ పరిజ్ఞానం, ప్రయోగ మార్గదర్శనం అనుభవజ్ఞులైన గురువుల నుండి తప్పనిసరిగా పొందవలసిందే. లేకుంటే కృషి సరైన దిశలో సాగక సత్ఫలితాలకు బదులు దుష్ఫలితాలు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే అంటారు మనవాళ్ళు, 'గురువు లేని విద్య గుడ్డివిద్య' అని. సాధారణంగా అభ్యాస స్థాయి వ్యక్తి వయసు, మానసిక పరిణతి, పట్టుదలపైన ఆధారపడి ఉంటుంది. మనకు అందే, మనం పొందే ప్రేరణాబలం వాటి



పరిమితులను కొంతవరకు చెరుపగలుగుతుంది. అభ్యాసం కుంటుబడకుండా సవ్యంగా, సబలంగా సాగడానికి తదనుకూలమైన ఆహార అలవాట్లు, పరిసరాలు, సాంగత్యం వంటివీ అత్యవసరం. ఈ విషయంలో జాగ్రత్తపడకుంటే తగు స్థాయి ఫలితాలు సంప్రాప్తించకపోగా, వైఫల్యమూ ఎదురవవచ్చు. అభ్యాస నాణ్యతను, ఉన్నతిని నిర్ణయించే ఇంకొక అతి ముఖ్యమైన విషయం 'అభ్యాసకుడి వైఖరి' (ఆటిట్యూడ్). ఇది స్వార్థపూరితమైతే అభ్యాసం తీవ్ర ఏకాగ్రతతో సాగినా, ఆశించిన ఫలం సంపూర్ణంగా లభించినా, ఆ ఫల వినియోగం పరహితాన్ని మరచి అహంకారంతో, అత్యాశతో, భయక్రోధాదులతో సాగి పాపాన్ని మూటకడుతుంది. పర్యవసానంగా అది సాధకుని వినాశనానికే దారితీస్తుంది. ఒకవేళ ఈ వైఖరి పరహితార్థమైందైతే ఆ ఫల వినియోగం సకల సజ్జన సుఖాపేక్షతో, ప్రేమ, సంతోషం, తృప్తి వంటివాటితో సాగి పుణ్యాన్ని మోసుకొస్తుంది. ఈ నిస్వార్థ వైఖరే నిరంతరం అంతఃప్రేరణగా ప్రజ్వలిస్తూ అభ్యాసాన్ని పవిత్రనిష్ఠగా, నిరవధికంగా కొనసాగింపజేస్తుంది. అలాంటి అభ్యాసమే జీవన కౌశలాలను పదునుపరచి, మూల్యాలను మెరుగుపరచి, సమర్థతతో సమాజంలో ఆదర్శప్రాయునిగా నిలిపి, అనుభూతిలో సంతృప్తిని నింపి, సంస్కారాలకు పుణ్యబలాన్నిచ్చి జన్మను సార్థకం చేస్తుంది. మన జీవన విధానంలోకానీ, పలు రకాల అభ్యాసాలలోకానీ ఆధ్యాత్మిక ప్రభను అంటే ప్రకృతిపట్ల, సమాజం పట్ల, వాటి శాసనసూత్రమైన ఈశ్వర శక్తిపట్ల ఆర్ద్ర, అభేద, ఆత్మీయ, అనన్య భావనను ప్రతిష్ఠింపజేయాలి. దీంతో దక్కే ఏ ఫలాన్నైనా 'ఈశ్వర ప్రసాదం'గా స్వీకరించినప్పుడు జీవితమే కర్మయోగమవుతుంది. ఏ కర్మాసక్తులూ కట్లు బిగించవు. అప్పుడు జీవితం 'మోక్ష పథగామి'గానూ సాగుతుంది. అభ్యాస జీవనాన్ని ఇలా ఆధ్యాత్మిక పరిమళంతో నింపుకోవడం ద్వారా భౌతిక జీవనాన్ని ధర్మబద్ధంగా సంపన్నమయం చేసుకోగలం. ఫలితంగా పుణ్యగంధాల ఆత్మానందంతో మానవజన్మ ధన్యమవుతుంది.



# సకల ఐశ్వర్య ప్రదాయకం ఓం శ్రీం శ్రియై నమః

సువర్ణవృద్ధిం కురు మే గృహే శ్రీః
సుధాన్యవృద్ధిం కురు మే గృహే శ్రీః
కళ్యాణవృద్ధిం కురు మే గృహే శ్రీః
విభూతి వృద్ధిం కురు మే గృహే శ్రీః

ధనం, ధాన్యం, పుత్రులు, మిత్రులు, బంధువులు, వాహనాలు, భృత్యులు, దాసీజనం మొదలైన వానిని 'అష్ట ఐశ్వర్యాలు' అని పూర్వకాలంలో అనేవారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యం, సంతోషం, సంతృప్తి, ప్రశాంతత, ధైర్యం, జ్ఞానం, విద్య, శక్తి మొదలైన వానిని 'అష్ట ఐశ్వర్యాలు'గా గుర్తించాల్సి ఉంది. మొదటివి కనిపించే ఐశ్వర్యాలు కాగా, తర్వాతివి కనిపించకుండా మనలోనే ఉండి మనలను ప్రేరేపించి, మన స్థాయిని పెంచే ఐశ్వర్యాలు. ఇవన్నీ మనలో, మనతోనే ఉండాలంటే మనం వాటికి మూలమైన పాంచభౌతిక శక్తితో కలిసి ఉండాలి. కనిపించే సంపదలన్నీ అనుభవిస్తుంటే అయిపోతుంటాయి. కనిపించని సంపదలు ఎంత అనుభవించినా తరగకుండా ఉంటాయి. సంతోషం, ధైర్యం, ఆరోగ్యం, జ్ఞానం మొదలైన వాటన్నిటికీ లెక్కలు కట్టడం అసాధ్యం. ఇవి తరగని సంపదలు. ఇంకా పెరుగుతూనే ఉంటాయి. వాటిని ఇంకా పెంచుకుంటూ పోవాలి. అవి పెరుగుతుంటేవ్యక్తిలో శక్తి పెరిగి, నందాత్ముడవుతుంటాడు. మనలోని, మన చుట్టూ వున్న పాంచభౌతిక శక్తికే 'శ్రీం' అని పేరు. ఆ శక్తితో మనం ఎంత ఎక్కువసేపు గడిపితే అంతగా మనలోకి ప్రసరించి, మన మానసిక, భౌతిక శరీరాలను సమన్వయం చేస్తుంది. ఈ లోకంలో మనం శక్తివంతులం అనిపించుకోవాలంటే శరీరానికి, మనసుకు రెండిటికీ శక్తి ఉండాల్సిందే. పార్వతిగా, లక్ష్మిగా, సరస్వతిగా భావించే మూలరూపమైన ఆ 'శ్రీమాత'ను నిరంతరం ఉపాసిస్తే ఈ కనిపించే, కనిపించని సంపదలు, ఐశ్వర్యాలన్నీ మనతోనే ఉంటాయి. పాంచభౌతిక శక్తిలోనే సంపదలన్నీ ఇమిడి ఉంటాయి. అందుకే ఆ శక్తి స్వరూపిణి అయిన శ్రీమాతను 'ఓం శ్రీం శ్రియై నమః' అనే మంత్రంతో ఆరాధిద్దాం. ధన కనక వస్తు వాహన పుత్ర పౌత్రాది దృశ్య సంపదలు అపరిమితంగా మనతో చేరడానికి శక్తి, జ్ఞానం, ధైర్యం, సంతృప్తి మొదలైన ఆదృశ్య సంపదలు మనతోపాటే ఉండటానికి కనీసం ఒక గంట ఈ జపం చేద్దాం. అవసరాన్నిబట్టి దీక్షతో లక్షల సంఖ్యలో జపిస్తే సర్వ దారిద్ర్యాలు దూరమవుతాయి.

# రాశిఫలాలు



**మేషం :** ఇతరులతో గౌరవించబడే ప్రయత్నంలో సఫలమవుతారు. కుటుంబపరిస్థితులు సంతృప్తికరంగా లేకపోవడంతో మానసిక ఆందోళన చెందుతారు. ప్రతిపని ఆలస్యంగా పూర్తిచేస్తారు. వృత్తిరీత్యా జాగ్రత్తగా ఉండటం మంచిది. విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

**వృషభం :** విందులు, వినోదాలకు దూరంగా ఉండట మంచిది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. మానసిక ఆందోళనతో ఉంటారు. కుటుంబంలో మార్పును కోరుకుంటారు. ప్రతి చిన్న విషయంలో ఆటంకాలు ఎదురవుతాయి. ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం.

**మిథునం :** తోటివారితో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త వహించడం మంచిది. వ్యాపార మూలకంగా ధననష్టం కలిగే అవకాశాలు ఉన్నాయి. వృథా ప్రయాణాలు ఎక్కువ చేస్తారు. కుటుంబ విషయాల్లో అనాసక్తితో ఉంటారు. స్త్రీలు విశ్రాంతి తీసుకోవడం అవసరం.

**కర్కాటకం :** ప్రయాణాలు ఎక్కువగా చేయాల్సి వస్తుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. అనవసరంగా డబ్బు ఖర్చవడంతో ఆందోళన చెందుతారు. విదేశయాన ప్రయత్నాలకు మార్గం సుగమమవుతుంది. ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించక తప్పదు.

**సింహం :** నూతన గృహకార్యాలపై శ్రద్ధవహిస్తారు. ఆకస్మిక ధనలాభంతో ఆనందిస్తారు. బంధు, మిత్రులతో కలిసి విందు, వినోదాల్లో పాల్గొంటారు. దైవదర్శనం చేసుకుంటారు. భక్తిశ్రద్ధలు అధికమవుతాయి. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరింపబడతాయి.

**కన్య :** ఆకస్మిక ధనలాభంతో రుణబాధలు తొలగిపోతాయి. సమాజంలో మంచిపేరు సంపాదిస్తారు. ఇతరులు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకోవడానికి కృషిచేస్తారు. స్త్రీలు, బంధు, మిత్రులను కలుస్తారు. కుటుంబపరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి.

**తుల :** ఆకస్మిక ధనలాభం ఉంటుంది. కుటుంబం అంతా సంతోషంగా కాలక్షేపం చేస్తారు. ప్రయత్నకార్యాల్లో దిగ్విజయాన్ని పొందుతారు. ఒక ముఖ్యమైన పని పూర్తికావడంతో మిక్కిలి ఆనందిస్తారు. కీర్తి, ప్రతిష్ఠలు పొందుతారు. శాశ్వత పనులకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం :** మీ పరాక్రమాన్ని ఇతరులు గుర్తిస్తారు. శత్రుబాధలు తొలగిపోతాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. మిక్కిలి ధైర్య, సాహసాలు కలిగి ఉంటారు. సూక్ష్మబుద్ధితో విజయాన్ని సాధిస్తారు. ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. ఆకస్మిక లాభాలు ఉంటాయి.

**ధనుస్సు :** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. పోట్లాటలకు దూరంగా ఉండటం మంచిది. అనారోగ్య బాధలను అధిగమించడానికి ఔషధసేవ తప్పదు. స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో తొందరపాటు పనికిరాదు. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. సోదర వైరం కలిగే అవకాశం ఉంటుంది.

**మకరం :** కుటుంబ కలహాలు దూరమవుతాయి. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. వృథా ప్రయాణాల వల్ల అలసట చెందుతారు. చెడు పనులకు దూరంగా ఉండటం మంచిది. అందరితో స్నేహంగా ఉండటానికి ప్రయత్నించాలి. ఆర్థిక ఇబ్బందులు స్వల్పంగా ఉంటాయి.

**కుంభం :** కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. వేళప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలం వల్ల కొన్ని ఇబ్బందులెదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. పిల్లలపట్ల ఏమాత్రం అశ్రద్ధ పనికిరాదు.

**మీనం :** కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. సహనంవహించడం అన్నివిధాలా మేలు. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోండి. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తపడటం మంచిది. అనవసర ధనవ్యయంతో రుణప్రయత్నాలు చేయాల్సి వస్తుంది.

## సమస్యా నీదే.. పరిష్కారమూ నీదే!

**- గీతా వాక్యం - న కాంక్షే విజయం కృష్ణ! న చ రాజ్యం సుఖానిచ!**

**- కింనో రాజ్యేన గోవింద! కిం భోగైర్జీవితేన వా? (భగవద్గీత - 1- 32)**

'కృష్ణా! నాకు విజయంపై కోరికలేదు. ఓ! గోవిందా.. నాకు ఈ రాజ్యంతో గానీ, భోగాలతో గానీ, జీవితంతో గానీ ఏ విధమైన ప్రయోజనం లేదు!' అంటూ కురుక్షేత్రంలో అర్జునుడు అస్త్రసన్యాసం చేశాడు. అది కురుక్షేత్రం. అంటేనే కార్యక్షేత్రం. అక్కడ కర్తవ్యాన్ని నిర్వహించాలే కానీ, సొంత భావనలకు అవకాశం ఉండదు. క్షత్రియుడిగా అర్జునుడి కర్తవ్యం ధర్మహాని జరుగుతున్న సమయంలో, అధర్మాన్ని నిగ్రహించి ధర్మాన్ని సంస్థాపించడం. నిర్దేశిత ధర్మాచరణకు సిద్ధమై కురుక్షేత్రానికి వచ్చిన అర్జునుడు.. ఇరుసైన్యాలలో తనవారిని చూసి, విమోహియై అస్త్రసన్యాసం చేస్తున్నాడు. కార్యాచరణవేళ సమర్థుడైన వ్యక్తి అస్త్రసన్యాసం చేయడం అవాంఛనీయం. లక్ష్యం నిర్దేశితమైంది. వనరులు సమకూర్చుకున్నారు. యోజనా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఎవరి బాధ్యతలు వారికి అప్పగించడం జరిగింది. అర్జునుడి కార్య నిర్వహణా దక్షత, ధైర్య సాహసాలు, ప్రజ్ఞాపాటవాలు, గతంలో తాను సాధించిన విజయాలు ప్రాతిపదికగా.. అతణ్ని పూర్తిగా నమ్మి ఏడు అక్షౌహిణులతో పదకొండు అక్షౌహిణుల సైన్యాన్ని ఎదిరించడానికి రంగం సిద్ధమైంది. ఆ సమయంలో అర్జునుడు అస్త్రసన్యాసం చేశాడు. ఇక్కడ కృష్ణా, గోవిందా అనే రెండు సంబోధనలు ముఖ్యమైనవి. 'కృష్..' అనేది భూవాచకం. భూమి ఫలితాన్నిస్తుంది. భూమి కృషికి, కర్తవ్యపాలనకు సంకేతం. 'ణ' కారం నివృత్తి మార్గం. ఫలితాపేక్షతో చేసే కృషి వల్ల మోక్షం రాదు. ఫలితాపేక్షలేకుండా ఎవరైతే కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహిస్తారో వారికి మోక్షం వస్తుంది. 'నేను చంపుతున్నాను' అనే కర్తృత్వ భావన అర్జునుడిలో ఉంది. గోవిందా అనడంలో 'గో' శబ్దం ఇంద్రియాలకు ప్రతీక. ఇంద్రియాలను జయించిన వారికి శాశ్వతమైన ఆనందాన్ని ఇచ్చేవాడు గోవిందుడు. ఇంద్రియాలను జయించడం అంటే ఇంద్రియాల పని విధానాన్ని అవగాహన చేసుకొని, వాటిని ప్రభావవంతంగా ఉపయోగించుకోవడం మాత్రమే. జీవితమనే మరొక పదం ఉన్నది ఇందులో. బతకడం వేరు, జీవించడం వేరు. జీవించడంలో ప్రయోజనం ఉంది. అర్థవంతమైన, ప్రయోజనకరమైన, ఆనందకరమైన, అభ్యుదయకారకమైనది జీవితం. సుఖభోగాలు రెండూ భౌతిక జీవితానికి సంబంధించినవే. ప్రలోభానికి గురిచేసేవే. రాజ్యమూ శాశ్వతం కాదు. 'అశాశ్వత రాజ్యభోగాల కోసం, అయినవారిని అంతమొందించడం యుక్తమా?' అని సంశయిస్తున్నాడు అర్జునుడు. అర్జునుడు ఇప్పుడు తన సమర్థత కన్నా తక్కువ స్థాయి భావాలని ప్రదర్శించి అవే ఉదాత్తమైనవిగా భ్రమపడుతున్నాడు. తనకు యుద్ధాలు కొత్తనా? ఎన్నో యుద్ధాలలో పాల్గొని జైత్రయాత్రలు చేశాడు. ఆ యుద్ధాలలో ఎందరు చనిపోలేదు? పిరికివాడా.. అంటే కాలకేయ నివాత కవచాది రాక్షసులను నిగ్రహించాడు. ఇంద్రుని అర్ధ సింహాసనాన్ని అధిష్ఠించాడు.

# పోస్టాఫీసు ఖాతాదారులే వారి టార్గెట్.. అకౌంట్లు బ్లాక్..!



ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్‌కి చెందిన చాలా మంది కస్టమర్‌లు తమ పాన్ కార్డ్ వివరాలను అప్‌డేట్ చేయనందున తమ బ్యాంక్ ఖాతాలు బ్లాక్ అవుతున్నాయా? నేటి డిజిటల్ యుగం మన జీవితాలను సులభతరం చేసింది. మన ఆర్థిక లావాదేవీలను కూడా ప్రమాదకరం చేస్తోంది.

డిజిటల్ యుగం మన జీవితాలను సులభతరం చేసింది. సౌకర్యవంతంగా మార్చింది. ఇది మన ఆర్థిక లావాదేవీలను కూడా ప్రమాదకరం చేసింది. మోసగాళ్లు కొత్త పద్ధతులను అవలంబిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. కొన్నిసార్లు వారు తమను తాము మీ బంధువులుగా, కొన్నిసార్లు కొందరు ప్రభుత్వ అధికారిగా పరిచయం చేసుకుంటారు. ఇండియా పోస్ట్ పేమెంట్ (%ఖ్రాదీ%) ఖాతాదారులతో అలాంటి మోసం ఒకటి జరుగుతోంది. పాన్ కార్డ్ వివరాలను అప్‌డేట్ చేయనందున వారి బ్యాంక్ ఖాతాలు బ్లాక్ చేస్తున్నామని ఫేక్ మెసేజ్‌లను కస్టమర్‌లకు వస్తున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ పేరుతో వస్తున్న ఈ మెసేజ్‌కు సంబంధించి ఇండియన్ పోస్ట్ ఎప్పుడూ అలాంటి మెసేజ్ పంపదనిఫ్యాక్ట్ చెక్ టీమ్ తెలియజేసింది.

ఇండియా పోస్ట్ పేమెంట్స్ కస్టమర్ల ఫోన్‌లలో వారి పాన్ కార్డ్ వివరాలు అప్‌డేట్ కాలేదని మెసేజ్ వస్తుంది. దాని కోసం మెసేజ్‌లో లింక్ కూడా ఉంటుంది. కస్టమర్‌లు ఆ లింక్‌పై క్లిక్ చేసిన వెంటనే, స్కామర్‌లు వ్యక్తిగతంగా యాక్సెస్ చేస్తారు. డేటాను దొంగిలించడం ద్వారా ప్రజల ఖాతాలను ఖాళీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

స్కామర్ మీ వ్యక్తిగత డేటాను ఆన్‌లైన్‌లో దొంగిలించినప్పుడు దానిని ఫిషింగ్ అంటారు. ఇది ఒక రకమైన సైబర్ దాడి. ఇది ఇమెయిల్‌లు, టెక్ట్స్ మెసేజ్‌లు, ఫోన్ కాల్‌లు, ఇతర కమ్యూనికేషన్ పద్ధతుల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటుంది. దీన్ని నివారించడానికి ప్రభుత్వ %ూ×దీ% ఫ్యాక్ట్ చెక్ బృందం తన సోషల్ మీడియా ఖాతాలో ఒక పోస్ట్‌ను షేర్ చేసింది. ఇందులో కస్టమర్ పాన్ కార్డ్ అప్‌డేట్ కాకపోతే అతని ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతా 24 గంటల్లో బ్లాక్ చేస్తామంటూ ఆ మెసేజ్‌లో ఉంటుంది. ఇలాంటి లింక్‌లు ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని, అంతా ఫేక్ అని ఫ్యాక్ట్ చెక్ స్పష్టం చేసింది. మీ వ్యక్తిగత, బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని పోస్ట్‌లో పేర్కొంది.

## వ్యాపారం


### ఇది స్పూనా..మంత్ర దండమా..? ఉప్పు వేయకుండానే ఆహారానికి భలే రుచి



ఆహార పదార్థాల తయారీలో ఉప్పుకు అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. ఎంత ఖరీదైన కూరలు వండినా సరే చిటికెడు ఉప్పు తగ్గితే అసలు తినలేం. కూర ఏమాత్రం చప్పగా ఉన్నా తినడానికి చాలా ఇబ్బంది పడతాం. మనమే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంటుంది. అయితే ఉప్పును ఎక్కువగా తినడం అనేక అనేక అనారోగ్యాలు కలుగుతాయి. అధిక రక్తపోటు, గుండెపోటు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కానీ ఆహారంలో ఉప్పు తక్కువైతే నోటిలో పెట్టుకోలేం. ఈ సమస్య పరిష్కారానికి జపాన్ పరిశోధకులు ఓ మార్గం కనిపెట్టారు. కొత్త ఎలక్ట్రిక్ సాల్ట్ స్పూన్ (చెంచా)ను తయారు చేశారు. ఇది ఆహారాన్ని ఉప్పగా మార్చుతుంది.జపాన్ లోని కిరిన్ సీఈఎస్ కంపెనీ ఎలక్ట్రిక్ సాల్ట్ స్పూన్ ను మార్కెట్ లోకి విడుదల చేసింది. ఉప్పు వేయకుండా వండిన ఆహారాన్ని దీనితో తింటే చప్పగా ఉండదు. ఉప్పు వేసినట్టే రుచిగా ఉంటుంది. తేలికపాటి ఎలక్ట్రికల్ స్టిమ్యూలేసన్ ద్వారా ఉప్పు రుచిని తీసుకువస్తుంది. ప్రస్తుతం జపాన్ లో ఈ స్పూన్ ను 127 డాలర్లకు విక్రయిస్తున్నారు. తమ దేశంలోని పెద్దవారి ఆరోగ్యం కోసం జపాన్ ఈ స్పూన్ ను తీసుకువచ్చింది. మీజీ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ హూమి మియాషితా, ఇతర పరిశోధకులతో కలిసి దీన్ని తయారు చేశారు. ఆ దేశంలోని పెద్దవారు రోజుకు పది గ్రాముల సోడియం (ఉప్పు) తీసుకుంటున్నట్టు నివేదికలు చెబుతున్నాయి. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసు చేసిన దానికంటే దాదాపు రెండింతలు ఎక్కువ. దీంతో ఉప్పు వినియోగాన్ని తగ్గించేందుకు ఈ స్పూన్ తయారు చేశారు. దీన్ని ఉపయోగించడం వల్ల తినే ఆహారంలో లవణం ఒకటిన్నర రెట్లు పెరుగుతుంది.

ఎలక్ట్రిక్ సాల్ట్ స్పూన్ విషయం వింతగా ఉన్నప్పటికీ అది ముమ్మాటికీ నిజమే. ఈ స్పూన్ లో నాలుగు ఇంటెన్సిటీ సెట్టింగులు ఉంటాయి. తినేవారి నాలుకపై సోడియం అయాన్ లను కేంద్రీకరించడానికి ఆహారం ద్వారా బలమైన విద్యుత్ ప్రవాహాన్ని పంపుతుంది. ఆహారం తినేటప్పుడు ఈ స్పూన్ మన నాలుకను తాకుతుంది. ఈ క్రమంలో కరెంట్ ను పంపిస్తుంది. దీంతో మనకు ఉప్పు తిన్న భావన కలుగుతుంది.ఎలక్ట్రిక్ స్పూన్ లో రెండు భాగాలు ఉంటాయి. దానిలో ఒకటి స్పూన్ బౌల్, రెండోది హ్యాండిల్. ఆ హ్యాండిల్ లోనే పవర్, మోను బటన్లు ఉంటాయి. దీనిలోని నాలుగు మోడ్ ల ద్వారా సాల్ట్ నెస్ స్థాయిలను తెలుసుకోవచ్చు.

# ఛాంపియన్స్ ట్రోఫీకి 36 మంది ఆటగాళ్లతో జాబితా రెడీ.. లక్కీ ఛాన్స్ ఎవరికి దక్కేనో?




2025: ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమై మార్చి 9 వరకు జరుగుతుంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నిర్వహించే ఈ టోర్నీ హైబ్రిడ్ ఫార్మాట్‌లో జరగనుంది. దీని ప్రకారం అన్ని మ్యాచ్‌లు పాకిస్థాన్‌లో జరిగితే.. టీమిండియా మ్యాచ్‌లు దుబాయ్‌లో జరగనున్నాయి. ఈ టోర్నీకి సంబంధించి బీసీసీఐ టీమిండియా ఇప్పుడు ఆటగాళ్ల జాబితాను సిద్ధం చేసింది.

2025: ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నీకి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీకి సంబంధించిన అన్ని జట్లను ఆదివారం (జనవరి 12)లోగా ప్రకటించేందుకు ఐసీసీ గడువు విధించింది. ఈ గడువు ముగిసిన తర్వాత బీసీసీఐ సెలక్షన్ కమిటీ 36 మంది ఆటగాళ్ల జాబితాను సిద్ధం చేసింది. ఆ ఆటగాళ్ల జాబితా ఎలా ఉందో ఓసారి చూద్దాం.. ఓపెనర్లు: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, యస్సవి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ. ఐదుగురు స్టార్టర్స్‌తో కూడిన ఈ జాబితా నుంచి ముగ్గురు ఓపెనర్లు ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికయ్యే అవకాశం ఉంది.

మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్స్: విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సంజూ శాంసన్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, ర్యాన్ పరాగ్, రజత్ పాటిదార్, తిలక్ వర్మ, సాయి సుదర్శన్, రింకు సింగ్.

%టీమిండియా వద్దంది.. కట్‌చేస్తే.. ఏడాదిలో 4 ట్రోఫీలు ఎత్తేశాడు

ఆల్ రౌండర్లు: హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే.స్పిన్నర్లు: కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి పూర్తి స్థాయి స్పిన్నర్లలో ఉన్నారు.ఫాస్ట్ బౌలర్లు: జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, అర్ష్దీప్ సింగ్, అవేష్ ఖాన్, హర్షిత్ రాణా, పర్షిద్ కృష్ణ, శార్దూల్ ఠాకూర్, ఖలీల్ అహ్మద్, ముఖేష్ కుమార్, మహ్మద్ షమీ.

ఈ 36 మంది ఆటగాళ్ల జాబితా నుంచి 15 మందిని ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేస్తారు. కాబట్టి, 21 మంది ఆటగాళ్లు తప్పుకోవడం ఖాయం. అయితే, కొంత మంది ఆటగాళ్లను రిజర్వ్ జాబితాకు ఎంపిక చేసే అవకాశాలను తోసిపుచ్చలేం.

## క్రీడలు

### సెలెక్టర్లకు భారీ సందేశాన్ని పంపిన స్టార్ పేసర్! రీఎంట్రీ కోసం మాములుగా ట్రై చేయ్యట్లేదుగా



మహ్మద్ షమీ తన శిక్షణ, ప్రదర్శనతో 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టులో స్థానం కోసం బలంగా ఎదురుచూస్తున్నారు. గాయాల కారణంగా గతంలో ఆటకు దూరమైన షమీ, దేశవాళీ క్రికెట్‌లో అటు ఫిట్‌నెస్ ఇటు ఫామ్‌ను తిరిగి పొందారు. 2023 ప్రపంచ కప్‌లో భారత జట్టుకు ప్రధాన బౌలర్‌గా ఉన్న షమీ, సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హజారే ట్రోఫీలలో ఆకట్టుకున్నారు. ఇది అతడిని సెలెక్టర్ల ముందుకు ప్రతిష్టాత్మకంగా నిలిపింది.మహ్మద్ షమీ భారత జట్టుకు తన ప్రాబల్యాన్ని మరోసారి ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తున్నాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ సమీపిస్తుండగా, షమీ తన ఫిట్‌నెస్, ప్రదర్శనతో సెలెక్టర్లకు గట్టి సందేశం పంపారు. గాయాల కారణంగా 2024లో అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన షమీ, తాజాగా దేశవాళీ క్రికెట్‌లో సత్తా చూపుతూ జట్టులో తిరిగి స్థానం కోసం పావులు కదుపుతున్నారు.తాజాగా షమీ తన శిక్షణ వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ వీడియోలో, బెంగాల్ జట్టుతో కలిసి విజయ్ హజారే ట్రోఫీ కోసం చెమటలు చిందిస్తూ కనిపించారు. గతంలో గాయాల గురించి ఆందోళనలు ఉన్నప్పటికీ, ప్రస్తుతం జరుగుతున్న ట్రోఫీ మ్యాచ్‌లలో ఆయన మేలైన బౌలింగ్ చేసి, జట్టుకు తన ప్రాముఖ్యతను చాటుకున్నారు.

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 11 వికెట్లు సాధించిన షమీ, విజయ్ హజారే ట్రోఫీలోనూ తన ఫిట్‌నెస్, ఫామ్‌ను కొనసాగిస్తున్నారు. మధ్యప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 42 పరుగులతో సత్తా చాటడం ద్వారా తన బ్యాటింగ్ నైపుణ్యాన్ని కూడా నిరూపించారు. ఇది అతడిని నమ్మకమైన ఆల్‌రౌండర్‌గా నిలిపే అవకాశాన్ని పెంచింది. 34 ఏళ్ల మహ్మద్ షమీ, 2023 ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్. ఇప్పుడు, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ కోసం సెలక్షన్ కమిటీకి ఆయనను జట్టులోకి తీసుకోవడం ఓ అనివార్య నిర్ణయంగా మారుతోంది. జనవరి 12న భారత జట్టు ప్రకటించబడతుందని భావిస్తున్న తరుణంలో, షమీ తన ప్రదర్శనతో సెలెక్టర్లకు నిరూపణ చేస్తున్నాడు.

# తాజా ఫ్రూట్స్‌తోనే ఆరోగ్యం..

## - పండ్లు,పండ్ల రసాలతో శరీరానికి పోషకాలు



మండే కాలమ్‌లో.. పండే బలం..!! మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు. మండే కాలమ్‌లో.. పండే బలం..!! మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు.. ఆయా కాలాల్లో విరివిగా లభించే పండ్లను, పండ్ల రసాలనూ తీసుకోవడంతో ఆరోగ్యాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. అంతేకాదు ఈ ఎండాకాలంలో 'పండంటి' ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోవాలంటే 'మండే ఎండకు పండే రక్ష' అని మీరు తెలుసుకోక తప్పదు. అందుకే ఈ వేసవిలో లభించే పండ్లను, వాటిలో ఉండే పోషకాలను మీ కోసం అందిస్తున్నాం..

**పుచ్చకాయతో ఎంతో చలువ..**

వేసవిలో లభ్యమయ్యే పుచ్చకాయ శరీరాన్ని చల్లబరచడంలో బాగా ఉపకరిస్తుంది. అత్యధిక శాతం నీరు కలిగి ఉండే పుచ్చ ప్రధానంగా వేసవిలో ఎంతో మేలు చేస్తుంది. ముదురు ఎరుపు లేక గులాబీ రంగు పుచ్చకాయ గుజ్జులో కెరోటినాయిడ్స్, బీటా కెరోటిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని శరీరం 'ఏ' విటమిన్‌గా మార్చుకుంటుంది. ఇంకా పుచ్చకాయలో బీ6, 'సీ', పీచు పదార్థాలు బాగా లభిస్తాయి. నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీర ఉష్ణోగ్రతను తొందరగా తగ్గించి చల్లబరచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. సుక్రోజ్, గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లు పుచ్చకాయలో ఎక్కువగా లభిస్తాయి.

**పోషకాల సపోట..**

సపోట మంచి పౌష్టికరమైనదని వైద్యులు చెబుతారు. కాల్షియం, ఐరన్‌లు ఈ పండు లో సమృద్ధిగా లభిస్తాయి. బీ1, బీ6, బీ12తో పాటు విటమిన్ ఈ విటమిన్ కూడా సపోటలో లభిస్తుంది. ఈ పండులో నీటి నిల్వ ఎక్కువగా ఉండటంతో వేసవి తాపం తీర్చడంలో బాగా ఉపకరిస్తుంది. జీర్ణం అయ్యేందుకు కాస్త ఎక్కువ సమయం తీసుకున్నా శరీరానికి ఎంతో మేలు చేసే పండుగా సపోటకు పేరుంది.

**దానిమ్మతో రక్తహీనత దూరం..**

దానిమ్మ పండు రక్తహీనతను దూరం చేస్తుంది. రక్తం సరిపడ లేక ఇబ్బంది పడుతున్న వారు దానిమ్మ రసాన్ని ప్రతి రోజూ ఓగ్లాసు తాగితే రక్త హీనత నుంచి బయటపడొచ్చు. అలాగే ఈ పండు వేసవిలో వడ దెబ్బ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ పండులో పొటాషియం 666 మిల్లీ గ్రాములు, పాస్ఫరస్ 102 మిల్లీగ్రా, మెగ్నీషియం 34 మిల్లీ గ్రా, కాల్షియం 28 మిల్లీ గ్రా ఉంటాయి.

**అరటితో జీర్ణం..**

అరటి పండు సులభంగా జీర్ణమై రక్తంలో కలుస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడంలో బాగా పని చేస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్ తగ్గించి అధిక రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతుంది. మినరల్స్, పొటాషియం అరటిలో ఎక్కువగా లభిస్తాయి. ఈ పండులో 70.1 గ్రాముల నీరు ఉంటుంది. ప్రోటీన్లు 1.2 గ్రాములు, కొవ్వు 0.3 గ్రాములు, పిండిపదార్థాలు 27.2 గ్రాములు, కాల్షియం 17 మిల్లీ గ్రాములు, ఇనుము 0.4 మిల్లీ గ్రాములు, సోడియం 37 మిల్లీ గ్రాములు, పొటాషియం 88మిల్లీ గ్రాములు, జింక్ 0.15 మి.గ్రాలు, క్రోమియం 0.004 మి.గ్రాలు, కెరోటిన్ 78 మైక్రోగ్రాములు, థయామిన్ 0.0.5 మిల్లీ గ్రాములు, శక్తి 116 కిలో కాలరీలు ఉంటాయి.

**పైనాపిల్‌లో ఎన్నో విలువలు..**

పైనాపిల్‌లో బోలెడన్ని విలువలున్నాయి. 100 గ్రాముల పైనాపిల్(అనాస) పండులో 87.8 శాతం నీరు ఉంటుంది. 0.4 గ్రాముల ప్రోటీన్లుంటాయి. కొవ్వు 0.1 గ్రాము మాత్రమే ఉంటుంది. పిండి పదార్థాలు 10.8 గ్రాములు, కాల్షియం 20 మిల్లీ గ్రాములు వంద గ్రాముల పైనాపిల్‌లో లభిస్తాయి. అలాగే పాస్ఫరస్ 9 మిల్లీ గ్రాములు, ఇనుము 2.4 మిల్లీగ్రాములు, సోడియం 34.7 మిల్లీ గ్రాములు, పొటాషియం 37 మిల్లీ గ్రాములు, మాంగనీస్ 0.56 మిల్లీ గ్రాములు, కెరోటిన్ 18 మైక్రో గ్రాములు, శక్తి 46 కిలో కాలరీలు ఉంటాయి. వేసవి కాలంలో చల్లదనాన్ని చేకూర్చే ఈ పండును ఎక్కువగా జ్యూస్ రూపంలోనే సేవిస్తారు.

**జామతో జీవకణాల వృద్ధి..**

జామ పండులో యాంటీ యాక్సిడెంట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. జామ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇవి ఎంత ఎక్కువగా తింటే అంతమంచిదని వైద్యులు చెబుతున్నారు. మనిషి వయసుతోపాటే శరీరంలో ఉండే కొన్నిరకాల జీవ కణాలు పొడిబారిపోతాయి. జామలో ఉండే యాంటీ యాక్సిడెంట్లు ఈ ప్రత్యేకమైన కణాలను పాడవకుండా కాపాడుతాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఏర్పడే డీ-జనరేటివ్ వ్యాధులను, క్యాన్సర్ వ్యాధిని, ముసలితనాన్ని దరిచేరకుండా చేస్తుంది. బాగా ఎక్కువగా యాంటీ యాక్సిడెంట్లు లభించే 100 గ్రాముల పండులో 496 మిల్లీ గ్రాముల యాంటీయాంటీ యాక్సిడెంట్లు లభిస్తాయి.

**శరీర వేడి తగ్గించే కర్బూజ..**

దోస జాతికి చెందిన ఈ పండు తినడం వల్ల వేసవిలో ఎంతో చలువ చేస్తుంది. శరీరంలో వేడిని గణనీయంగా తగ్గించడంలో కర్బూజ దిట్ట. కేలరీలు లేని తీపిదనం కర్బూజలో లభిస్తుంది. ఆకలి మందగించడం, బరువు తగ్గడం, మలబద్ధకం, మూత్రనాళ సమస్యలు, ఎసిడిటీ, అల్సర్‌లాంటి సమస్యలున్నవారు ఈ పండు గుజ్జును తగిన నీళ్లలో కలుపుకుని తాగితే ఎంతో మేలు చేస్తుంది. ఆకలి పెంచడంతో పాటు అలసటా తీరుస్తుంది. రక్తపోటు, గుండె పనితనం పెంచడంలో బాగా సహకరిస్తుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడకుండా నివారిస్తుంది. ఎముకలకు బలం చేకూర్చడంతో పాటు శరీరానికి విటమిన్ 'సీ', ఫోలిక్ ఆమ్లం ఎక్కువగా అందుతాయి.

**యాపిల్‌కు సాటిలేదు..**

రోజుకో యాపిల్ తింటే అసలు డాక్టర్‌తో పనే ఉండదు. పెక్టిన్ అనే రసాయనం దండిగా లభించే ఈ పండు పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్రమం తప్పకుండా ఎక్కువ కాలం తింటే బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెంది కొన్ని రకాల కొవ్వు ఆమ్లాల ఉత్పత్తిలో సాయం చేస్తుంది. యాపిల్ తినడం ద్వారా పేగులకు హాని చేసే సూక్ష్మక్రిముల నియంత్రణ జరుగుతుంది. అంతేకాదు దేహాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అవసరమైన బ్యూటీరేట్ రసాయనాన్ని యాపిల్ పండు ఉత్పత్తి చేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రక్తాన్ని వృద్ధి చేయడంలో ఈ పండుకు మరేదీ సాటిరాదని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలోనూ చాలా ఉపయోగకరం.

**నిమ్మకు తిరుగులేదు..**

రోగ నిరోధక శక్తిని ఇనుమడింపజేయడంలో నిమ్మకు మరే పండూ సాటిరాదని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఉండే యాంటీ యాక్సిడెంట్ గుణాలు వ్యాధికారక క్రిములతో పోరాడే శక్తిని పెంచుతాయి. జీర్ణక్రియను వృద్ధి చేయడంతో పాటు చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది.

ఇందులో పిండి పదార్థాలు 9 గ్రా, చక్కెర 2.5 గ్రా, పీచు పదార్థాలు 2.8 గ్రా, కొవ్వు పదార్థాలు 0.3 గ్రా, మాంసకృత్తులు 1.1 గ్రా, నీరు 89 గ్రా, విటమిన్ సి 53 మిల్లీ గ్రాములు, సిట్రస్ యాసిడ్ 5 గ్రాములు ఉంటాయి.

ఎండా కాలంలో ప్రతీవ్యక్తికి నిమ్మ రసం ఎంతో ఉపశమనం ఇస్తుంది. శరీర ఉత్తేజానికి సహకరిస్తుంది.

**రక్త ప్రసరణ పెంచే ద్రాక్ష..**

ద్రాక్ష పండ్లలో రక్త ప్రసరణను పెంచే గుణముంది. శరీర వ్యవస్థల్లో కీలకమైన పాత్ర పోషించే మూత్ర పిండాల పనితనాన్ని పెంచడంతో పాటు కిడ్నీల్లో రాళు రాకుండా ఈ పండ్లు కాపాడతాయి. అజీర్తి, మలబద్ధకం తగ్గించడంలో ద్రాక్ష పండ్లకు ఏవీ సాటిరావు. నోరు, గొంతు భాగాలకు ఈ పండ్లలో ఉండే అనేక విటమిన్లు, ఖనిజాలు రక్షణ కల్పిస్తాయి. వీటిలో ఉండే పాలిఫినాల్‌లు కొలెస్ట్రాల్‌ని అదుపు చేయడంలో, క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో సహకరిస్తాయి. సోడియం, ఉప్పు పదార్థాలు ద్రాక్షలో చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ద్రాక్ష పండ్ల ద్వారా శరీరానికి విటమిన్ 'సీ'తోపాటు విటమిన్ 'కే' కూడా అందుతుంది.

**బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలం..**

బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలంగా లభిస్తుంది.


కెరోటిన్, ఏ, బీ, సీ, ఈ విటమిన్లు కూడా ఇందులో బాగానే లభిస్తాయి. ఇక ఖనిజాలు, ఫ్లేవోనాయిడ్లు, పొలేట్లు, పాంథోనిక్ ఆమ్లాలు, పీచు పదార్థాలు వంటి పోషకాలు బొప్పాయిలో దొరుకుతాయి. మామిడి తర్వాత అధికంగా 'ఏ' విటమిన్ బొప్పాయిలోనే లభిస్తుంది. బీ1, బీ2, బీ3, సీ విటమిన్, కాల్షియం, ఇనుము, భాస్వరంవంటి ఖనిజాలు బొప్పాయిలో సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే బిటాకెరోటిన్ కంటి సంబంధిత వ్యాధులు రాకుండా తోడ్పడుతుంది. అస్తమా, కీళ్ల వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

**మామిడితో మజా..**

మామిడిలో క్యాన్సర్ కణాలను అరికట్టే గుణం ఉంది. ఇందులో ఉండే పాలీఫినోల్ ఇందుకు ఉపకరిస్తుంది. తాజా మామిడిలో 15శాతం చక్కెర, ఒక శాతం మాంసకృత్తులు, ఏ,బీ,సీ విటమిన్లు ఉంటాయి.

పిండి పదార్థాలు 17.00 గ్రాములు, చక్కెర 14.8 గ్రాములు, పీచు పదార్థాలు 1.8 గ్రాములు, కొవ్వు పదార్థాలు 0.27 గ్రా, మాంసకృత్తులు 51 గ్రా, థయామిన్ 0.058 గ్రా, సియాసిన్ 0.584 గ్రా, పాంటోథినిక్ ఆమ్లం 0.160 మిల్లీ గ్రా, విటమిన్ బీ6 0.134 మిల్లీ గ్రా, సీ విటమిన్ 27.7 మిల్లీ గ్రా, కాల్షియం 10 మిల్లీ గ్రా, ఇనుము 0.13 గ్రా, మెగ్నీషియం 9 గ్రా, బాస్వరం 11 మిల్లీ గ్రా, పొటాషియం 156 మిల్లీ మామిడి పండులో ఉంటాయి.

# మీ పిల్లలకు టీకాలు వేయిస్తున్నారా? అయితే ఈ విషయాలు తప్పకుండా గుర్తుంచుకోండి



పుట్టినప్పటి నుంచి బిడ్డకు ఎప్పటికప్పుడు ఎన్ని టీకాలు వేయాలో తల్లిదండ్రులకు తప్పనిసరిగా తెలిసే ఉంటుంది. ప్రతి బిడ్డకు సకాలంలో టీకాలు వేయడం చాలా అవసరం. పిల్లవాడు ఆరోగ్యంగా ఉండాలంటే పీడియాట్రిక్ వైద్యుడు సూచించిన టీకాలు వేయాలి. పిల్లలకు టీకాలు వేయడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం. అయితే పిల్లలకు టీకాలు వేయించే ముందు తల్లిదండ్రులు తప్పకుండా ఈ విషయాలు గుర్తుపెట్టుకోవాలి. అవేంటో తెలుసుకుందాం.

**రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది:**

ప్రస్తుత కాలంలో టీకాలు కూడా ఖరీదైనవి. ముఖ్యంగా, నొప్పిలేని టీకాలు అందుబాటులో ఉన్నాయి. అంటు వ్యాధులతో పోరాడే ప్రయత్నంలో, మానవ రోగనిరోధక శక్తిని సున్నితం చేయడం ద్వారా టీకా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వ్యాక్సినేషన్ అనేది వ్యాధికారక లేదా వ్యాధికారక ప్రేరిత ప్రోటీన్‌లలో కొంత భాగాన్ని బహిర్గతం చేసిన తర్వాత మానవ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది.

రోగనిరోధక వ్యవస్థ వ్యాధికారక కారకాలకు వ్యతిరేకంగా ప్రతిరోధకాలను, జ్ఞాపకశక్తి కణాలను ఉత్పత్తి చేస్తుంది. వ్యాధిని కలిగించే సూక్ష్మజీవులతో పోరాడటానికి సహాయపడుతుంది. పిల్లలు అనేక వ్యాధులకు గురవుతారు. బాల్యంలో రోగనిరోధకత బలమైన రక్షణ ప్రతిస్పందన, సమర్థత, రక్షణ వ్యవధిని అందిస్తుంది.

**టీకాల విషయంలో వీటిని గుర్తుంచుకోండి:**

- మీ శిశువైద్యునితో రోగనిరోధకత షెడ్యూల్ గురించి తెలుసుకోని వాటి గురించి చర్చించండి
- మునుపటి టీకాల రికార్డును డాక్టరుకు చూపించండి.
- మునుపటి టీకా దుష్ప్రభావాల గురించి చెప్పండి
- పిల్లల గురించి ముందుగా ఉన్న ఏవైనా వైద్య పరిస్థితులను తెలియజేయండి
- టీకాలు వేయడానికి ముందు పిల్లవాడు ఆరోగ్యంగా ఉన్నాడా లేదా పరీక్షించండి.
- నొప్పిని తగ్గించడానికి ఇంజెక్షన్ సైట్‌పై గట్టిగా నొక్కండి.
- టీకా నుండి ఏవైనా దుష్ప్రభావాల కోసం చెక్ చేయండి.

**టీకా విషయంలో ఇలా చేయకూడదు:**

- టీకాలు వేయించే విషయంలో తల్లిదండ్రులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. అర్హత ఉన్న వైద్యుడి దగ్గర మాత్రమే టీకాలు వేయించాలి.
- టీకా షెడ్యూల్‌ను మిస్ చేయవద్దు
- ఇంజెక్షన్ సైట్‌ను తీవ్రంగా రుద్దవద్దు
- టీకాకు ముందు డాక్టర్ సూచించని మందులు, యాంటీబయాటిక్స్ ఇవ్వవద్దు.





# హార్ట్ అటాక్‌కి ప్రధాన కారణాలివే..

## వీటికి దూరంగా ఉన్నారంటే మీ చిట్టి గుండె సురక్షితం..

ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు.. ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఇంకా గుండెపోటు ప్రాణాంతకమని అయితే దాని నుంచి తప్పించుకోవడం చాలా తేలిక అని వారు సూచిస్తున్నారు. అయితే అంతకంటే ముందు గుండెపోటుకు కారణాలేమిటో తెలుసుకుని, దానికి మూలమైన కారకాలకు దూరంగా ఉంటే చాలని చెబుతున్నారు. ఈ క్రమంలో గుండెపోటుకు కారణాలేమిటో ఇప్పుడు తెలుసుకుందా..

**గుండెపోటుకు కారణాలు**

హైబీపీ: గుండెపోటు వంటి హృదయ సంబంధిత సమస్యలకు అధిక రక్తపోటు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. రక్త నాళాల్లో ప్రవహించే రక్తం ఒత్తిడి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు గుండె పోటు వస్తుంది. అలాగే ఈ విధమైన రక్తపోటు గుండె ఆరోగ్యంతో పాటు కిడ్నీలు, బ్రెయిన్, కాలేయం వంటి ఇతర అవయవాల పనితీరు, ఆరోగ్యాన్నికూడా ప్రభావితం చేస్తుంది. ఈ నేపథ్యంలో రక్తపోటుకు కారణమయ్యే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. జీవనశైలి: శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువ సమయం కూర్చొని పనిచేయడం వంటి జీవనశైలి అలవాట్ల కారణంగా కూడా గుండెపోటు సంభవించే ప్రమాదం ఉందని కార్డియాలజిస్ట్‌లు పేర్కొంటున్నారు. ఈ మేరకు ప్రతిరోజు భోజనం తర్వాత కనీసం 10 నిముషాలు లేదా 400 మీటర్లు అయినా నడవడం మంచిదని వారు సూచిస్తున్నారు.

**ప్రకృతి సంరక్షణ కోసం ప్రధాని మోదీ పిలుపు..**

ఆహారపు అలవాట్లు: తినే ఆహారమే ప్రధానంగా మన ఆరోగ్యంపై ప్రధానంగా ప్రభావం చూపుతుంది. ఎలా అంటే ఉప్పు, కొవ్వు, చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారాలను తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఫలితంగా అది గుండె పోటుకు దారితీస్తుంది. కాబట్టి ఆహారం విషయంలో కూడా జాగ్రత్త వహించాలని నిపుణులు చెబుతున్నారు.

**మద్యపానం:** పరిమితమైన మోతాదులో మద్యం తాగితే ఆరోగ్యానికే ప్రయోజనం, కానీ మితిమీరితే ప్రాణాలకే ప్రమాదమని వైద్య నిపుణులు చెబుతున్నారు. గుండెపోటుకు కూడా అధిక మోతాదులో మద్యం తాగడమే కారణమని వారు అంటున్నారు.

**ధూమపానం:** పొగ తాగడం ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు.

ఎందుకంటే సిగరెట్లు, పొగాకు నుంచి వచ్చే పొగ రక్తనాళాల్లో ఫలకం ఏర్పడేలా చేసి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి పొగ తాగకపోవడమే మీ గుండెకు, ఆరోగ్యానికి శ్రేయస్కరం.